ఆస్తి లక్ష కోట్లు

...కాపలా ఏడుగురు



ఈనాడు విజయనగరం

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు

మోయలేనంత భారం మోపి పరిగెట్టమన్నా, ఒకేసారి పదుల సంఖ్యలో పనులు చేయమన్నా ఎవరికైనా సాధ్యం కాని పనే.. కాని ఏళ్లుగా దేవాదాయశాఖలో జరుగుతున్నది అదే. సుమారు 25,000 ఎకరాల భూముల్ని సంరక్షించేందుకు ఏడుగురు ఈవోలే పనిచేస్తున్నారు. దేవుడి భూములు అన్యాక్రాంతమైపోతున్నా అది తెలియడానికే నెలలు పడుతుంది. అసలు ఇప్పటికీ భూములెక్కడున్నాయో తెలియని దేవాలయాలు సైతం పదుల సంఖ్యలో ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవొచ్చు.

ఈనాడు-విజయనగరం, న్యూస్‌టుడే కంటోన్మెంట్

జిల్లాలో దేవాదాయశాఖ పరిధిలో 571 దేవాలయాలుండగా.. పరిధిలో సుమారు 10,808 ఎకరాల భూములున్నాయి. ఇవి కాకుండా మాన్సాస్ ట్రస్ట్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాల్లోనే 15,000 ఎకరాల భూములున్నాయి. వీటన్నిటినీ సంరక్షించాల్సిన బాధ్యత జిల్లాకు చెందిన ఈవోలపైనే ఉంది. అంతేకాదు ఆక్రమణలపై దావాల నిమిత్తం న్యాయస్థానాల చుట్టూ తిరగడం, ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం, సమావేశాలకు హాజరుకావడం, ఆలయాల ఉత్సవాలు, పండగలు వచ్చినపుడు ఆ బాధ్యతలు నెరవేర్చడం లాంటివన్నీ కార్యనిర్వహణాధికారులే చూడాల్సి ఉంటుంది. జిల్లాలో ఏడుగురు ఈవోలే ఉండడంతో ఆయా బాధ్యతలన్నీ నిర్వహించడం అత్యంత కష్టంగా మారింది. వాస్తవానికి ఏళ్ల క్రితం కేటాయించిన ఈవో పోస్టులు 14. కాని ప్రస్తుతం పనిభారం పెరగడంతో కనీసం దానికి రెట్టింపు సంఖ్యలోనైనా ఈవోలు అవసరమనుకుంటే ఏడుగురే పర్యవేక్షించాల్సి రావడం ఇబ్బందికరంగా పరిణమించింది. అంతేకాదు 2017 డిసెంబరు 31వ తేదీన ఒకరు, 2018 మార్చి 31వ తేదీన మరొకరు ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఇప్పటికే అదనపు బాధ్యతలతో తల్లడిల్లుతున్న ఈవోలకు రానున్న రోజుల్లో మరింత సంక్లిష్ట పరిస్థితులు ఎదురుకానున్నాయి.

దేవాదాయ శాఖను వెంటాడుతున్న సిబ్బంది కొరత

25,000 ఎకరాలకు ఉన్నది ఏడుగురే ఈవోలు

త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న ఇద్దరు

కోర్టుల చుట్టూ తిరగడంతోనే సరి

అత్యంత కీలకమైన మాన్సాస్ భూములకు ఏడాదిన్నర కాలంగా ఈవో లేరు. సింహాచలం దేవస్థానం ఈవోకే అదనపు బాధ్యతగా కేటాయించారు. దాదాపు 25 ఏళ్లుగా ఎలాంటి (మిగతా 15వ పేజీలో)

శిస్తుల వసూలుకే సమయం చాలట్లే: విజయనగరం సంతపేట జగన్నాథస్వామి ఆలయానికి గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామంలో 9.5 ఎకరాల భూముంది. సదరు భూమంతటికీ కలిపి ఏడాదికి రూ.5,000 మాత్రమే శిస్తుగా వచ్చేది. గత ఏప్రిల్‌లో వేలం పాట నిర్వహిస్తే రూ.1.20 లక్షల వరకూ వెళ్లింది. ఇలా దృష్టిపెట్టడానికి సమయం లేక వదిలేసిన ఆలయాలు వందల్లో ఉన్నాయి.

ఒక్కొక్కరికి 25 నుంచి 30: దేవాదాయ శాఖ చట్ట ప్రకారం ఒక్కో కార్యనిర్వహణాధికారికి మూడు నుంచి అయిదు ఆలయాల బాధ్యతలే అప్పగించాల్సి ఉన్నా జిల్లాలో ప్రస్తుతం ఒక్కొక్కరికి 25 నుంచి 30 ఆలయాల బాధ్యతలు అప్పగించారు.

వైజ్ఞానిక సంబరం



విజయనగరంలో శనివారం జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆలోచనలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి ప్రారంభించగా... ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు, ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు తదితరులకు విద్యార్థులు తాము రూపొందించిన నమూనాని ప్రదర్శిస్తున్న దృశ్యమిది. రాష్ట్రస్థాయి పోటీలకు ఈ ప్రదర్శన ద్వారా 12 ప్రాజెక్టులను ఎంపికచేశారు. ఉపాధ్యాయులకు చెందిన ఆరు ప్రాజెక్టులను కూడా రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు.

2 లో బాలకార్మికుల తరలింపును అడ్డుకున్న పోలీసులు

మళ్లీ మొదటికొచ్చిన లోడింగ్ వివాదం

- ఫేకర్‌కు కమిటీ వచ్చి వెనుదిరిగింది...
- పనుల తీరు పరిశీలనకు ప్రతికూలత

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పట్టణంలోని ఫేకర్ పరిశ్రమలో లోడింగ్ కార్మికుల వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముందుగా లోడింగ్ కార్మికుల పని విధానాన్ని పరిశీలించాలని కలెక్టర్ సమక్షంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటైంది. ఈ కమిటీ సభ్యులు రెండో దఫా శనివారం ఫేకర్ పరిశ్రమకు వచ్చినా పరిశీలనకు అనుకూల పరిస్థితుల్లేక వెనుదిరిగారు. పరిశ్రమలో లోడింగ్ పనులకు యాజమాన్యం ట్రాక్టర్లను సమకూరుస్తుండడంతో అవి అనుకూలం కాదని, లారీలు సమకూర్చాలని కార్మికులు కోరుతున్నారు. ఈ వివాదంపై చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని చొరవ తీసుకుని ఈనెల 15న కలెక్టర్ సమక్షంలో ఇరు వర్గాల చర్చలకు ఏర్పాటు చేశారు. లోడింగ్ పని విధానం ట్రాక్టర్లు, లారీల ద్వారా ఏది (మిగతా 15వ పేజీలో)

యువతరంగం



యువతరంగం సత్తా చాటుతోంది. సాంస్కృతికాంశాలతో సందడి చేస్తోంది. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల యువ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. మరో పక్క జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో యువజనోత్సవాలు ఘనంగా సాగాయి. ఈ రెండు చోట్లా నృత్య విన్యాసాలివి. వివరాలు... 7 లో



నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు

- జిల్లాలో 5 వేల కుటుంబాలకు కొత్తగా రేషన్‌కార్డులు
- రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు
- జన్మభూమిపై సమీక్షలో మంత్రి సుజయ్

విజయనగరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మూడున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటినీ ప్రజలకు తెలియజేయడం, అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి ఆర్వీ సుజయ్‌కృష్ణరంగారావు చెప్పారు. ఐదో విడత జన్మభూమి నిర్వహణ, ఏర్పాట్లపై మంత్రి శనివారం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. గతం కంటే భిన్నంగా ఈ విడత అన్ని గ్రామాల్లోనూ పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను అందించడంతో పాటు ఆటల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. జన్మభూమిలో భాగంగా జనవరి 7న జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ 5 కిలోమీటర్ల పరుగును నిర్వహిస్తామని, చివరి రోజైన 11న జిల్లా కేంద్రంలోనూ, నియోజకవర్గ, మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున ఆస్తుల పంపిణీ చేపడతామని వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ పది రోజుల్లో ప్రజలతో (మిగతా 15వ పేజీలో)

రహదారుల అభివృద్ధికి ప్రణాళిక

పార్వతీపురం, న్యూస్‌టుడే : గిరిజన ప్రాంతాలకు ఇతర ప్రాంతాలతో రహదారి సౌకర్యం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో దూరదృశ్య సమావేశాన్ని నిర్వహించారు. గిరిజన ప్రాంతంలో రహదారులు, జలవనరుల అభివృద్ధి, స్వయం ఉపాధి, శిక్షణ తదితర అంశాలపైసూచనలిచ్చారు. ఐటీడీఏ పీవో లక్ష్మీశ, కార్యనిర్వాహక ఇంజినీరు కె.వి.ఎస్.ఎన్.కుమార్ పాల్గొన్నారు.

కూలి పనులకు బాలలు

● చైల్డ్‌లైన్ ఫిర్యాదుతో పోలీసుల అప్రమత్తం ● 13 మంది బాల కార్మికుల గుర్తింపు

గంట్యాడ, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా అనంతగిరి మండలం మరిపివలస గ్రామం నుంచి కూలి పనుల కోసం విజయవాడ వెళ్తున్న గిరిజనులను చైల్డ్‌లైన్ ఫిర్యాదుతో శనివారం వేకువజామున గంట్యాడ పోలీసులు నిలువరించారు. దీనికి సంబంధించి గంట్యాడ ఎస్ఐ పి.నారాయణరావు కథనం ఇలా ఉంది. అనంతగిరి మండలం మరిపివలస గ్రామానికి చెందిన గిరిజనులు విజయవాడ పరిసర ప్రాంతాల్లో కూలి పనుల కోసం ఓ వాహనంలో వెళ్తున్నారు. స్థానికులు 1098కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. గంట్యాడ మీదుగా వెళ్తున్న వీరిని నిలువరించి చైల్డ్‌లైన్ ప్రతినిధులకు అప్పగించారు. చైల్డ్‌లైన్ ప్రతినిధి కనకదుర్గ గిరిజనులతో చర్చలు జరిపారు. 18 సంవత్సరాలు నిండనివారు బాల కార్మికులని, వారితో పనులు చేయించడం చట్టపరంగా నేరమని వివరించారు. ఇందులో అంగన్‌వాడీ చిన్నారులు సైతం ఉన్నారన్నారు. మొత్తం 13 మంది బాలకార్మికులు ఉన్నారని, వారిని చదువుకోనివ్వాలని ఆమె సూచించారు. అనంతరం బాలకార్మిక నిర్మూలన సంస్థకు వీరిని అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. వీరిని పనికి తీసుకువెళ్తున్న దళారీ సత్తిబాబును సైతం వారికి అప్పగించడం జరిగిందన్నారు. వీరిని స్వగ్రామం తరలించేందుకు చైల్డ్‌లైన్ ప్రతినిధులు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.



చైల్డ్‌లైన్ సిబ్బందితో చర్చిస్తున్న ఎస్ఐ నారాయణరావు



దరఖాస్తుల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు

ముగిసిన అప్రంటీస్‌షిప్ ధ్రువ పత్రాల పరిశీలన

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్టీసీ అప్రంటీస్‌షిప్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన శనివారంతో ముగిసింది. విజయనగరంలోని ఆర్టీసీ ప్రాంతీయ సిబ్బంది శిక్షణా కళాశాలలో ఈ ప్రక్రియ జరగ్గా జిల్లాకు సంబంధించి 31 ఖాళీలకు మొత్తం 2722 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. డీజిల్ మెకానిక్ 18 ఖాళీలకు 723 మంది, మోటార్ మెకానిక్ 3 ఖాళీలకు 72 మంది, ఎలక్ట్రీషియన్ 4 ఖాళీలకు 1764 మంది, రెండు వెల్డర్ ఖాళీలకు 120 మంది, పెయింటర్ ఒక ఖాళీకి ఆరుగురు, ఒక ఎం.డబ్ల్యూ మెకానిక్ ఖాళీకి ఆరుగురు, ఒక మిషనిస్ట్ ఖాళీకి 14 మంది, ఒక డ్రాఫ్టస్ట్ మేన్ సివిల్‌కి 17 మంది నమోదు చేసుకున్నారు. 432 మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీజిల్ మెకానిక్ 198 మంది, ఎలక్ట్రీషియన్ 184 మంది, ఇతర ట్రేడులకు సంబంధించి 50 మంది దరఖాస్తులు పరిశీలించారు.

భూగర్భ జలాల గుర్తింపునకు చర్యలు

మెంటాడ, న్యూస్‌టుడే: జిల్లాలో భూగర్భ జలాలను గుర్తించేందుకు వివిధ మండలాల్లో 35 పీజీ మీటర్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సహాయ భూగర్భ భౌతిక శాస్త్రవేత్త కె. చిన్నబాబు అన్నారు. శనివారం ఉదయం మెంటాడలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రాంతంలో ఉన్న పీజీ మీటరు ద్వారా భూగర్భ నీటి నిల్వను పరిశీలించేందుకు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకూ జిల్లాలో 45 పీజీ మీటర్లు, 45 బావులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో మెంటాడ మండలంలోని ఆండ్ర, పార్వతీపురం మండలంలోని డోకశిల, సాలూరు మండలంలోని కురుకోటి, గజపతినగరం మండలంలోని లోగిశ, గుర్ల మండలంలోని పెదబంటుపల్లి, పెదనాగళ్లవలస, బాడంగిలోని పినపెంకి, బలిజిపేట మండలంలోని వంతరాం, చీపురుపల్లి మండలంలోని కర్లాం, బొండపల్లిలోని వెదురువాడ, గరివిడిలోని గోటనంది, గరుగుబిల్లిలోని నాగూరు, జియ్యమ్మవలసలోని సిఖబడి, కురుపాంలోని ఉదయగిరి, లక్షవరపుకోటలోని గొల్జాం, దత్తిరాజేరులోని చినకాద, నెల్లిమర్ల, ఎస్.కోట, తెర్లాంలోని పెరుమాళి, వేపాడలోని సోంపురం, విజయనగరంలోని పినవేమలి, కొమరాడలోని చోళ్లపథం, మక్కువలోని మార్కొండపుట్టి, జామిలోని చింతాడ, భోగాపురంలోని గుడివాడ, పూసపాటిరేగలో కోనాడు, చింతపల్లిల్లో ఈ పీజీ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.



మెంటాడలో భూగర్భ నీటి నిల్వను పరిశీలిస్తున్న శాస్త్రవాత్త కుమార్

'జన్మభూమి- మా ఊరు'లో క్రీడా సందడి

పలు విభాగాల్లో పోటీలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా జనవరి 2 నుంచి 11 వరకు అన్ని మండల కేంద్రాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడా అధికారి ఎన్.సూర్యారావు తెలిపారు. శనివారం విజయనగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పురుషులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చదరంగం, అథ్లెటిక్స్, కోతి కొమ్మచ్చి, గోళీ వంటి పోటీలు ఉంటాయని, మహిళలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, తొక్కుడుబిళ్ల, స్కిప్పింగ్, త్రోబాల్ ఉంటాయని తెలిపారు. మహిళలకు 2న వాలీబాల్, 3న కబడ్డీ, 4న ఖోఖో, 5న అథ్లెటిక్స్, పురుషులకు 6న కబడ్డీ, 7న 5కే రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 11న ముగింపు కార్యక్రమం సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఒలింపిక్ సంఘం కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోరాడ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పరిపాలనలో స్థానిక ప్రజాప్రతినిధులదే కీలకపాత్ర. స్థానిక సంస్థలకు కేంద్ర బిందువైన జిల్లా పరిషత్తులో వీరి పాత్ర నామమాత్రంగా మారుతోంది. ప్రజా సమస్యలపై గళమెత్తుతున్నా అరణ్య రోదనే అవుతోంది. ఇందుకు జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశాలే నిదర్శనం. గతంలో ప్రస్తావించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఆదివారం మరోసారి జడ్పీ సమావేశం నిర్వహించనున్నారు. కొత్త ఏడాదిలోనైనా మార్పు రావాలని కోరుకుందాం.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

చెప్పి.. చెప్పి... ఏం లాభం..?

- పరిష్కారం నోచని గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలు



నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

గత సమావేశంలో సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పుష్పశ్రీవాణి, రాజన్నదొర

సమావేశాల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలే సమయాన్ని హరించి వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సభ్యులు చెప్పే సమస్యలు అధికారులు విని వదిలేస్తున్నారని మదన పడుతున్నారు. గతంలో పంచాయతీరాజ్ శాఖలో ఇంజినీర్ల లంచావతరంపై జడ్పీటీసీ సభ్యులు మక్కువ శ్రీధర్ బహిరంగంగానే ఆరోపణలు చేశారు. వైద్యశాఖలోని లోపాలపై భోగాపురం ఎంపీపీ కర్రోతు బంగార్రాజు తీవ్రస్థాయిలో విమర్శలు కురిపించారు. డీఆర్‌డీఏ, మత్స్యశాఖ, పంచాయతీ, గృహనిర్మాణశాఖల్లో సమస్యలను సభ్యులు ప్రస్తావించినా నేటికీ పరిష్కారం లేకపోవడాన్ని ఎత్తిచూపుతున్నారు. బాడంగి జడ్పీటీసీ వాసిరెడ్డి చంద్రిక తన మండలం పినపెంకి గ్రామంలో మంజూరైన ఇళ్లను రద్దు చేయడంపై మంత్రి సమక్షంలోనే అధికారులను నిలదీశారు. దత్తిరాజేరు మండలం జడ్పీటీసీ అప్పలమ్మ ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలోకి వచ్చినా ఓట్లేసిన ప్రజలకు ఏమీ చేయలేకపోయానంటూ సభలో అందరి ముందు కన్నీళ్లపర్యంతమయ్యారు. తన కాలనీ బోరు, అంగన్‌వాడీ భవనం అడిగినా మంజూరు చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటే పోతే సభ్యులు ఆవేదనలు అన్నీఇన్నీ కావు.

సమావేశాల తీరు..

2014 నుంచి ఇప్పటివరకు నిర్వహించిన సమావేశాలు

సర్వసభ్య సమావేశాలు: **17**

స్టాండింగ్ కమిటీ సమావేశాలు: **23**

ఒక సర్వసభ్య సమావేశం నిర్వహణకు ఖర్చు గరిష్ఠంగా: రూ. **45** వేలు

ఇప్పటివరకు చేసిన ఖర్చు రూ. **7.65** లక్షలు

హాజరూ అంతంతే..: జడ్పీటీసీ సభ్యులు సమావేశాలకు హాజరవుతున్నా ఎంపీపీలు మాత్రం నిరాసక్తత కనిపిస్తోంది. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల హాజరు పర్వాలేదు. పార్లమెంట్ సభ్యులే సమావేశాలకు దూరమవుతున్నారు. గడిచిన మూడు సమావేశాలకు ఎంపీలు రాలేదు. ఎంపీల్లో కేంద్రమంత్రి అశోక్, గీత పలు మార్లు హాజరైనా హరిబాబు మాత్రం ఒక్కసారి కూడా రాలేదు. సభ్యుల గౌరవవేతనాలు బకాయిలున్నాయి. జడ్పీటీసీ సభ్యులకే మే నెల నుంచి రూ.20లక్షలకు పైగా అపరిష్కృతంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఈ ఏడాదిలో గత మూడు సమావేశాలకు సభ్యుల హాజరు ఇలా ఉంది.

సమావేశం	జడ్పీటీసీ సభ్యులు	ఎంపీపీలు	ఎమ్మెల్సీ/ ఎమ్మెల్యే	ఎంపీ
19.4.17	31	23	06	-
12.7.17	34	16	09	-
06.10.17	27	13	11	-

డిపాజిట్ మొత్తాల చెల్లింపు ఏది?

ఉపాధి హామీ పథకంలో రహదారుల బిల్లుల్లో పది శాతం మొత్తాన్ని డిపాజిట్‌గా అట్టిపెడుతున్నారు. ఇందులో అయిదు శాతం ఉంచి, మిగిలినది చెల్లించాలని 2016 డిసెంబరు సమావేశంలో ప్రస్తావించారు. అప్పుడు అధికారులు అయిదుశాతం ఉంచుకుని, మిగిలిన నిధులు చెల్లించాలని ఆదేశించినా అమలుకాలేదు. మా మండలంలో గతేడాదిలో రోడ్లు ఎక్కువ సంఖ్యలో నిర్మించాం. ప్రస్తుతం బిల్లులు అవ్వకపోవడంతో ఎవరూ ముందుకు రాలేదు.

- బలగం కృష్ణమూర్తి, జడ్పీటీసీ సభ్యులు, గరివిడి.

నకలు అడిగినా ఇవ్వలేదు

ఎల్.కోట మండలంలో సంతపేట, రంగరాయపురం కలిసి ఒక పంచాయతీగా ఉండేవి. 1995 తరువాత విభజన జరిగింది. గజిట్ లేకపోవడంతో పక్క పంచాయతీలు వచ్చి ఈ పంచాయతీపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. గజిట్ నకలను ఇవ్వాలని పంచాయతీ శాఖను 2016 డిసెంబరు 23 సమావేశంలో కోరాను. ఏడాదైనా ఇవ్వలేదు. గజిట్ లేకపోవడంతో స్థిరాస్తి వ్యాపారుల నుంచి ఇబ్బందులు వస్తున్నాయి.

- కరెడ్ల ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు, ఎల్.కోట

మత్స్యకారులపై చిన్నచూపు

గత కలెక్టర్ ఎం.ఎం.నాయక్ ఎస్డీపీ కింద మత్స్యకారుల సంక్షేమానికి రూ.5 కోట్లు కేటాయించారు. 80 శాతం రాయితీపై వలలు, తెప్పలు ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఇవ్వలేదు. ఈ విషయమై పలు సమావేశాల్లో అధికారులను ప్రశ్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రభుత్వం కింది స్థాయి ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

- ఆకిరిప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు, పూసపాటిరేగ

ఇళ్లు కట్టేవారేరి?

హుద్‌హుద్ తుపానులో మండలంలో 4,500 ఇళ్లకు నష్టం జరిగింది. 1800 ఇళ్లకు ఒక్కొక్కరికి అయిదు వేల చొప్పున పరిహారం ఇచ్చి 2,500 మందికి ఇచ్చినట్లు రాశారు. తరువాత జిల్లాకు మంజూరైన 1500 ఇళ్లలో మండలంలో దెబ్బతిన్న మూడు పంచాయతీల్లో ఒక్క ముక్కాం గ్రామానికి 172 ఇళ్లు కేటాయించారు. స్థలంపై వివాదం నెలకొనడంతో ఇతర గ్రామాలకు ఇళ్లను సర్దుబాటు చేశారు. ఇప్పటికీ కట్టేందుకు గుత్తేదారులు రాలేదు.

- కర్రోతు బంగార్రాజు, ఎంపీపీ, భోగాపురం

ప్రొటోకాల్ పాటించాల్సిందే..

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొస్తున్నారు. మండల స్థాయిలో ప్రొటోకాల్ విషయంలో ప్రజాపతినిధులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. అధికారులపై చర్యలు తీసుకునే విషయంలో మాకు ఎలాంటి అధికారం లేదు. వారు స్పష్టమైన ఆదేశాలివ్వకపోవడం వల్ల సమస్య వస్తుంది. సభ్యులు ప్రస్తావించిన సమస్యల మేరకు అధికారులతో సమావేశమై పరిష్కారానికి కృషి చేస్తాం.

- స్వాతిరాణి, అధ్యక్షురాలు, జిల్లా పరిషత్తు

ఆయా శాఖలకు రాస్తాం

సమావేశాల్లో సభ్యులడిగిన ప్రశ్నలను ఆయా శాఖల దృష్టికి తీసుకెళుతున్నాం. కొన్ని శాఖల్లో సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయి. అధికారులు వివరణ ఇస్తున్నారు. పెండింగ్ లేకుండా, జాప్యం జరగకుండా తగు చర్యలు తీసుకుంటాం.

- వి.వెంకటేశ్వరరావు, సీఈఓ, జిల్లా పరిషత్తు

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నవి..

- ఎన్టీఆర్ గృహాలకు పూసపాటిరేగ మండలం కొప్పెర్ల గ్రామంలో 2016లో లేఅవుట్ ఏర్పాటుచేశారు. నేటికీ లబ్ధిదారులకు రెవెన్యూ యంత్రాంగం పట్టాలు ఇవ్వలేదు. పలుమార్లు జడ్పీ సమావేశాల్లో సభ్యులు ప్రస్తావించినా సమస్య పరిష్కారం కాలేదు. తీర ప్రాంతాల్లో స్థలాలున్నవారికి ఇళ్లు ఇవ్వని పరిస్థితి ఉంది.
- బొండపల్లి ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ కింద మంజూరైన భవనం రెండున్నరేళ్లుగా అసంపూర్తిగా ఉంది. నాణ్యత లోపాలు ఉండడంతో ఈఈని సరెండర్ చేశారు. అధికారులు మారినా పనులు మాత్రం తిరిగి ప్రారంభం కాలేదు.
- 2014లో గజపతినగరం మండలంలో రుణాలు మంజూరైన లబ్ధిదారులకు బ్యాంకులకు రాయితీ వచ్చినా నేటికీ రుణాలు ఇవ్వలేదు. బీసీ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.
- భోగాపురం మండలం రెడ్డి కంచేరు పంచాయతీలో బైరెడ్డి వారి కళ్లాల్లో బోరునీరు తాగి ముగ్గురు చనిపోయారు. ఈ విషయమై జడ్పీటీసీ సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించారు. నేటికీ వైద్యఆరోగ్యశాఖ అధికారులు పరిశీలనచేయ లేదు. స్థానికంగా గ్రామస్థులకు ప్రజాప్రతినిధులే పైపు కనెక్షన్ ఇచ్చి బోరు నీరుతాగొద్దని సూచించారు.
- గిరిజన ప్రాంతాల్లో రహదారుల సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. కొమరాడ మండలంలో కురుపాం ప్రధాన రహదారి నుంచి రావికోన వెళ్లేందుకు బీటీ రహదారి నిర్మాణానికి సమావేశాల్లో పలు మార్లు అధికారుల దృష్టికి సమస్య తీసుకొచ్చారు. పది గ్రామాలకు ఈ రహదారి ఉపయోగపడుతుంది. కూనేరు నుంచి పూడేసు గ్రామాల మధ్య రహదారి నిర్మాణాలకు ఆదిగా వినతులున్నాయి.


వెలుగులోకి తెచ్చినా...



వెలుగులో చోటు చేసుకున్న అక్రమాలను గత జడ్పీ సమావేశంలో గజపతినగరం జడ్పీటీసీ సభ్యులు శ్రీధర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రెండు సర్వసభ్య సమావేశాల్లో మండలంలో వెలుగు ద్వారా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాల్లో రూ.2 కోట్ల కుంభకోణం విషయమై ప్రస్తావించినా నేటికీ చర్యలు తీసుకోలేదని శ్రీధర్ తెలిపారు.

పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి: ఎస్పీ

విజయనగరం నేరవార్తా విభాగం, **న్యూస్‌టుడే:** పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, తన పరిధిలో ఉన్న పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎస్పీ పాలరాజు హామీ ఇచ్చారు. శనివారం పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారుల సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామా (సింహాచలం) పోలీసుల సమస్యలను వివరించారు. పోలీసులకు కేటాయించే వసతి గృహాలు నివాసయోగ్యంగా లేనప్పటికీ వాటిని కేటాయిస్తున్నారని, దీంతో ఇంటి అద్దె భత్యం పొందలేక నష్టపోతున్నామని తెలిపారు. పోలీసు కార్యాలయ ప్రాంగణంలో వ్యాయామశాల, గ్రంథాలయం, పోలీసుల పిల్లల కోసం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరారు. 25 ఏళ్ల పూర్తయినా ఉద్యోగోన్నతులను పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి, ఒకటో పట్టణ సీఐ చంద్రశేఖర్, ఆర్ఐలు శ్రీహరిరావు, ఎస్ఐ శ్రీనివాసరావు, వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



సమస్యలను వివరిస్తున్న సంఘ అధ్యక్షులు రామా

1న కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణ రద్దు

విజయనగరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో జరిగే మీ కోసం వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని జనవరి 1వ తేదీన రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులంతా ఆయా మండలాల్లో జన్మభూమి ఏర్పాట్లలో ఉంటారని, ఈ కారణంగా ఒకటో తేదీన వినతుల స్వీకరణ కార్యక్రమం రద్దు చేస్తున్నామని తెలిపారు. రెండో తేదీ నుంచ ప్రారంభమయ్యే జన్మభూమి గ్రామ, వార్డు సభల్లో వినతులు స్వీకరించనున్నందున ఆయా ప్రాంతాల్లో జన్మభూమి బృందాలకు తమ అర్జీలు అందజేయవచ్చని సూచించారు.

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్డ్: 166; స్కిన్‌లెస్: 176, **వెన్‌కాబ్:** లైవ్: 102; డ్రెస్డ్: 143; స్కిన్‌లెస్:168, **సుగుణ:** లైవ్ 108; డ్రెస్డ్: 157; స్కిన్‌లెస్: 184.

శృంగవరపుకోట

విద్యార్థులకు చలికోట్లు పంపిణీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : శృంగవరపుకోట మండలంలో పెదఖండేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయుడు సిహెచ్.మధుమోహన్, స్వర్ణలత దంపతులు శనివారం ఉదయం చలికోట్లు పంపిణీ చేశారు. వీరి కుమార్తె రాధా మనస్విని రెండో పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో ఉన్న 25 మంది విద్యార్థులకు చలికోట్లు పంచిపెట్టారు. .

ముగిసిన శిక్షణ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, యువజన సర్వీసుల శాఖ, అగ్నిమాపక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సపై మూడు రోజులు శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ శిక్షణలో భాగంగా అగ్నిమాపక అధికారి వి.అప్పల నాయుడు అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఏవిధంగా ఆస్తులు రక్షించుకోవాలి, గ్యాస్ సిలిండర్ పేలినపుడు, లీకైనపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.



అమరావతి పయనమైన ఎస్సీపేట రైతులు

వ్యవసాయంపై శిక్షణ

సంతగైరమ్మపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: సహజ వ్యవసాయంపై శిక్షణ పొందేందుకు నియోజకవర్గం నుంచి రైతులు రాష్ట్ర రాజధాని అమరావతి శనివారం పయనమయ్యారు. ఆదివారం నుంచి 8 వరకు తొమ్మిది రోజులు నాగార్జున విశ్వ విద్యాలయం ప్రాంగణంలో వీరికి శిక్షణ ఉంటుందని వ్యవసాయాధికారిణి చుక్క నీలవేణి తెలిపారు. నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలం నుంచి ఒక్కొక్క క్లస్టరు పరిధిలో రైతులను ఎంపిక చేశారు. వేపాడ మండలం లోని వీలుపర్తి నుంచి 15 మంది, కొత్తవలస మండలం చీడివలస నుంచి 14 మంది, లక్కవరపుకోట మండలం లింగంపేట నుంచి అయిదుగురు, జామి మండలం శిరికిపాలెం నుంచి అయిదుగురు, ఎస్.కోట మండలం నుంచి సంతగైరమ్మపేట గ్రామానికి చెందిన గోగాడ ఈశ్వరరావు, సన్యాసిరావు, జాగరపు వెంకటరావు, గోగాడ వెంకటరావు, లగుడు వెంకటరావు లను ఎస్.కోట, జామి మండాలాలకు చెందిన ఎంపీఈవోలు లోచర్ల రవిచంద్రకుమార్, ఎస్ఏ అజాద్ తీసుకువెళ్తున్నట్లు ఆమె తెలిపారు.

పాడిరైతుల పాలిట ఆశాకిరణం

రంగారాయపురం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: విశాఖ డెయిరీ పాడి రైతుల పాలిట ఆపద్బాంధవి అని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రంగారాయపురం గ్రామంలో పాడిరైతులకు విశాఖ డెయిరీ ప్రకటించిన సంక్రాంతి నగదు బదిలీ (వ్యత్యాసపు ధర) కార్యక్రమాన్ని ప్రారంభించి నగదు రైతులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులను విశాఖ డెయిరీ ఆదుకుంటుందని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం, సామాజిక సేవలు అందజేస్తుందని వివరించారు. మేలిమిరకం పాడి పశువులను పెంచి పాల ఉత్పత్తిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం యూనిట్ మేనేజరు వేణుగోపాల్ మాట్లాడుతూ ఏడాదికి లెక్కకట్టి సగటున 30 రోజుల పాల సరఫరాను పరిగణనలోకి తీసుకుని రైతులకు చెల్లిస్తున్నట్లు చెప్పారు. రాయితీపై పడ్డలను, చూడు పడ్డలను కొనుగోలు చేసి ఇస్తున్నామని చెప్పారు. విజయనగరం యూనిట్ పరిధిలో సుమారు 60 వేల మంది రైతులకు రూ.6.80 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యురాలు కరెడ్ల ఈశ్వరరావు మాట్లాడుతూ విశాఖ డెయిరీ సేవలను వివరించారు. పర్యవేక్షకులు శ్రీనివాస్, పాలసేకరణ కేంద్ర అధ్యక్ష, కార్యదర్శులు అప్పన్న దొర, పి.సీతారాం, రైతులు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తాం: సీఐ

లక్కవరపుకోట/కొత్తవలస(న్యూస్‌టుడే): కొత్త ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలకడం, పాత సంవత్సరానికి వీడ్కోలు పలకడం వంటి కార్యక్రమాలు అందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని కొత్తవలస పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.లలిత తెలిపారు. శనివారం ప్రొహిబిషన్ సీఐ వెంకటరావు, ఎస్ఐ ప్రశాంతకుమార్, మధుకుమార్ తదితరులతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఆదివారం రాత్రి 8 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. వాహన చోదకులను హెచ్చరిస్తూ...పలు సూచనలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని చెప్పారు. నూతన సంవత్సరంలో యువత మెరుగైన చదువులు చదువుకోవాలన్నారు. యువత విచ్చలవిడిగా తిరగవద్దని చెప్పారు. వాహన చోదకులు, యువత పెడదారులకు అవకాశం ఇవ్వవద్దని చెప్పారు. అన్ని రహదారులలో ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రొహిబిషన్ శాఖ నుంచి తనిఖీలు ఉంటాయని చెప్పారు.

హోమియో వైద్యానికి సుస్తీ

జీతాలు ఇవ్వకపోవడంతో విధులకు సిబ్బంది డుమ్మా!



అలమండలో మూసిఉన్న హోమియో వైద్యశాల

అలమండ(జామి), న్యూస్‌టుడే: అలమండలోని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోమియో వైద్యశాలకు సుస్తీ చేసింది. సుమారు రెండు సంవత్సరాలుగా ఈ వైద్యశాలకు వైద్యాధికారి లేరు. రెండు సంవత్సరాలుగా కార్యాలయ అటెండరు ఫార్మాసిస్ట్ ఆధ్వర్యంలోనే దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ సిబ్బందికి 10 నెలలుగా జీతాలు రాకపోవడంతో వారు విధులకు డుమ్మా కొడుతున్నారు. వీరు అసలు విధులు నిర్వహిస్తున్నట్లా...? లేన్నటా..? సంబంధిత అధికారులే తెలపటంలేదు. దీంతో వీరు నిరుత్సాహంగా విధులకు రావడం... మొక్కుబడిగా తలుపులు తీయడం జరుగుతోంది. అటెండరు మాత్రం అప్పుడప్పుడు వచ్చి తలుపులు తీస్తున్నారు. సుమారు రెండు సంవత్సరాల కిందట ఇచ్చిన మందులే తప్పా... కొత్తవి సరఫరా లేవని సిబ్బంది తెలిపారు. ఈ వైద్యశాల పరిస్థితి పరిశీలించడానికి పలు దఫాలు 'న్యూస్‌టుడే' పరిశీలిస్తే తాళాలు వేసి ఉంటున్నాయి. దీంతో ఎన్నో రూ.లక్షలు పెట్టి భవనం నిర్మించి వైద్యశాల ఏర్పాటు చేసినా.,.. ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది. అసలు ఈ వైద్యశాలకు నాథుడు ఎవరు...?, దీన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారు....?, ఈ సిబ్బందికి జీతాలు వస్తాయా...?, రావా....?, అనే ప్రశ్నలకు ఎవరూ సమాధానం చెప్పటం లేదు. ఇంగ్లీషు మందులకు పని చెయ్యని మొండి జబ్బులు సహితం నయం అవుతాయని ఎంతో సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వైద్యశాల ప్రజలకు ఉపయోగపడకపోవడంపై పలువురు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ వైద్యశాలకు వైద్యాధికారిని నియామకం చేసి పనిచేసేటట్లు చూడాలని కోరుతున్నారు. ఇదే విషయం కార్యాలయ ఫార్మాసిస్ట్ నవీన్‌ను ఫోనులో సంప్రదించగా రెండు సంవత్సరాలుగా ఈ వైద్యశాలకు వైద్యాధికారి లేరని తెలిపారు. గత 10 నెలలుగా జీతాలు లేవని, అసలు తాము ఉన్నట్లో లేనట్లో తెలియదని తెలిపారు. దీంతో 8 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని కోర్టును ఆశ్రయించామని, ఈ కోర్టు పనులు వల్ల సక్రమంగా విధులకు రావటం లేదని చెప్పారు.

నిలిచిపోయిన కల్యాణ మండపం

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

భీమసింగి(జామి), న్యూస్‌టుడే: మండలంలోని భీమసింగి గ్రామంలో సుమారు ఆరు సంవత్సరాలుగా నిధులు లేక కల్యాణ మండపం నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. అప్పట్లో అప్పటి పార్లమెంటు సభ్యురాలు బి.ఝాన్సీ లక్ష్మి తన నిధులు నుంచి రూ.7 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో శ్లాబు పూర్తి చేశారు. ఇంకా పూర్తిపని చేయడానికి సుమారు రూ.10లక్షలు వరకు నిధులు పడతాయి. అప్పటి నుంచి నిధులులేమితో మధ్యలో నిలిచిపోయింది. ఈ భవనం చుట్టూ పనికిరాని మొక్కలు పుట్టి నిరుపయోగంగా తయారైంది. ఈ కల్యాణ మండప నిర్మాణం పూర్తి చేయమని ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, కేంద్ర మంత్రి పార్లమెంటు సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజును ఈ గ్రామస్థులు చాలా సంవత్సరాలుగా కోరుతున్నారు. దీని నిర్మాణం పూర్తయితే భీమసింగి పరిధిలోని 7 కుగ్రామాల పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దీని నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు.



మధ్యలో నిలిచిపోయిన కల్యాణ మండపం

మండలంలోని భీమసింగి కల్యాణ మండపానికి అప్పట్లో రూ.7 లక్షలు నిధులు మంజూరవడంతో శ్లాబు వరకు పనులు నిర్వహించారు. దీని పని పూర్తి కావాలంటే రూ.10 లక్షలు కావాలని ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరుకాకపోవడం వల్లపనులు నిర్వహించలేదు. నిధులు మంజూరు కాగానే పనులు చేస్తాం.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు రమణమూర్తిని సన్మానం చేసిన ఉపాధ్యాయులు విద్యార్థులు

లక్కవరపుకోట/కొత్తవలస, న్యూస్‌టుడే: ఉన్నతమైన విలువలతో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి ఆదర్శవంతమైన భావాలతో విద్యార్థులకు బోధన చేసి పలువురి ప్రశంసలు అందుకుని ఉపాధ్యాయుడిగా వృత్తికి వీడ్కోలు పలుకుతున్న నాగిరెడ్డి వెంకటరావు ఆదర్శనీయుడని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. రామలింగాపురం పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న నాగిరెడ్డి వెంకటరావు దంపతులకు శుక్రవారం సాయంత్రం ఉపాధ్యాయులు, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి.వెంకటనాయుడు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస, లక్కవరపుకోట జడ్పీటీసీ సభ్యులు కోళ్ల రమణమ్మ, కరెడ్ల ఈశ్వరరావు, ఎల్.కోట ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి కొత్తవలస మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జామి, న్యూస్‌టుడే: జామి మండల పరిషత్తు నెయ్యల వీధి ఎం.పి.పి., పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణమూర్తిని శనివారం సాయంత్రం ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ కె.ఆనందరావు, మండల విద్యాశాఖాధికారిణి జయశ్రీ హాజరయారు. ప్రత్యేక ఆహ్వానితులుగా జామి గ్రామ సర్పంచి ఇప్పాక వెంకటత్రివేణి హాజరై... ప్రధానోపాధ్యాయులు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు లోకవరపు అప్పారావు, కె.ఎర్నిబాబు, ఉపాధ్యాయ సంఘ నాయకులు కంది వెంకటరమణ, జె.ఈశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, రమణమూర్తి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రమణమూర్తి సేవలను అందరూ కొనియాడారు.శాలువాతో కప్పి జ్ఞాపికలు అందజేశారు. తనకు జరిగిన సన్మానానికి అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఉపాధ్యాయులను రమణమూర్తి ఘనంగా సన్మానించారు.



వెంకటరావు దంపతులకు ఘన సన్మానం



చిన్నారులతో కేక్ కత్తిరించి నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ శాంతి మహంతి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో రవీంద్రభారతి పాఠశాలలో శనివారం ఉదయం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు పాఠశాల ఆవరణ అంతా రంగవల్లులుతో తీర్చిదిద్ది 2017కు గుడ్‌బై, 2018కి వెల్‌కమ్ చెబుతూ నృత్యాలు చేసి అలరించారు. చిన్నారులతో కేకు కత్తిరించి 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ శాంతి మహంతి మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో జరిగిన విషయాలను గుర్తు చేసుకుంటూ కాలం వృథా చేసుకోవడం కంటే వచ్చే సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించేలా చూడాలన్నారు.

విద్యార్థులకు పోటీలు



వ్యాసరచన పోటీలో భాగంగా పరీక్ష రాస్తున్న విద్యార్థులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో మండల విద్యావనరులు కేంద్రంలో శనివారం ఉదయం మండల విద్యాశాఖాధికారి బి.అప్పారావు ఆధ్వర్యంలో 'బహిరంగ మల విసర్జన నిర్మూలన' అన్న అంశంపై పాఠశాల విద్యార్థులకు మండలస్థాయిలో పలు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, రంగోళి అంశాలపై పోటీలు నిర్వహించారు. వీరిలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.బంగారునాయుడు, ఎ.శ్రీనివాస్‌లు పరీక్ష నిర్వాహకులుగా వ్యవహరించారు.

శృంగవరపుకోట

తెరపై ఈనాడు

శ్రీజయ (ఏసీ డీటీఎస్) ఒక్క క్షణం, శ్రీలక్ష్మీ నరసింహ (ఏసీ డీటీఎస్) **హాలో**, రాజా సినీ మార్క్స్ (ఏసీ డీటీఎస్) **ఎంసీఏ** ఎస్.కోట: వెంకటేశ్వర: హలో, శ్రీనివాస: **2కంట్రీస్**

విద్యుత్తు బిల్లుల సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, **న్యూస్‌టుడే:** ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించిన బిల్లులు ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద వసూలు చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రలకు సంబంధించిన విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తారని జూనియర్ సహాయకులు సీహెచ్.రామునాయుడు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

లక్ష్మీపురం(జామి), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఎన్.ఆర్.ఐ. ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, విశాఖ జిల్లా భీమిలి మండలం సగివలస గ్రామం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భర్త గనివాడ ఎర్నాయుడు, గ్రామస్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

90 శాతం రాయితీపై రుణాలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం పలు రకాలుగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, అందులో భాగంగానే అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధులను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, ఎంపీడీఓ జీవీ రమణమ్మ తెలిపారు. శనివారం మండల పరిషత్తు ఆవరణలో అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ద్వారా జీవనోపాధుల్ని మెరుగుపరచుకోవడానికి ఇస్తున్న రాయితీ రుణాల గురించి మౌఖిక పరీక్షలు నిర్వహించారు. మౌఖిక పరీక్షలకు 24 మంది హాజరు కాలేదని ఎంపీడీఓ జీవీ రమణమ్మ తెలిపారు. అర్హులందరికీ పథకాలు అందజేస్తామని చెప్పారు. అర్హులను ఎంపిక చేయడంలో కమిటీ ఉంటుందని చెప్పారు. కమిటీ సభ్యులు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

ప్రజలకు సంతృప్తికరమైన సమాధానం వెళ్లాలి

జన్మభూమి... మాఊరు ఐదు మండలాల సమావేశంలో ఎమ్మెల్యే


సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అయిదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు... ప్రజల భాగస్వామ్యంతో సమన్వయంతో నిర్వహించాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఆమె లక్కవరపుకోట మండల పరిషత్తు ఆవరణలో ఐదు మండలాల మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి జన్మభూమి పటిష్ఠంగా నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జనవరి 2 నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం పట్ల ప్రజలకు మంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలలో మార్పు రావాలి.. అందుకు అనుగుణంగా వారిని చైతన్యపరచాలని చెప్పారు. ఫలితాల సాధనలో ఎస్.కోట నియోజకవర్గం జిల్లాలో ప్రథమస్థానంలో నిలవాలన్నారు. ఐదు మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకన్న

జామి, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 2 నుంచి నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ జి.శ్రీనివాసరావు కోరారు. శనివారం సాయంత్రం జామి మండల పరిషత్ కార్యాలయంలో అన్నిగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు రెడ్డి వెంకన్న అన్నారు. శనివారం ఉదయం మండల పరిషత్తు కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రభుత్వశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. శాఖల వారీగా గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి నివేదికలు సిద్ధం చేసుకోవాలని, నిబంధనల ప్రకారం అందరూ సభలో నడుచుకోవాలన్నారు.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: సాక్షరభారత్ సమన్వయకర్తలు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనాలని సాక్షరభారత్ ఉప సంచాలకులు ఆర్.సుగుణాకర్రావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో అయిదు మండలాల సాక్షరభారత్ గ్రామ సమన్వయకర్తలు, మండల సమన్వయకర్తలతో సమీక్ష నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎస్.అప్పారావు పాల్గొన్నారు. అయిదు మండలాల మండల సమన్వకర్తలు వీర్రాజు(ఎస్.కోట), ఈశ్వ్రరావు(ఎల్.కోట), రాంబాబు(వేపాడ), సూర్యనారాయణ(జామి), సతీష్(కొత్తవలస)లు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ


యూటీఎఫ్ క్యాలెండరు, డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోటలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం సాయంత్రం ఆంగ్ల సంవత్సరం 2018 యూటీఎఫ్ క్యాలెండరు, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని యూటీఎఫ్ నాయకులు జి.వెంకటనాయుడు, కె.బాపునాయుడు, కె.వెంకటరావు, సీహెచ్ నిర్మలాదేవి, సీహెచ్ రవికుమార్, వి.సురేష్‌కుమార్, టి.పద్మావతి, కె.అక్కునాయుడుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పలు విషయాలు క్యాలెండర్‌లో డెయిరీలోనూ పొందుపరచినట్లు తెలిపారు.

వేసవిలో విడుదలకు సన్నాహాలు


శత్రువుతో స్నేహం సినిమా క్యాలెండరు ఆవిష్కరిస్తున్న దర్శకుడు ఆదిత్య తదితరులు

కుంపల్లి(వేపాడ), న్యూస్‌టుడే: వేపాడ మండలంలోని కుంపల్లి గ్రామానికి చెందిన పి.సి.ఆదిత్య దర్శకత్వంలో రూపొందించిన శత్రువుతో స్నేహం సినిమా క్యాలెండరును శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రా దివ్య ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానరుపై నిర్మిస్తున్న ఈ చిత్రంలో వంద మంది నటులు పాల్గొంటున్నారన్నారు. వంద నిముషాల నిడివి కలిగిన ఈ చిత్రాన్ని వంద డైలాగులతో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి.రాములు, ఛాయాగ్రాహకుడు అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సహాయం అందజేత

ఓబలయ్యపాలెం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని ఓబలయ్యపాలెం గ్రామంలో తూరుబిల్లి రమణ(47) దహన సంస్కారాల కోసం చంద్రన్న బీమా తక్షణ సహాయం రూ.5000 బీమా మిత్ర వరలక్ష్మి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయిన బాధితులను ఆదుకొనేందుకు ఈ పథకం ఎంతో ఉపకరిస్తుందన్నారు. చంద్రన్న బీమా మిగిలిన సొమ్మును నామినీ అయిన ఆయన భార్య సత్యవతి బ్యాంకు ఖాతాకు తొందరలోనే జమ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద దివదారి అప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రమణ మహర్షి జయంతి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో కోఆపరేటివ్ స్టోర్సులో రమణమహర్షి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.కోట మాజీ సర్పంచి ఆడారి అప్పారావు రమణ విచ్చేసి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాపూజీ సేవా సంఘం వ్యవస్థాపకుడు మోపాడ మరియదాసు, పప్పు సన్యాసి, ఎం.చిన్నికృష్ణ, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

'అల' విద్యార్థులకు ఒక వరం

లక్కవరపుకోట/కొత్తవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రాథమిక దశలో విద్యా ప్రగతికి చర్యలు తీసుకుని నాణ్యమైన విద్య అందించడానికి రూపొందించిన ఆనందలహరి(అల) కార్యక్రమం విద్యార్థులకు ఒక వరం వంటిదని తాత్కాలిక ఎంపీపీ పొలమరశెట్టి రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కొళ్ల రమణమ్మ పేర్కొన్నారు. శనివారం గులివిందాడ ప్రాథమిక పాఠశాలలోని, మంగళపాలెం ఆర్సీఎం పాఠశాలలో అల కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి పలు రకాల సదుపాయాలు కల్పిస్తుందని వివరించారు. ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ఈ ఏడాది 1, 2 తరగతులకు అల ఉంటుందని వచ్చే ఏడాది నుంచి అయిదో తరగతి వరకు విస్తరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పేదల పక్షాన పోరాడేది సీపీఐ'


ప్రసంగిస్తున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్

శృంగవరపుకోట, **న్యూస్‌టుడే:** పేద, బడుగు, బలహీన వర్గాల తరపున పోరాడే పార్టీ దేశంలో ఒక్క భారత కమ్యూనిస్టు (సీపీఐ) మాత్రమేనని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక శ్రీనివాసాకాలనీలో సీపీఐ మహాసభ మద్ది మాణిక్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం అధ్యక్షతన . జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భవించి నేటికి 92 సంవత్సరాలు పూర్తి చేసుకొని 93 వ సంవత్సరంలో అడుగుపెట్టిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ఇళ్లు లేని నిరుపేదలకు 60 గజాల ఇంటి స్థలం, భూమి లేని రైతులకు ఎకరా భూమి ఇవ్వాలని పీడిత ప్రజల కోసం, కార్మికులను, మహిళలను, యువజన, విద్యార్థులను చైతన్యపర్చి వారి హక్కుల కోసం మడమ తిప్పని పోరాటాలు కొనసాగించిందన్నారు. అలాంటి సీపీఐలో సభ్యులుగా ఉన్నందుకు గర్వించాలన్నారు. ప్రజలపై అనేక రకాలుగా దాడులు చేస్తున్న ప్రభుత్వాలపై భవిష్యత్తులో సమరభేరి మోగించడానికి సీపీఐ జనవరి 27, 28 తేదీల్లో గజపతినగరంలో జరగబోయే జిల్లా మహాసభల్లోనూ, కడపలో జరగబోయే రాష్ట్ర మహాసభల్లోనూ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేమలి లక్ష్మి, షేక్ గౌరి, జి.వెంకటలక్ష్మి, ఎ.పార్వతి, కె.భీముడు, స్వామి, ఎం.మధు, తదితరులు పాల్గొన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



మా చిట్టిపొట్టి చిన్నారి బుడిబుడి అడుగులు వేస్తూ మొదటి పుట్టిన రోజు జరుపుకుంటున్న వేళ మాకు ఆనందహేళ, మా ముద్దుల పాపకు జన్మదిన శుభాకాంక్షలు



వెన్యూ: R.C.M St. Joseph's English Medium School Saluru. Cell: 9618479379

MARRIAGE SERVICES

FUNCTION HALLS

Sri Lakshmi Ganapathi Kalyana Mandapam A/c, Gantyada Road, Vizianagaram
Each 3750ft A/C Twin Halls, Dining & Mandapam + 8A/c Rooms, Kitchen, Spl. Prog. Ramp, Lotus Pond, 4 WR for Invitees, Garden, Parking
Unbelieveble Lowest Rent
9431113702, 8897642511

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

BUSINESS SERVICES

న్యూటన్ దాల్ మిల్లు (SINGLE PHASE & THREE PHASE)



Newton Industries
C-5 Industrial estate, Vizianagaram - 535004
Phone: 9848145523

READYMADE & TEXTILES

చేనేత చీరలపై 50% తగ్గింపు సొసైటీ ధరలకే నాణ్యమైన చేనేతలు (చాపులు, లుంగీలు, తువ్వాల్లు మొ॥) అమ్మకం. హేండ్‌లూమ్ హౌస్, Opp. అమ్మవారి గుడి, VZM.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్ ఇవ్వబడును. కోర్సు అనంతరం జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ ఫ్రీ. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
1300 Sft.
READY TO OCCUPY



KVR RESIDENCY
@ CMR Green Fields
Mudidam Village (NH-43)
VIZIANAGARAM.
91602 54777
95501 33424

6 Happy Homes Opposite to Vizianagaram Railway Station, 5th Flatform 1/2 KM Walkable distance to R&B Gest House & Balaji Market, East facing Flats available in 1250, 1400 Sft & 2 BHK, 3 BHK. 8555029009, 9160383839.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

FLAT FOR SALE
3 B/R, 1600 Sft
North East Facing
Flat Ready to Occupy
with Car Parking,
all Eminities at
Kothavalasa Jn.,
99483 35559
83400 88602

HOUSE FOR SALE

వైజాగ్ రోడ్‌లో MVGR కాలేజ్ రోడ్డు నందు 173 చ॥గ॥ల ఇండివిడ్యువల్ ఇల్లు (3 ఫ్లోర్స్), 5వ బెటాలియన్ గేట్ ఎదురుగా సత్యన్నారాయణపురంలో 110 చ॥గ॥ల 2 ఇండివిడ్యువల్ ఇల్లులు (2 ఫ్లోర్స్) అమ్మకమునకు కలవు. Con: 9398832985, 8885990188.

LAND FOR SALE

VZMలో PSR కాలనీలో 536 చ॥గ॥ అలివేలిమంగాపురంలో 200 చ॥గ॥ మరియు MVGR ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద 80 Ft రోడ్డుకి ఆనుకొని 430, 200 చ॥గ॥లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440345046.

పెద్దతాడివాడ జంక్షన్ (మెర్సీ మిషన్ స్కూల్) నుండి 1 KM దూరంలో ఇండ్ల స్థలములు అన్ని రకములు సదుపాయాలతో అమ్మకమునకు కలదు. (ల్యాండ్ కన్వర్షన్ 30 Ft) Con: 8074200925.

PLOT FOR SALE

VUDA PLOTS FOR SALE
Bhogapuram
Anandapuram
Kothavalasa
9355558899
9355777799

WANTED

విజయనగరం, రింగ్ రోడ్ సమీపంలో 1000 గ॥లోపు Site కావలెను మరియు Commercial Site కావలెను. 7995588192.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SITUATIONS VACANT / WANTED

Dentist Staff Wanted for Apple Dental Specialities, VZM. Vacancies-2. C: 9293056083. www.appledentalvzm.in

Wanted experience Accountant Indira Dall Mill, Gajularega Main Road, Beside Saibaba Temple, Vizianagaram. 9440194146.

Wanted Lady Receptionist and Civil Engineer Subha Realtore Beside: JNTU College Dwarapudi- Vizianagaram. Cell No: 9440194146.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

AGRIBUSINESS

NURSERY

ఇకోఫ్రెండ్స్ నర్సరీ: మలబారువేప, ఆపిల్‌బెర్, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి, కొబ్బరి, అన్ని రకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్ ✆ 98483 11236, 92466 51236.

AUTOMOTIVE

మీ కారు అమ్మాలనుకుంటున్నారా. అయితే దానికి సరియైన ధర ఇవ్వగలము మరియు ఎక్స్ఛేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర: 9866319454

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

2014 Fortuner-AT 70,000 Km, 21 Lacs, 2011 Tavera Silver (6+1) Lifetax Paid 1,00,000 Km Single Owner, Seald Tyres. Good Running Rs. 5.50 Lacs. ✆ 9866319454

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. వంశీ, Rjy. ✆ 93933 32227. (నో ఛార్జెస్)

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

ఇంటివద్ద ఉండి బోయిలింగ్ జీడిపప్పు యూనిట్ 20 Kg నుండి 200 Kg తయారుచేసుకొనే కెపాసిటీ యూనిట్ మీ ఆర్డర్‌పై తయారుచేసి అమ్మడును. సంప్ర॥ 7032502069.

WANTED

VZM, SKLM జిల్లాల్లో అన్ని ప్రధాన కేంద్రాలలో మా గడ నిచ్చెనలు, గుర్రాలు అద్దెకు ఇచ్చుటకు, అమ్ముటకు బిజినెస్ పార్టనర్స్ కావలెను. పెట్టుబడి మాది వ్యాపారం మీది. వెల్డర్స్, పెయింటర్స్, హెల్పర్స్ కావలెను. ఫ్రీ రూం+ భోజనం. 9989093620.

XEROX

న్యూఇయర్ స్పెషల్ ఆఫర్: A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్. ఈ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ✆ 98666 81666.

BUILDING & CONSTRUCTION

BRICKS

కృపా పాల్.జి.బ్రిక్స్: మావద్ద అన్ని కొలతలు గల బ్రిక్స్ అమ్మబడును. సంప్రదించండి: Z.P.H. స్కూల్ ఎదురుగా, కుమరాం, జామి మండలం, విజయనగరం జిల్లా. సెల్: 9494627097.

BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తు బ్రిడ్జి డౌన్, ఇందిరానగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.

COMPUTERS

మీకంప్యూటర్, ల్యాప్‌టాప్ ఎటువంటి PC అయిన మీ ఇంటివద్దకే వచ్చి రిపేర్ చేయబడును. సెకెండ్స్ కూడా అమ్మబడును. Doorstep Service. Con: 9030167690.

EDUCATION

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

FOOD

HOTELS

హోటల్ మారుతి AC
కోట జంక్షన్, విజయనగరం.
☎ 08922-227345
9492072999, 9492245712
స్పెషల్ ఆఫర్స్ Dec-31, Jan-1st
149/-
200ml
Mini Pack
• Veg 189/- • Non-Veg 259/-
Family Pack
• Veg 349/- • Non-Veg 549/-
1Kg
4pcs & 250ml
169/-

HEALTH CARE









REAL ESTATE

FLAT FOR SALE

కలెక్టరేట్ Jn. దరి 1400 Sft N/F & 700 S/F అమ్మకం. Note: కాంట్రాక్ట్ పద్ధతిపై ఇళ్ళు నిర్మించి ఇవ్వబడును. నాణ్యతకు నమ్మకమైన సివిల్ ఇంజినీరింగ్ సంస్థ వెంకటేశ్వర డెవలపర్స్. 9908177769.

HOUSE FOR SALE

40 Lakhs independent Houses 1600 Sft, east facing 40 feet road, ready to occupy at Pendurthi and China Mushidiwada House Plot 5 Lakhs 2 KM new 6 lines bypass Road. 7661970899, 7661973283.

38 Lakhs 3 BHK independent House (1600 Sft) for sale at China Mushidiwada. Bank loan available. Contact: 7661970899, 7661973283.

HOUSE FOR SALE
3 బెడ్‌రూమ్స్, ఇండివిడ్యువల్ హౌస్, 330 చ॥గ॥, 2300 sq.ftలో నిర్మించబడినది. ఈస్ట్ ఫేసింగ్, మార్బుల్ ఫ్లోర్స్, RCC స్లాబ్ పిల్లర్ కన్‌స్ట్రక్షన్ చేసిన ఇల్లు 85 లక్షలకే అమ్మకం. వెంకటేశ్వర కాలనీ, పద్మావతినగర్ IV, విజయనగరం. వివరాలకు
09989932856, 9866155958

LAND FOR SALE

NH-5 కు 1 KM దూరంలో అంట్టిపేటా నుండి రెడ్డివానివలస రోడ్డు ఫేసింగ్‌తో ఉన్న 3 కార్నర్ సింగిల్ Bit 17 ఎకరాలు అగ్రికల్చర్ భూమి అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 9397902848.

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

PLOT FOR SALE

Vizag Best Invest in VUDA Plots & 2 BHK Houses Nr. Anandapuram in City Limits Spot Reg. & Loans avail. ✆ 98668 44433.

400 Sq.Yds. VUDA approved Plot Near Lendi College, VZM. For Sale. Contact ✆ 9581660443, 7995360959.

VZM 1250 Sq.Yds Bondelagudem Baba Metta Nr. 60' Ring Rd. Opp. Vasishta School for Sale/ Development. & 96661 97197, 93463 77999.

NH-5 facing 1600 Sq.Yds commercial site suitable for Hotels, Hospital, Schools. Nr. GUM City, Bhogapuram. ✆ 9490521127.

VUDA Approved Plots Korukonda @ 5200/ Sqy, Nr.Ramnarayana Temple 7500, Denkada @ 9000 Ph: 9652253503

VUDA PLOT for SALE
కొణ్నాడ, NH-5, శ్రీ మిత్ర టౌన్‌షిప్‌లో ఉడా అప్రూవ్డ్ ప్లాట్ 200 Sq. yds. Plot No. 96, E/F ప్లాట్ అమ్మకానికి కలదు. (లోన్ సౌకర్యం కలదు)
Cont: 8056128081, 9159796186

సూర్యగ్రూప్ వారి శ్రేయ ప్రోపర్టీస్‌లో VUDA LPతో మెయిన్‌రోడ్‌కి దగ్గరలో భోగాపురం, డెంకాడ, రామనారాయణం, కోరుకొండ వద్ద ప్లాట్స్ కలవు. ✆ 8019230841.

పేరం తగరపువలస Y. జంక్షన్‌లో 167 గజాలు E/W ఫేసింగ్ విశాలమైన రోడ్డుతో గల పాయకరావుపేట పంచాయతి 150 గ॥. లోన్ సదుపాయం, నో బ్రోకర్స్. ✆ 9951825463.

VZM గంటస్థంభంకి 2 KM ఉడా ప్లాట్లు @ 5200/- & రామాయణం టెంపుల్/ గొట్లాం/ జమ్ము జం॥ @ 6000/- & 5th బెటాలియన్ రోడ్ ఫేస్ & కొత్తవలస @ 4000/- స్క్వా॥రి॥ ✆ 92474 57590.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, హైవేకి దగ్గరలో అప్రూవుడ్ లేఅవుట్ (ఫుల్లీ డెవలప్డ్)లో 220 చ॥గ॥లు 1 ప్లాట్ అమ్మకానికి కలవు. ✆ 8886878889.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 185 /- మాత్రమే
సంప్రదించండి: 9000866020, 8008709765

VZM రామనారాయణ టెంపుల్‌కి ఆనుకొని ఇల్లుకట్టుకొనుటకు అనువైన విత్ కరెంట్‌తో అందుబాటు ధరలో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 9494518797 / 8501093538.

విజయనగరం, కలెక్టర్ ఆఫీసుకు 2 కి.మీ. దూరంలో అయ్యన్నపేట సమీపంలో 267 గజాలు ఇంటి స్థలం (సౌత్, వెస్ట్ కార్నర్) అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 8886863276, 9848292844.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

విశాఖలో ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో 3 జిల్లాలు సెంటర్ పాయింట్ ఏరియాలలో VUDA ఇళ్ల స్థలాలు స్పాట్/ వాయిదాలలో అమ్మకం. ✆ 89783 66077.

** **వైజాగ్,** విజయనగరం, భోగాపురం, డెంకాడలలో ఉడాప్లాట్లు గేటెడ్ కమ్యూనిటీ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, లైఫ్‌టైం మేయిన్‌టెనెన్స్‌తో కలవు. 9246638799 / 8885506899.

గుర్ల MRO ఆఫీసు ప్రక్కన వినాయకనగర్ లే-అవుట్‌లో 200 చ॥గ॥ 3 Plots, సాయినగర్ లేఅవుట్‌లో 213 చ॥గ॥ 1 Plot అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. C: 9490623472, 9703858519.

విజయనగరం నుండి 15 KM దూరంలో వైజాగ్ వెళ్లే రోడ్డులో మెయిన్‌రోడ్డుని ఆనుకుని NRI లేఅవుట్‌లో ఫేజ్-3 ప్లాట్‌నెం: 81లో E/F 300 గజముల స్థలం అమ్మబడును. ✆ 90784 60898, 99487 48222.

విజయనగరం, గంటస్థంభంకు 3 కి.మీ. సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి. సెల్: 7386312528.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

విజయనగరం దగ్గర్లో డెంకాడ వద్ద ఉడా అప్రూవల్ స్థలాలు అతి తక్కువ ధరలలో కలవు. ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయం కలదు. Ph: 9493705720.

267 Sq.Yd వుడా ప్లాట్ పరదేశిపాలెం కనకదుర్గ లేఅవుట్‌నందు అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 98660 27045/ 99594 93922.

విశాఖ అరకురోడ్డు బొద్దంకు అతి దగ్గర్లో అన్ని సదుపాయాలతో 100 గ॥ కేవలం 1 లక్ష రూపాయలకే లభించును. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73960 51444.

VZM R&B Jnకు 2 K.M దూరంలో అష్టలక్ష్మి గుడివద్ద 700 గ॥ N/W/S/F, 300 S/F, 240 N/F వెంకటేశ్వర డెవలపర్స్. 9908177769.

రూ. 3.5 లక్షలకే శ్రీగంధం మొక్కలతో కూడిన ప్లాటు
అరకు వేలీ దగ్గర
ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ఆఫర్
కళాదిండి గ్రూప్ శాండల్ కౌంటి
88860 88852

(మిగతా 13వ పేజీలో)

యువత ఆనందం దేశాభివృద్ధికి జీవం



మాట్లాడుతున్న జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ఏ దేశంలోనైతే యువత ఆనందంగా, ఉత్సాహంగా ఉంటుందో అక్కడ అభివృద్ధి ఆరోగ్యకరంగా ఉంటుందని జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల యువ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఆనంద గజపతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణ, వ్యక్తిత్వం, లక్ష్యంతో ముందుకు సాగితే యువత ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంచడానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెట్విజ్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం.సత్యనారాయణ సబాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు, అదనపు సంయుక్త కలెక్టర్ నాగేశ్వరరావు, పీటీసీ ప్రిన్సిపల్ రాజా శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. లలిత సంగీతం, కూచిపూడి, భరతనాట్యంతో పాటు పలువురు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రదర్శనలిచ్చారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న యువతీయువకులను సన్మానించారు.

విలువలు లేని విద్య వ్యర్థం: ఎస్పీ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విలువలు లేని విద్య వ్యర్థమని, చదువు 'కొనడం' వల్లే అవి పతనమవుతున్నాయని ఎస్పీ పాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం విజయనగరం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ పుస్తకం (ఫేస్‌బుక్), చరవాణిలతో విద్యార్థుల్లో విలువలు పోతున్నాయని, ఇవి నేర ప్రవృత్తికి దారితీస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.

13 అంశాల్లో పోటీలు: యువజనోత్సవాలకు జిల్లాలో 21 కళాశాలల నుంచి విద్యార్థుల హాజరయ్యారు. ముగ్గులు, డ్యాన్స్, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం తదితర 13 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో 220మంది పాల్గొన్నారు. వీరిలో 33 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి డా. ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో సామాజిక సేవకులు రాఘవేంద్ర సునీల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ గోటేటి హిమబిందు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ పాల్‌రాజ్



అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి శ్రీహరి

ప్రాథమిక హక్కులపై అవగాహన అవసరం

న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగిఉండాలని న్యాయమూర్తి ఎం.శ్రీహరి తెలిపారు. శనివారం విజయనగరంలో ఏయూ కళాశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయ సేవా సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. యువజనోత్సవాల్లో భాగంగా కళాశాలలో నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏయూ ఆచార్యులు ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ, హిమబిందు, ఎన్ఎస్ఎస్ అధికారులు జి.ఎస్.బాబు, జి.రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం రూపుమాపితేనే నిజమైన అభివృద్ధి



మాట్లాడుతున్న రాము

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మానవ వనరులను కాపాడి పేదరికాన్ని రూపుమాపగలిగితే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వై.రాము తెలిపారు. శనివారం విజయనగరంలోని యువజన వసతిగృహంలో ఏర్పాటు చేసిన 26వ జిల్లా మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రహదారులు, మేడలు కట్టడమే అభివృద్ధి అన్నట్లుగా పాలకులు ఉన్నారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.అశోక్, జిల్లా నాయకులు బి.రమేష్, ఎం.చింతయ్య, ఎ.సురేష్, ఆర్.శ్రీను, ఎస్.వెంకటరమణ, పి.రామ్మోహనరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వేగవంతం





హాజరైన కలెక్టర్ వివేక్‌యాదవ్, ఇతర అధికారులు
మాట్లాడుతున్న దినేష్‌కుమార్ (అంతర చిత్రం)

విజయనగరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన ఉపాధి హామీ, గృహ నిర్మాణం, ఓడీఎఫ్ తదితరాలను జిల్లాల్లో పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. శనివారం సచివాలయంలోని ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణాలతో పురోగతి సాధించాలని, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపట్టిన కన్వర్జెన్సీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా వర్మీ కంపోస్టు, ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ, శ్మశానవాటికలు, సీసీ రహదారులు, ఎన్టీఆర్ జలసిరి తదితర పనులు ముమ్మరం చేసి సగటు వేతనం పెరిగేలా చూడాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ వివేక్‌యాదవ్ వివరించారు. 479 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను చేపట్టగా, 159 పూర్తయ్యాయని చెప్పారు. ప్రగతిలో ఉన్న మిగిలిన భవనాలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్, ముఖ్య ప్రణాళికాధికారి జె.విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖాధికారులు లక్ష్మణ్, వేణుగోపాలరావు, డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు బి.రాజగోపాల్, సుబ్బారావు, జడ్పీ సీఈవో టి.వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రమణమూర్తి, డీఎంహెచ్‌వో సి.పద్మజ, వ్యవసాయశాఖ జేడీ లీలావతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల దైనందినిల ఆవిష్కరణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ (1938), ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘాల దైనందిని-2018, నూతన సంవత్సర కాలమానినిని భూగర్భ గనుల శాఖా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే: పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను శనివారం రాత్రి బొబ్బిలి కోటలో మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు ఆవిష్కరించారు. ఉద్యోగులకు సంబంధించిన విలువైన సమాచారంతో దీనిని తయారు చేసినందుకు పీఆర్టీయూ బాధ్యులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వాలేటి తవిటినాయుడు, రాష్ట్ర బాధ్యులు అమరాపు సూర్యనారాయణ, జి.మల్లినాయుడు, గోపాలపట్నాయక్‌తో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులకు ఉపయోగపడే విధంగా దీనిని రూపొందించామన్నారు.

జన్మభూమిని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జనవరి రెండో తేదీ నుంచి జరగనున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా నాయకులతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. 97శాతం కమిటీలు పూర్తయ్యాయని, కార్యకర్తల శిక్షణ తరగతులకు సంబంధించి హాజరు మెరుగుపడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐ.వి.పి.రాజు, రాష్ట్ర నాయకులు కరణం శివరామకృష్ణ పాల్గొన్నారు.





సమావేశంలో పాల్గొన్న జిల్లా నేతలు దూరదృశ్య సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు (అంతర చిత్రం)

మిషన్ అంత్యోదయలో చోటు సంపాదించిన చీపురుపల్లి మండలం పెదనడిపల్లి గ్రామం



ఈ పల్లెల పరిమళం... ...అంతటా విరబూయాలి...

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు.. పల్లెల అభివృద్ధే దేశానికి పురోభివృద్ధి.. ఇటువంటి గ్రామాల్లో పూర్తిస్థాయి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిస్తున్నాయి... ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి... వీటి ఆసరాతో కొన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించగా మరికొన్ని రాజకీయ కారణాలు, పథకాల అమల్లో నిర్లిప్తత చోటుచేసుకుంటోంది. ఫలితంగా ఇవి వెనుకబడుతున్నాయి. ఇలాంటి పల్లెలన్నీ అభివృద్ధిలో ముందుంటున్న గ్రామాలతో పోటీ పడాల్సిన అవసరముంది. 2017లో జిల్లాలో పలు గ్రామాలు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా నిలిచాయి.. 2018లోనైనా మిగిలిన పల్లెలు పయనించాలి.. అభివృద్ధి బాటన నడవాలి.

– న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

కంబవలస, ఆకులపేట స్ఫూర్తి..

కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రకటించిన జాతీయస్థాయి ర్యాంకింగ్‌లో జిల్లాలో 921 గ్రామ పంచాయతీలకు 129 గ్రామ పంచాయతీలు తొలి 80 స్థానాల్లో దేశవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలతో సమానంగా నిలిచాయి. ఇందులో తొలి పది స్థానాల్లో పార్వతీపురం ఏజెన్సీలోని కంబవలసకు 9, డెంకాడ మండలం ఆకులపేట పంచాయతీ 10వ స్థానంలో నిలిచింది. ఈ రెండు పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని మిగిలిన అన్ని గ్రామ పంచాయతీల్లోనూ విస్తరించేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రధానంగా ఉపాధి పథకంలో సమీకృతం చేసిన నిధులతో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అన్ని పంచాయతీ పాలకవర్గాలకు అధికారులు అవగాహన కల్పించాలి. ఎలాంటి రాజకీయాలు లేకుండా ఈ రెండు పంచాయతీలు సాధించిన స్ఫూర్తి ఇతర పంచాయతీలకు ఆదర్శం కావాలి.

- జాతీయస్థాయి గుర్తింపు పొంది.. ఆదర్శంగా నిలిచి...
- ఈ స్ఫూర్తిని మిగిలిన పంచాయతీలు అందుకోవాలి

ప్రధానితో ఆ ఐదు పంచాయతీలు



2017 అక్టోబరులో ప్రధాని మోదీతో జరిగిన సమావేశానికి జిల్లా నుంచి కర్లాం, పెద భోగలి, ద్వారపూడి, దన్నానపేట, గజపతినగరం పంచాయతీలకు చెందిన సర్పంచులకు అవకాశం దక్కింది. వీరంతా ఆయా పంచాయతీల్లో వందశాతం చెత్త సంపద తయారీ కేంద్రం నిర్వహణ, వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు వాటి వినియోగంలో ఇతర పంచాయతీల కంటే ముందుండడమే. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర పురస్కారాలకు ఈ పంచాయతీలు ఎంపిక ప్రధానితో జరిగే సమావేశానికి ఎంపికయ్యేలా చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో మిగిలిన పంచాయతీలు సైతం వీటి స్ఫూర్తిని అందుకోవాలి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు వాటి వినియోగంపైన దృష్టి సారిస్తే వీటిలాగే మిగిలిన పంచాయతీల్లోనూ పరిశుభ్రత నెలకొనే అవకాశాలున్నాయి. మరి కొత్తఏడాదిలో అటుగా అడుగులేయాలని ఆశిద్దాం...

ద్వారపూడి.. ఆదర్శబడి...



విజయనగరం మండలంలో ద్వారపూడి గ్రామం ఏకంగా జాతీయస్థాయి దృష్టినే ఆకర్షించింది. కేంద్రమంత్రి అశోక్ దత్తత గ్రామంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముందంజలో నిలిచింది. తొలిసారిగా ఇక్కడి పంచాయతీ ప్రజలను అక్షరాస్యులుగా మార్చే ఉద్దేశంతో అమలు చేసిన చిట్టి గురువులు కార్యక్రమం దేశస్థాయిలోనే ఆదర్శంగా నిలిచింది. ప్రధాని మోదీ సైతం దీని అమలుపై ఆరా తీశారు. ప్రస్తుతం మన జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక నమూనాగా తీసుకుంది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంలోనూ ద్వారపూడి బహిరంగ మలవిసర్జన నిర్మూలన పంచాయతీగా గుర్తింపు పొందింది. ఇక డిజిటల్ సేవల్లోనూ ఈ పంచాయతీలోనే తొలి సారిగా అడుగు ముందుకు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబే స్వయంగా ద్వారపూడి గ్రామాన్ని సందర్శించి సేవలను పరిశీలించి అభినందించారు.

ఆకర్షణీయ కర్లాం..



ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన 20 ఆకర్షణీయ సూత్రాల్లో చీపురుపల్లి మండలం కర్లాం గ్రామ పంచాయతీ వందశాతం ప్రతిభను కనబరుస్తోంది. మొత్తం 20 అంశాల్లోనూ ఈ పంచాయతీ ముందంజలో ఉంది. జిల్లాలోనే తొలిసారిగా ఎక్కువ సంఖ్యలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి వాటి వినియోగంలో ముందంజలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పురస్కారం పొందింది. ఇటీవల మిషన్ అంత్యోదయ ర్యాంకింగ్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రకటించిన జాతీయస్థాయి ర్యాంకింగ్‌లో 24వ స్థానంలో నిలిచింది. చెత్త సంపద తయారీ కేంద్రం నుంచి సేంద్రీయ ఎరువును విక్రయిస్తూ పంచాయతీకి ఆదాయాన్ని తీసుకోస్తుంది. పంచాయతీలో అందే 14 రకాల డిజిటల్ సేవలు ఇక్కడ అమలవుతున్నాయి. ఉపాధి పథకంలో అభివృద్ధి పనులన్నింటినీ వందశాతం వినియోగించుకుంటూ అభివృద్ధిలో సాగుతోంది. ప్రతి వారానికోసారి అర్జీల సమావేశం నిర్వహించి గ్రామస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించేలా పాలకవర్గం కృషి చేస్తుంది. కర్లాం జిల్లాలో ఇతర గ్రామాల కంటే ముందంజలో ఉంది. ఇదే స్ఫూర్తి మిగిలిన అందుకోవాల్సిన అవసరముంది.

ఉపాధితో ఎంతో అభివృద్ధి



- గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిగా పంచాయతీలను బలోపేతం చేసేలా అభివృద్ధి పనులు చేపట్టడమే. ఏటా కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. జిల్లా నుంచి మిషన్ అంత్యోదయలో స్థానం సంపాదించిన పంచాయతీలన్నీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా జరిగిన అభివృద్ధి మూలంగానే జరిగాయన్నది మిగిలిన పంచాయతీలు గుర్తించాలి.
- పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, క్రీడా మైదానాల అభివృద్ధి, శ్మశాన వాటికల పనులు, భూగర్భజలాలు పెంచే పంట సంజీవిని, ఇంకుడుగుంత పనులు, రహదారులకు ఇరువైపులా మొక్కల పెంపకంతో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఆర్థిక భరోసా ఇలా చెప్పుకుపోతే పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులన్నింటికీ ఉపాధిహామీనే మూలాధారం.
- మరి ఉపాధిలో అభివృద్ధి పనులను పంచాయతీలన్నీ సద్వినియోగం చేసుకునేలా ముందుకు సాగితే వచ్చే ఏడాదిలో జిల్లా పంచాయతీలు గ్రామస్థాయిలో బలోపేతం జరిగి ఆర్థిక పరిపుష్టత చేకూరే అవకాశాలుంటాయి.

గ్రామస్థాయిలోనే పరిష్కారమవ్వాలి..:

- పంచాయతీలను ప్రధానంగా వేధించేవి సమస్యలే. రేషనుకార్డు లేదని, పింఛను రాలేదని, భూ సమస్యలను పరిష్కరించాలని ఇలా ప్రతి సమస్యకు పంచాయతీలో ప్రజలు అర్జీలకు మండల కేంద్రాలకు తప్పితే జిల్లా కేంద్రానికి రావాల్సిన పరిస్థితులున్నాయి. గతంలో ఆర్డీవోగా పనిచేసిన శ్రీరామ్మూర్తి సూచనతో చీపురుపల్లి మండలం కర్లాం గ్రామ పంచాయతీలో ప్రతి బుధవారం అర్జీల సదస్సుకు సంకల్పించారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ పంచాయతీలో ప్రజల నుంచి సమస్యలకు వినతులను స్వీకరిస్తూ కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తున్నారు.
- కర్లాం మాదిరిగానే ఇతర పంచాయతీ పాలకవర్గాలు ఆయా మండలాలకు చెందిన అధికారుల సహకారంతో గ్రామ స్థాయిలోనే ప్రతివారంలో ఏదో ఒకరోజు పరిష్కార సమావేశాన్ని ఏర్పాటు చేస్తే చాలావరకు గ్రామ పంచాయతీల్లో సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది.

మహా విషాదం

విజయనగరం జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని ప్రమాదం 2017లో చోటుచేసుకుంది. జనవరి 21న కొమరాడ మండలం కూనేరు రైల్వేస్టేషన్ వద్ద హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటన జిల్లా చరిత్రకే మాయని మచ్చలా మిగిలింది. ఈ ఘోర దుర్ఘటనలో 23 మంది ప్రాణాలొదిలారు. 53 మంది క్షతగాత్రులుగా మిగిలారు. అధికార యంత్రాంగం హుటాహుటిన కదిలి సహాయక చర్యలు చేపట్టినప్పటికీ వందలాది కుటుంబాల శోకాన్ని జీవితకాలంలో తుడవలేమన్నది వాస్తవం. ఈ అనుభవాన్ని గుణపాఠంగా చేసుకుని రైల్వే యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కాస్తయినా ఆపగలం.



తీపి.. చేదుల కలయికే జీవితం.. కష్టాలూ ఉంటాయి.. సుఖాలుంటాయి. అనుభవాలూ ఉంటాయి.. గుణపాఠాలు ఉంటాయి. 2017 సంవత్సరం జిల్లాకు అదే చెప్పింది... ఎన్నో నేర్పింది. కాస్త సంతోషం... ఇంకాస్త విషాదం నింపింది. ఓ వైపు జిల్లా కీర్తిని నలుదిశలా వ్యాపింపజేస్తూనే.. మాయని మచ్చలనూ మిగిల్చింది... ప్రేరణ కలిగించే విషయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ.. అనుభవాలను గుణపాఠాలుగా మార్చుకుంటే.. వచ్చే 2018 జిల్లాకు మధురానుభూతులను అందిస్తుంది. కాలగర్భంలో మరో ఏడాది గడిచిన వేళ 2017ను ఓసారి అవలోకనం చేసుకుందాం అందులో మంచిని స్వీకరిద్దాం... స్ఫూర్తిని పాటిద్దాం..

– న్యూస్‌టుడే, విజయనగరం గంటస్తంభం, అర్బన్



ఎన్నో అనుభవాలను, గుణపాఠాలను వదిలివెళ్తున్న 2017

మంచిని స్వీకరిద్దాం... ..స్ఫూర్తిని అనుసరిద్దాం...

మార్పు... తీర్పు..





రాజకీయం అంటే అంతే మరి.. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలోని చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి మృణాళినికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి కట్టబెట్టింది. 2017 ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించారు. తర్వాత వైకాపా నుంచి తెదేపాలోకి వెళ్లిన బొబ్బిలి ఎమ్మెల్యే సుజయ్‌కృష్ణ రంగారావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి పదవి ఇచ్చారు. అలాగే తెదేపా జిల్లా అధ్యక్ష పదవిని సైతం చేజిక్కించుకునేందుకు ఎంతోమంది ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. చివరికి ద్వారపురెడ్డి జగదీష్ నుంచి ఆ పదవి పూసపాటిరేగ ఎంపీపీ మహంతి చిన్నంనాయుడును వరించింది.

విజయం పతకం..



నెల్లిమర్ల మండలంలోని మారుమూల గ్రామం కొండవెలగాడ. అక్కడ పుట్టిన సాధారణ యువతి అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు గడిస్తే జిల్లాకే గర్వకారణం కదా. ఈ ఏడాది కూడా అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ మత్స సంతోషి తన విజయాల పరంపరను కొనసాగించింది. ఆల్‌ఇండియా రైల్వే స్పోర్ట్స్‌మీట్‌లో రజత పతకం కైవసం చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన బంగారు ఉష జూనియర్ ఆలిండియా రైల్వే స్పోర్ట్స్ మీట్‌లో బంగారు పతకం సాధించింది. వల్లూరి శ్రీనివాసరావు, కోరాడ వెంకటరమణ సైతం జాతీయస్థాయిలో పతకాలు సాధించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఎంతోమంది వెయిట్‌లిఫ్టర్లు జిల్లా నుంచి పుట్టుకొస్తున్నారు. ముఖ్యంగా కొండవెలగాడ గ్రామం వెయిట్‌లిఫ్టర్ల ఖిల్లాగా మారుతోంది. వీరిని స్ఫూర్తిగా తీసుకుని కొత్తఏడాదిలో సాగాలి.

సందేహాలెన్నో..

కొన్ని ఘటనలు ఎలా జరుగుతాయో ఊహించలేం. పోలీసులకు సైతం అంతుచిక్కని మిస్టరీలుగా ఉండిపోయాయి. ఇటువంటిదే పార్వతీపురంలో వ్యాపారి హత్య. ఈ ఘటన జిల్లాలోనే సంచలనం సృష్టించింది. జులై 22న వ్యాపారం ముగించుకుని ఇంటికి వెళ్తున్న సుమిత్ర డిపార్టుమెంటల్ స్టోర్ యజమాని మురళీకృష్ణను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చిచంపారు. జిల్లాలో ఈ తరహా హత్యలు అరుదు. వ్యాపారంలో గొడవల హత్యకు కారణంగా భావిస్తున్నప్పటికీ నేటికీ ఈ కేసు మాత్రం కొలిక్కిరాలేదు. డిసెంబరు 3న గుర్ల మండలం కెల్లలో జరిగిన రైతు కూలీల మృతి ఘటన కూడా సందేహాస్పదంగానే మిగిలింది. పొలం పనులు చేస్తూ దాహార్తి తీర్చుకుందామని రోజూ తాగే బావినీటిని తాగిన రైతు కూలీలు అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఇద్దరు మృతి చెందారు. అసలేం జరిగిందో నేటికీ తెలియలేదు.





కెల్ల ఘటనలో మృతులు (పాత చిత్రం)



గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మ్యాపును పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యోదయం...

జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. కొత్తవలసలోని రెల్లి పంచాయతీలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు భూసేకరణ మార్గం సుగమమైంది. గడచిన ఆగస్టు నెలలో విశ్వవిద్యాలయం ప్రహరీకి శంకుస్థాపన చేశారు. డిసెంబరు 5న 146 మంది గిరిజనుల నుంచి 179.13 ఎకరాల భూమిని సేకరించారు. బొండపల్లి మండలం రోళ్లవాకలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు 125 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం నవంబరులో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది జిల్లాలో ప్రధాన విశ్వవిద్యాలయాలకు కదలిక రావడం చెప్పుకోదగిన అంశం.

అక్కడ అధ్యయనం.. ఇక్కడ అమలు

నవంబరులో విజయనగరం పురపాలక సంఘం కౌన్సిలర్లు దిల్లీ పర్యటనకు వెళ్లారు. అక్కడ పలు అంశాలను అధ్యయనం చేశారు. అక్కడ చెత్తతో విద్యుత్ ఉత్పత్తితోపాటు, చుట్టుపక్కల పురపాలక సంఘాల అభివృద్ధిని పరిశీలించారు. పంచాయతీరాజ్‌లోని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీల బృందం కూడా డిసెంబరులో కేరళలో పర్యటించింది. కేరళలో పంచాయతీరాజ్, రెవెన్యూ అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. విద్య, పర్యాటకం రంగాల్లో అభివృద్ధి, రాజ్యాంగం ప్రతిపాదించిన 29 అంశాలు స్థానిక సంస్థలకు లభించేలా చేయడం ద్వారా జిల్లాకు కూడా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

కేరళ పర్యటనలో జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి, జడ్పీటీసీ సభ్యులు



సాధించి.. స్ఫూర్తిగా నిలిచి..



జిల్లాకు చెందిన విద్యార్థులు ఏటా సివిల్స్‌లో సత్తా చాటుతున్నారు. 2017లోనూ పలువురు సివిల్స్‌లో ప్రతిభ చూపి, ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. గంట్యాడ మండలం రంధి మనోజ్‌బాబు సివిల్స్‌లో ర్యాంకు సాధించాడు. ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్‌లో విజయనగరానికి చెందిన పి.సుధీర్ అఖిల భారత స్థాయిలో నాలుగో ర్యాంకు కైవసం చేసుకున్నాడు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్‌లో విజయనగరానికి చెందిన రాహుల్ రంజన్ అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు.

వెల్లివిరిసిన చైతన్యం..

ఓడీఎఫ్.. ఈ ఏడాది జిల్లాలో ఎక్కడ చూసినా ఇదే నామం. బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ వివేక్‌యాదవ్ చొరవతో జిల్లా శరవేగంగా కదులుతోంది. ప్రజల్లోనూ చైతన్యం వచ్చింది. ఆత్మగౌరవ నిలయం నినాదంతో ఉద్యమరీతిలో మరుగుదొడ్ల నిర్మాణాలు ఈ ఏడాది జరిగాయి. ఇప్పటికి 70 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మైదాన ప్రాంతాల్లోనే కాదు కొండలపై సైతం ప్రీఫ్యాబ్రికేటెడ్ మరుగుదొడ్లను నిర్మిస్తూ జిల్లా ఆదర్శవంతంగా నిలుస్తోంది. జిల్లాలో వంద గంటల్లో పది వేల మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించడం ద్వారా ప్రధాని మోదీ ప్రశంసలు సైతం లభించాయి. మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఈ విషయాన్ని ప్రధాని ప్రస్తావించారు. విజయనగరం జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ స్ఫూర్తిని కొత్తఏడాదిలో కొనసాగించాలి.



చిట్టి గురువు.. జాతీయ గుర్తింపు..

విజయనగరం మండలం ద్వారపూడి గ్రామం 'చిట్టిగురువులు' కార్యక్రమంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ గ్రామంలో విద్యార్థులు నిరక్షరాస్యులైన తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులను కూడా అక్షరాస్యులుగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అంతటా అక్టోబర్ 7న ఈ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం ప్రారంభించింది. 27,933 విద్యార్థులు ఇందులో భాగస్వాములయ్యారు. 55,819 మందిని అక్షరాస్యులు చేయాలన్నది వీరి లక్ష్యం. తొలుత సన్‌సద్ ఆదర్శగ్రామ యోజన పథకంలో ద్వారపూడి గ్రామం గుర్తింపు పొందింది. ఈ గ్రామం కోసం ప్రధాని నరేంద్రమోదీ తెలుసుకునే క్రమంలో చిట్టిగురువులు అంశాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. మన్‌కీబాత్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజును అభినందించారు.



చిట్టిగురువులు కార్యక్రమం



గిరిజన సంప్రదాయ నృత్యం

అదరగొట్టి...

విజయనగరం కేంద్రంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు నిర్వహించిన యువజన మహోత్సవాలు శనివారంతో ఉత్సాహంగా ముగిశాయి.. విద్యార్థులు, యువకులు ఈ వేదిక ద్వారా తమ నైపుణ్యాలను చాటారు.. ముగింపు వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.. నృత్యాలతో ఆకట్టుకున్నారు.. నైపుణ్య ప్రదర్శనలతో అబ్బురపరిచారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మరో వేదికపై జరిగిన యువజనోత్సవం అలరించింది.

– న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు



అలరించిన సాంస్కృతిక ప్రదర్శన





ఆలోచింపజేసి...

విజయనగరం పట్టణంలో శనివారం జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది... జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా ప్రతిభ చూపారు.. ప్రారంభోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నృత్యాభినయాలతో అలరించారు.. అహో అనిపించేలా సత్తాచాటారు...

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్





ఆలోచింపచేసిన విజ్ఞాన ప్రదర్శనలు

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.


30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై

వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).



29 అక్టోబరు

ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.





ప్రతిభ

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనల్లో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్‌ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు


13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.
3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.
4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.
5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.
6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.
7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో


Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. **Expedite** = Speed up. (వేగవంతం చేయడం)
Eg: The manager wanted the setting up of another branch of the company expedited.
✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt** = To cause a break (అంతరాయం కలిగించడం).
Eg: To announce something, he interrupted the programme.
✪ Interrupt X Continue (కొనసాగించడం).
Eg: They continued the programme without any interruption.

3. **Sedentary** = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).
✪ Sedentary X mobile (moving) (కదిలే).
Eg: A police constable's job is mobile.

4. **Transparent** = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)
b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
Eg: His ideas are very transparent
✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate** = Enough (చాలినంత)
Eg: He has adequate money to buy a house.
✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.
3. This is the same as No 2.
4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.
5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense:
a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్‌లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాత verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

కొఠియా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది పర్యటన

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా వివాదాస్పద కొఠియా గ్రామాల్లో సాలూరు మండల తహసీల్దార్ పేడాడ జనార్దన్‌రావు తన బృందంతో కలిసి పర్యటించారు. కొఠియా, ఎగువ గంజాయిభద్ర, దిగువగంజాయిభద్ర, కురిడిభద్ర తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆయా గ్రామాల్లో ఆయనతోపాటు రెవెన్యూ సిబ్బంది కూడా పర్యటించి ఓటర్ల జాబితాను సేకరించారు. ఎవరెవరికి ఓట్లు ఉన్నవి.. ఎంత మందికి ఆంధ్రా రేషన్‌కార్డులున్నవి అడిగి తెలుసుకున్నారు. లేని వారికి తక్షణమే ఆధార్‌తో అనుసంధానం ద్వారా రేషన్‌కార్డు, ఓటరు కార్డు అందించేందుకు జాబితాలు సిద్ధం చేశారు. ఆది, సోమ వారాల్లో కూడా తమ సిబ్బంది వచ్చి ఆధార్‌తో అనుసంధానం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయిస్తారని, అందరూ సహకరించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారితో ఎక్కడికక్కడ సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. అందరూ సహకరించాలని కోరగా, వారంతా సమ్మతించారు. ముఖ్యంగా గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. దిగువగంజాయిభద్ర వంటి ప్రాంతాలకు వాహనాలు వెళ్లవు. పూర్తిగా రాళ్లతో కూడుకున్న రహదార్లు కల్గిన శిఖరాగ్ర గ్రామాలు. అయినా కూడా తహసీల్దార్ పేడాడ జనార్ధన్‌రావు, అతని బృందం కాలినడక ఈ కొండలపై నుంచి నడిచి వెళ్లారు.



వాహనాలు వెళ్లని శిఖరాగ్ర గ్రామాలలో సిబ్బందితో కలిసి నడుస్తున్న తహసీల్దార్, అధికారులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవీ (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటినీ: మంగమహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరుముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పాతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC (TTD): **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం–3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడగాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, రాత్రి: 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగి బాయ్‌జాన్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ - అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్క్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
బి) డిసెంబరు నుండి జనవరి
సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి– మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్డినం
సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా
డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– **న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)**

EENADU THE WAY CLASSIFIEDS

COMMERCIAL SPACE FOR SALE

Commercial Property Suitable for Hotles & Service Apartment Opp: Maddilapalem Bus Depo Visakhapatnam. ✆ 93931 00999, 93467 74849.

LEASE / RENT

RENT / LEASE
1010x4 = 4040 Sft (4 shops)
SUITABLE for
BANKS / OFFICES /SHOPS
At: SRIVENKATESWARA
CLOTH COMPLEX,
Beside BALAJI MARKET,
CANTONMENT, VIZIANAGARAM
✆ 9246674917
9866827296 / 9948885666

కమర్షియల్ 1150 చ॥గ॥ స్థలం మహారాణిపేట BSNL క్వార్టర్స్ ప్రక్కన వైజాగ్. Built to Suit పద్ధతిలో Rent/ Leaseగానీ ఇవ్వబడును. ✆ 9441944663.

WANTED

విజయనగరం సిటీలో డెవలప్‌మెంట్/ సేల్/ కన్‌స్ట్రక్షన్‌కు అనుకూలమైన 300 గ॥ల నుండి 600 గ॥ సైట్ కావలెను. ✆ 8639982911, 9885166989.

TOLET

COMMERCIAL

VZM 100 Ft రింగ్‌రోడ్‌లో సన్‌స్కూల్ పడమర ప్రక్క కొత్తగా నిర్మిస్తున్న మూడు అంతస్తుల భవనంలో 1వ ఫ్లోర్, 2వ ఫ్లోర్ హాస్పిటల్‌కు/ ఆఫీసులకు/ షాపులకు అద్దెకు ఇవ్వబడును. Each Floor 1800 Sft. సంప్రదించండి. సెల్: 9441070368.

WANTED

Delhi Global Schools CBSE International Schools కొరకు 15000 నుండి 25,000 Sft బిల్డింగ్స్ అద్దెకు కావలెను. టీచర్లు, పిఆర్‌ఓలు, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్స్ కావలెను. delhiglobalschools@gmail.com, ✆ 8121780333

SITUATIONS VACANT / WANTED

Wanted Retired Emplees & Marketing, VRS, LIC, Insurance, Chitfun Agents & Real Estates Earn upto 1 Lak. ✆ 99498 66246.

Wanted Sales Executives (Male) - 2 No's for Seasons - 4 Icecream Company to work in Vizianagaram Dist. 9160628711, 7093302854.

Wanted Teacher for Primary Mathematics & Higher Biology for Gurajada Eng. Medium School, Phoolbaugh, VZM. C: 9491271151.

అనుభవం కలిగిన సేల్స్‌మేన్స్, సేల్స్‌గర్ల్స్, హెల్పర్స్ కావలెను. Bio-Dataతో స్వయంగా సంప్రదించండి. పాత బొమ్మన ఎదురుగా మేడపైన, బొమ్మన ఎక్స్‌ప్రెస్ షాపింగ్ మాల్, M.G. రోడ్, విజయనగరం.

హైదరాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పని చేయుటకు ఆయాలు, అటెండర్లు 20 నుండి 50 సం॥రాల వయస్సు గల ఆడ/మగవారు కావలెను. జీ॥ 9-10 వేలు. ✆ 9603571029/ 8143071029

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

KLR కన్సల్టెన్సీ సంస్థలో మీ స్వంత మండలాలలో కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు PRO/ Agentలు మండలాల వారీగా కావలెను. టార్గెట్‌లు లేవు. సంప్ర॥ 9493765417, 7013527050.

విశాఖపట్నం నగరపరిధిలో జరుగుతున్న డోర్ to డోర్ హౌసింగ్ సర్వేకు అర్జెంట్‌గా డిగ్రీ/ ITI/ డిప్లమో ఫెయిల్ or పాస్ అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 9603485698, 9603445562 (రవితేజ)

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

విజయనగరం కంటోన్మెంట్ వద్ద 24 గంటలు ఇంటిపని వంటపని చేయుటకు ఒక చురుకైన ఆడ మనిషి కావలెను. ఫోన్: 7799100527

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

ఒంగోలు/హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని MNC కం॥ కొరకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. జీ: 10,000/- ఫ్రీ రూం, సబ్సిడీ భోజనం సంప్ర॥ 77020 87713, 99661 90918.

వైజాగ్ VZM, SKLM MNC కం॥లకు బి.టెక్, Dip., ITI 10+2 DG & all జీతం: 8000/- to 25000/- R.K. కన్సల్టెన్సీ (VZM). ✆ 7997258356.

కంప్యూటర్ Hardware & Networking కోర్సు యందు ఉచిత శిక్షణ మరియు ఉపాధి కల్పించబడును. Cell: 9951599956, 9985760780, DATAPRO Computer గురజాడ అప్పారావు రోడ్, VZM.

పశువుల దాణా మార్కెటింగ్ చేయుటకు యువకులు కావలెను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో టూ వీలర్స్ ఉండవలెను. సెల్: 99487 23284, 99129 57638.

SC, ST, BC నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ, హాస్టల్, వసతి, కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీసు, ఇంగ్లీషు నేర్పించి ఉద్యోగావకాశం కల్పించబడును. ✆ 7702855999 / 7382766511.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNMలు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

వైజాగ్ ఫార్మాకంపెనీనందు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు కావలెను. విద్యార్హత 10th, ఇంటర్, డిగ్రీ (ఫుడ్+వసతి) సంప్రదించండి. ✆ 70361 39196, 88854 94368.

అరుంధతి సర్వీసెస్‌లో పనిచేయుటకు 10th to డిగ్రీ, MBA డిప్లొమా, బి.టెక్, ITI (ఆల్‌బ్రాంచ్) సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరే॥ టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ (ఫుడ్+వసతి) జీ: 15K to 30 K ✆ 70322 26195, 73309 69064.

పౌల్ట్రీబ్రీడింగ్ ఫామ్ (యాచారం, సాగర్ రోడ్, హైదరాబాద్) నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. డిగ్రీ/ ఇంటర్ అనుభవాన్ని బట్టి జీతం మరియు లేబర్స్‌ని సప్లయ్ చేసే కాంట్రాక్టర్స్ సంప్రదించగలరు. ✆ 93965 64667.

టిఫిన్‌మాష్టర్స్ (ఇడ్లీ, వడ, పరోట, దోస, బజ్జి, చపాతి)లో అనుభవం గల వారికి ప్రాధాన్యత Xlent ఫుడ్ కోర్టు శ్రీనగర్, రామాటాకీస్ డౌన్, వైజాగ్. ✆ 94408 51719.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

SECURITY GUARDS

తగరపువలస పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటి. జీతం: 8500/- PF, ESI, రూమ్, క్యాంటీన్ సదుపాయం కలదు. 9246984359, 9248084347, 7093066626.

TOURS & TRAVELS

18/1 & 13/2 కాశి 1/2 గంగా సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 దివ్య దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌దాం, సాయి చరణ్ ✆ 93983 36779.

19రో॥ చార్‌ధామ్ యాత్ర:- కేదార్, బద్రి, గంగోత్రి, యమునోత్రి, హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్, ఆగ్రా, మధుర, బృందావన్, ఢిల్లీ, కురుక్షేత్ర, బ్రహ్మసరోవరం. రైల్లో యాత్ర తేది: 2-5-2018, మనిషి ఒక్కరికి 22999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

వాటర్‌ఫాల్స్- జగదల్‌పూర్ యాత్ర *15/1/18 * 3 రో॥ * 8 క్షే॥ * దంతేశ్వరి * మ్యూజియం *గుప్తేశ్వర్ * బాలాజీమందిర్ * జైపూర్ * రైలులో * భువనేశ్వరి ట్రావెల్స్ విశాఖ- 1 * 98496 56525/ 81215 56525.

13రో॥ నేపాల్ ముక్తినాధ్ యాత్ర:- కాశీ, లుంబిని, జనక్‌పూర్, పోక్రా, పశుపతినాధ్: రైల్లో యాత్ర తేది: 11-3-2018 మనిషి ఒక్కరికి: 19,999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

1 రో॥ పూరి, కోణార్క్ యాత్ర. రైల్లో యాత్ర తేది: 14-01-2018 అన్ని ఖర్చులతో ఒక్కరికి 1499/- Shree Rajesh Travels, VSP. 9347559136, 9963186928.

గుప్తేశ్వర్ *చిత్రకూట్ వాటర్ పాల్స్ యాత్ర * 15/1/18 * 2 రో॥ దంతేశ్వరి (శక్తిపీఠం) * కుతుబ్‌షా కేవ్స్ *తారజ్‌ఘడ్ వాటర్ పల్స్ * బాలాజీ మందిరం * మ్యూజియం * శ్రీభువనేశ్వరి ట్రావెల్స్. ✆ 98496 56525/ 81215 56525.

శ్రీలంక శాంకరీదేవి యాత్ర * 23/1/18 * 8 రో॥ * కొలంబో * ట్రింకోమలి * జాఫ్నా * సీతాదేవి వనవాసం * ఆంజనేయస్వామి * సుబ్రహ్మణ్యంస్వామి * శ్రీ భువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ ✆ 98496 56525/ 81215 56525.

14 రో॥ నేపాల్- ముక్తినాథ్ యాత్ర. ఖాట్మాండ్, ముక్తినాథ్, జనక్‌పూర్, లుంబిని, పోక్రా, మనోకామ్న, కాశీ తే. 27.03.18 Rs @ 15,999/- పసుపతినాథ్ ట్రావెల్స్. ✆ 96767 43487.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకృతి వ్యవసాయంపై పూర్తి అవగాహన పెంచుకోవాలి



జెండా ఊపి బస్సులను పంపిస్తున్న కలెక్టర్

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై గుంటూరులో జరిగే శిక్షణ కార్యక్రమానికి జిల్లా నుంచి బయలుదేరిన రైతుల బస్సులను శనివారం కలెక్టర్ జెండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 8వ తేదీ వరకు జరిగే శిక్షణకు జిల్లా నుంచి 541 మంది రైతులు, సీఆర్‌పీలు, సీఏలు, ఎంపీఈఓలు వెళ్తున్నారని తెలిపారు. పెట్టుబడి లేని పకృతి వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో మెలకువలు నేర్చుకొని మిగిలిన రైతులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లీలావతి, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

అపవాదును దూరం చేయండి

ఎస్సీ కార్పొరేషన్ రుణాల పంపిణీలో ఈడీ రాజు



లబ్ధిదారునికి రుణ మంజూరు పత్రం అందజేస్తున్న రాజు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ నుంచి రుణ సదుపాయం పొందిన వారంతా తిరిగి చెల్లించరన్న అపవాదును లబ్ధిదారులు దూరం చేయాలని ఆ సంస్థ ఈడీ ఎం.రాజు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల, నెల్లిమర్ల, దత్తిరాజేరు మండలాలకు చెందిన 120 మంది లబ్ధిదారులకు రూ.23 లక్షలు విలువైన రుణ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల సహకారంతోనే ఎస్సీ కార్పొరేషన్‌లో అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తుందన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. బ్యాంకులు ఇచ్చిన రుణాలను క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. రుణాల సద్వినియోగంతో కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగేలా ముందుకు సాగాలన్నారు. ఎస్సీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఈడీ రాజు సూచించారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల నుంచి లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్తరాంధ్ర షటిల్ బ్యాడ్మింటిన్ పోటీలు



విజేతగా నిలిచిన ఎస్.కోట బృంద సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న బేబినాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: వీర బొబ్బిలి షటిల్ టోర్నమెంటు బృందం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పురపాలక మైదానంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటిన్ పోటీలు శనివారంతో ముగిశాయి. విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల నుంచి 90 బృందాలు ఈ టోర్నమెంటులో పాల్గొన్నాయి. ఇందులో విన్నర్, రన్నర్లుగా ఎస్‌కోట బృందాలు నిలిచాయి. వారికి బొబ్బిలి యువరాజా బేబినాయన, పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి, ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు జ్ఞాపికలను అందజేసి వారి ప్రతిభను కొనియాడారు. తృతీయ స్థానంలో విశాఖ జిల్లా చోడవరం బృంద సభ్యులు సూరిబాబు, సత్యనారాయణ నిలిచారు. వారికి నగదు బహుమతులను అందజేశారు. బొబ్బిలి గడ్డపై క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడం విశేషమని బేబినాయన అన్నారు. నిర్వాహకులు గౌరి, రఘు, శ్రీను, వాసులతో పాటు పలువురు యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. పురపాలక ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు, పట్టణ తెదేపా అధ్యక్షులు రాంబార్కి శరత్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వల శ్రీనివాసరావు, బ్యాడ్మింటిన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కుసుమ్ బచ్చన్ పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

అక్షరాస్యతపై సర్వే నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుగుణాకరరావు

గజపతినగరం, న్యూస్‌టుడే: ప్రస్తుతం జిల్లాలో సాక్షరభారత్ కార్యక్రమాలు ఏడు దశల్లో జరిగాయని, ఎనిమిదో దశలోకి అడుగు పెడుతున్నందున ప్రస్తుతం గ్రామాల్లో అక్షరాస్యతపై సర్వే నిర్వహించాలని జిల్లా వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు రౌతు సుగుణాకరరావు ఆదేశించారు. శనివారం గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాలకు చెందిన సాక్షరభారత్ సమన్వయకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ జనాభా, అక్షరాస్యత, పురుషుల అక్షరాస్యత, స్త్రీల అక్షరాస్యత వివరాలపై సర్వే నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం అయిదు దశల్లో నిర్వహించిన కార్యక్రమం పూర్తయిందని, మరో రెండేళ్లు పెంచిందన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సాక్షరభారత్ కార్యకర్తలకు సంబంధించి కొనసాగించాలని గాని, తొలగించాలని గాని ఆదేశాలు రాలేదన్నారు. గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న మరుగదొడ్ల నిర్మాణ కార్యక్రమాల్లోను, రానున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలోను సమన్వయకర్తలు పాల్గొని విజయవంతం చేసేందుకు సహకారం అందించాలన్నారు. ప్రస్తుతం ఉన్న కార్యకర్తలకు అయిదు నెలలకు చెందిన వేతనాలను వారి ఖాతాలకు వేస్తున్నట్లు తెలిపారు. మండల సాక్షరభారత్ సమన్వయకర్తలు, గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వాలు విఫలం: సీపీఐ

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నాలుగేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం చీపురుపల్లి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే నెల 27, 28 తేదీల్లో 12వ సీపీఐ జిల్లా మహాసభలను గజపతినగరంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభలను విజయవంతం చేసేందుకు, పార్టీ అనుబంధ సంఘాలతో సమావేశాలు జరుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ఆయన విమర్శించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పెద్దనోట్లు రద్దు పేరుతో కార్పొరేటు సంస్థలకు మేలు చేసిందన్నారు. తాజాగా ఎఫ్ఆర్‌డీఐ పేరుతో కేంద్రం ప్రత్యేక చట్టానికి రూపకల్పన చేస్తోందన్నారు. దీనిపై ప్రజలంతా అప్రమత్తం కావాలన్నారు. గ్రామస్థాయిలో తెదేపా నాయకులు భూ అక్రమణలకు పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 160 మంది అగ్రిగోల్డ్ ఏజెంట్లు మృతి చెందారన్నారు. వీరికి రూ.5 లక్షలు పరిహారం ఇస్తామంటూ ప్రకటించిన ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఇచ్చేందుకు నిబంధనలను అడ్డుగా తెచ్చిందన్నారు. రాబోయే మూడేళ్ల కాలంలో సీపీఐ నాయకత్వంలో ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ అందుకు తగిన పోరాటాలకు కార్యచరణ రూపొందించడానికి జిల్లామహాసభలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో దాలినాయుడు, తాతారావు, ఎల్లంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



మెరిశాడు!

హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!





ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారుచేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఆకు కాదిది జీవి..



మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



అలరించింది!

ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

అందరూ బాధ్యతగా ఉంటేనే ప్రశాంత జాతర

సమీక్షా సమావేశంలో ఆర్డీవో సుదర్శనదొర



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సుదర్శనదొర

శంబర(మక్కువ), న్యూస్‌టుడే: గిరిజన ప్రజలు ఆరాధ్య దైవం శ్రీ శంబర పోలమాంబ జాతర అందరూ బాధ్యతతో జరిపించాలని ఆర్డీవో సుదర్శనదొర అన్నారు. శనివారం శంబర పోలమాంబ వనంగుడి ఆవరణలో అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో అతిపెద్ద యాత్ర అయిన పోలమాంబ జాతరకు అన్నిశాఖ అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి జాతర ముందుకు నడిపించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈసందర్భంగా ఆయా శాఖలు ఏర్పాటు చేస్తున్న వసతులు, ఏర్పాట్లపై ఆయన అడిగి తెలుసుకున్నారు. జాతరలో సుమారు 900 మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని సాలూరు సీఐ సంజీవరావు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీసీ కెమేరాలు, డ్రోన్స్ ఏర్పాటు ఉంటుందని అన్నారు. గతంలో జరిగిన అవాంఛనీయ సంఘటలను దృష్టిలో పెట్టుకుని పలు సూచనలు చేశారు. మూడు రోజుల పాటు పార్వతీపురం, సాలూరు, శ్రీకాకుళం, విజయనగరం ఆర్టీసీ డిపోల నుంచి సుమారు 200 బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్లు తెలిపారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఉచిత ప్రసాదం, పాలు, మజ్జిగ, మంచినీళ్ల క్యూలైన్ల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో కె.వి.రమణ తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఇప్పటికే నాటుసారా తయారీ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో గ్రామ పెద్దల అనుమతులతో బెల్ట్ దుకాణాలు నిర్వహించేవారు. ఈఏడాది బెల్ట్ దుకాణాలు ఏరాటు లేకుండా చూడాలని, జాతర రోజు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని గ్రామ పెద్దలు కోరారు. దీనికి స్పందించిన ఆర్డీవో ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ విక్టోరియారాణికి తెలిపారు. వైద్య, అగ్నిమాపక, విద్యుత్తు, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, ర.భ. శాఖల అధికారులు కూడా ఆయా ఏర్పాట్లపై వివరించారు.

● **పంచాయతీ ఆదాయం చాలడం లేదు:** గతంలో పంచాయతీ ఆధ్వర్యంలో వాహనాల నిలుపుకొనేందుకు ఛార్జీలు వసూలు జరిగేది. గత ఏడాది ఐటీడీఏ పీవో పార్కింగ్ వసూలు చేయకూడదని నిర్ణయించడంతో పంచాయతీకి ఆర్థిక ఇబ్బందులు ఎదురౌతున్నాయని సర్పంచి బి.త్రినాథ, ఈవోపీఆర్‌డీ కె.సూర్యనారాయణ, పలువురు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. వివిధ పురపాలికల నుంచి వచ్చిన పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది, అధికారులకు భోజనం కూడా ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు. గత ఏడాది సర్పంచిపై భారం పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భోజనాలు, ఇతర ఖర్చుల కోసం కొంతమేర డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ చాలడం లేదని అన్నారు. దీనికి స్పందించిన ఆర్డీవో సమస్యను తర్వాత మాట్లాడి పరిష్కరించుకోవాలని అన్నారు. పార్కింగ్ ఛార్జీల వసూలుపై ఉన్నతాధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.



రోడ్డుపై పడేసిన టమోటాలను తింటున్న పశువులు

రహదారిపై టమోటాలు, రంగులు పారబోసిన నిరసన

● ట్రాఫిక్ పోలీసుల తీరుపై చిరు వ్యాపారుల ఆగ్రహం
● రాకపోకలకు అంతరాయం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం ట్రాఫిక్ పోలీసుల తీరు సమంజసంగా లేదంటూ గంటస్తంభం దగ్గర కొంతమంది చిరు వ్యాపారులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రంగులు, టమోటాలు రోడ్డుపై పారబోసి ఎస్ఐ సాగర్‌బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒక వైపు పండగ వాతావరణం, అని చూడకుండా ఇబ్బందులకు గురి చేయడం తగదంటూ మండిపడ్డారు. అదే పనిగా వచ్చి సామాన్లు తన్నడం, విసిరేయడం, ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. కొంతమంది మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. నూతన సంవత్సరం నేపథ్యంలో మార్కెట్ రద్దీ ఉండడం. . రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో ఈ పరిస్థితుల్లో పోలీసులు, చిరువ్యాపారులకు మధ్య వివాదం చోటు చేసుకుంది. రాకపోకలు నిలిచిపోయాయి. పలువురు పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగి చిరు వ్యాపారులతో చర్చలు జరిపారు. పెద్ద చెరువు రహదారిలో పెట్టుకోవడానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని కొంత మంది వారికి నచ్చజెప్పగా, అక్కడికి వచ్చే వినియోగదారుల వాహనాలను రోడ్డు మీదే నిలుపుతారని, అక్కడా ఇదే సమస్య వస్తుందని తెలిపారు. దీనిపై త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని నచ్చజెప్పడంతో అంతా సానుకూలంగా స్పందించి వెనుదిరిగారు.

ఆస్తి లక్ష కోట్లు ...కాపలా ఏడుగురు

(మొదటిపేజీ తరువాయి) నియామకాలు లేకపోవడం, సిబ్బంది కొరత వెరసి జిల్లాలో దేవాదాయశాఖ ఆస్తుల రక్షణ తలకు మించిన భారమై కూర్చుంది. జిల్లాలో దేవాదాయశాఖ పరిధిలోని 5,000 ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైనట్లుగా ఇప్పటికే గుర్తించారు. ఈవోలు ఒకచోట ఆక్రమణని గుర్తించి వారికి నోటీసులిచ్చి సంబంధిత పత్రాలన్నీ సమకూర్చుకుని కోర్టుకు చేరేసరికి ఈలోగా మరో అయిదారుచోట్ల ఆక్రమణలు జరిగిపోతున్నాయి. ప్రధానంగా పట్టణాల్లో భూములైతే ఎకరం రూ.15 కోట్లకు సైతం బేరం పెట్టేసి, దేవాదాయశాఖ అధికారులు ఆపేస్తే నకిలీ పత్రాలతో తమవేనంటూ కోర్టుకెక్కిన ప్రబుద్ధులు సైతం ఉన్నారు. కార్యనిర్వహణాధికారులకు నెలకు పది రోజుల పాటు కోర్టు కేసుల నిమిత్తం తిరగడమే సరిపోతుంది. ప్రస్తుతం ట్రిబ్యునల్, జిల్లాకోర్టు, హైకోర్టుల్లో 165 కేసులు నడుస్తున్నాయి. వాస్తవంగా మరిన్ని ఆక్రమణలు గుర్తించి, వాటిపైనా కేసులు వేస్తే ఆ సంఖ్య మరో మూడునాలుగింతలైనా పెరుగుతుంది.

పర్యవేక్షణ లేక...

జిల్లాలో వార్షికంగా దర్శన టిక్కెట్లు, భూమి శిస్తులు, హుండీలు, స్థలాల అద్దెల రూపేణా రూ.25,000 ఆదాయం వచ్చే, రెండెకరాలకు పైబడి భూములున్న ఆలయాలుగా 571 మాత్రమే గుర్తించారు. వాస్తవానికి జిల్లాలో మరో 2,000 ఆలయాలున్నా వాటిలోను వార్షికాదాయం ఎక్కువ వచ్చేవి వందల్లో ఉన్నా గుర్తించేవారు కరవైపోయారు. పైగా ఇప్పటికే సిబ్బంది లేక దేవాదాయశాఖ పరిధిలో ఉన్న 571 ఆలయాల్లో కేవలం 122 మాత్రమే కార్యనిర్వాహణాధికారులకు అప్పగించి మిగతావన్నీ స్థానికంగా ఆలయ ట్రస్టీలకు, అర్చకులకు అప్పగించేశారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కొత్తగా ఆలయాల్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకొస్తే ఎవరు పర్యవేక్షిస్తారన్న ఉద్దేశంతో ఎవరూ ఆ సాహసం చేయడం లేదు.

దేవుడి భూములకే దిక్కులేదు

● విజయనగరం పట్టణం కొత్తఅగ్రహారంలో అమ్మగారి వెంకటేశ్వర స్వామి ఆలయానికి 135 ఎకరాల భూముంది. దాంట్లో 105 ఎకరాలకు పైగానే ఆక్రమణకు గురైంది.

● కుమిలి మహాకాళి గణపతి ద్వాదశ దేవాలయానికి సంబంధించి విజయనగరం పట్టణంలో 35 ఎకరాలుంటే 25 ఎకరాలు పరాధీనమైపోయింది.

● విజయనగరం రింగురోడ్డులో అశోక్‌నగర్ వద్ద శివరామదీక్షితులు ఆశ్రమానికి ఉన్న 7.79 ఎకరాల భూమిలో ఇప్పటికే నాలుగుసార్లు ఆక్రమణలు తొలగించారు. అయినా మళ్లీ ఎవరొకరు దిగబడుతున్నారు.

● విజయనగరం సంతపేట జగన్నాథస్వామికి పట్టణ సర్వే నెంబరు 681లో ఖజానా జ్యూయలర్స్ ఎదురుగా 2.5 ఎకరాల భూముంది. గతంలో అక్కడ పూల తోట ఉండేది. అక్కడ పూలు దేవుడికి ఇవ్వడానికంటూ 1.09 ఎకరాల భూమిని ఇద్దరికి లీజు పట్టా ఇస్తే దాన్నే యధార్థ పట్టాగా నమ్మించి మున్సిపల్ రికార్డుల్ని మార్చేసి భవనాలు కట్టేశారు. అక్కడ స్థలాన్ని ఆక్రమించిన ఏడుగురిలో ఒకరిని ఖాళీ చేయించగా మరో ఆరుగురిపై కోర్టులో కేసు నడుస్తుంది.

ఆక్రమించినంత మాత్రాన వారిదైపోదు



ఇప్పటికే 22-ఎ 1(సి) కింద దేవాదాయశాఖ భూములన్నీ నిషేధిత జాబితాలో చేర్పించాం. అవేమీ రిజిస్ట్రేషన్లు కావు. ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తయినవీ స్వాధీనం చేసుకుంటాం. మా దృష్టికి వచ్చినవన్నీ వరుసగా దావాలు వేస్తున్నాం. జిల్లాలో 14 మంది ఈవోలు ఉండాల్సి ఉండగా ఏడుగురే ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దేవాదాయ చట్ట ప్రకారం ఒకసారి దేవాదాయశాఖ భూమిగా నమోదైన తరువాత దాన్ని ఆక్రమించి ఎవరెన్ని తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసినా ఆ భూమి వారిదైపోదు.

-- ఎస్.వి.ఎ.వి.ఎస్.ప్రసాద్, సహాయ కమిషనర్, జిల్లా దేవాదాయశాఖ

మళ్లీ మొదటికొచ్చిన లోడింగ్ వివాదం

(మొదటిపేజీ తరువాయి) అనుకూలమో పరిశీలించేందుకు ఒక కమిటీని కలక్టర్ ఏర్పాటు చేశారు. ఆర్డీవో, కార్మిక శాఖ ఉప కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీలో యాజమాన్యం, కార్మిక వర్గాల నుంచి చెరొకరిని సభ్యులుగా నియమించారు. ఈ నెల 27న ఆర్డీవో వెంకట మురళి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఫేకర్ పరిశ్రమను సందర్శించారు. లోడింగ్ పని విధానాన్ని పరిశీలించేందుకు ఈనెల 30న కమిటీ ఫేకర్ వస్తుందని ఆర్డీవో తెలిపారు .దీని ప్రకారం శనివారం కమిటీ వచ్చింది. శాఖా పరమైన పనుల కారణంగా ఆర్డీవోకు బదులుగా గరివిడి ఆర్ఐ శివకుమార్, కార్మిక శాఖ నుంచి సహాయ లేబర్ కమిషనరు ఎస్.ప్రసాద్, చీపురుపల్లి లేబర్ అధికారి మూర్తి హాజరయ్యారు. వీరితో పాటు తెదేపా నేతలు పైల బలరాం, అడప సూర్యనారాయణలు కార్మికులకు మద్దతుగా పాల్గొన్నారు. లోడింగు కార్మికుల పని విధానాన్ని అంచనా వేయడానికి కమిటీ సిద్ధమైనా.. యాజమాన్య ప్రతినిధుల నుంచి సహకారం కొరవడింది. లోడింగ్ కార్మికులు శనివారం ఉదయం నుంచి పనులు నిలిపివేయడంతో ట్రాక్టర్లు సమకూర్చలేదని, పనులే చేయనపుడు పరిశీలన ఎలా చేస్తారని ఫేకర్ అధికారులు అంగీకరించలేదు. కార్మికులు పనులు నిలిపేసిన అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. లోడింగ్ సమస్యపై వివాదం కోర్టులో ఉన్నందున కమిటీ పరిశీలన ఏమేరకు సమంజసమని ఫేకర్ అధికారులు వాదనకు దిగారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫేకర్‌లో కమిటీ సభ్యులు వేచి ఉన్నారు. పరిశీలనకు యాజమాన్యం సహకరించని విషయాన్ని ఆర్డీవోకు తెలియజేశారు. పరిశ్రమ నుంచి కమిటీ వెనుతిరిగింది. దీంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.



పనిపై అధ్యయనం చేసేందుకు వచ్చిన కమిటీ సభ్యులతో లోడింగ్ కార్మికులు

పెళ్లి చేసుకుంటానని మోసం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకుంటానని యువతితో శారీరక సంబంధం పెట్టుకుని తర్వాత మోసం చేసిన విషయంపై గుంటూరు జిల్లా తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసులు శనివారం తెలిపిన సమాచారం మేరకు విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాంతానికి చెందిన కొన్ని కుటుంబాలు పనుల నిమిత్తం తెనాలి వచ్చి స్థానిక బీసీ కాలనీలో నివాసం ఉంటున్నాయి. వారిలో ఒక యువతిని, అదే ప్రాంతానికి చెందిన యువకుడు వేణు మోసం చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు అత్యాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డెంగీ లక్షణాలతో వివాహిత మృతి..?

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండల కేంద్రంలో రామమందిరం సమీపంలో తెర్లి శారద (32) అనే వివాహిత డెంగీ లక్షణాలతో శనివారం సాయంత్రం మృతి చెందినట్లు భర్త శంకరరావు తెలిపారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం.. రెండు రోజుల నుంచి తీవ్రంగా జ్వరం రావడంతో శారదను పార్వతీపురంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యాధికారులు ప్రథమ చికిత్స నిర్వహించారు. అయినా నయం కాకపోవడంతో శుక్రవారం విజయనగరంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు డెంగీ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. విశాఖ వెళ్లాలని వైద్యులు పేర్కొనడంతో శనివారం తీసుకెళుతుండగా మార్గ మధ్యలో ప్రాణాలు వదిలింది. మృతిరాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లి సంరక్షణలో పిల్లలు ఉండాల్సిన సమయంలో ఆమె తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడాంతో కుటుంబ సభ్యుల రోదన అందరనీ కలిచివేసింది. ఇక తల్లి రాదని తెలిసిన పిల్లలు రోదన అందరనీ కంటి తడి పెట్టిస్తోంది.

నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు

(మొదటిపేజీ తరువాయి) మమేకమై జన్మభూమిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. **పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరు:** జన్మభూమిలో ఒక్కో నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు కొత్తగా మంజూరయ్యాయని మంత్రి వెల్లడించారు. జిల్లాకు దాదాపు కొత్తగా ఐదు వేల రేషన్‌కార్డులు మంజూరు చేశారని తెలిపారు. దీంతో పాటు ఒక్కో నోడల్ అధికారి తన విచక్షణ మేరకు అర్హులైన వారికి 100 వరకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు.

గ్రామసభల్లో ఉపాధి చెల్లింపులు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చెల్లించాల్సిన బకాయిలను జన్మభూమి గ్రామసభల్లో అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని డ్వామా అధికారులకు మంత్రి ఆదేశించారు. దీనిపై గజపతినగరం శాసనసభ్యులు డాక్టర్ కె.ఎ.నాయుడు మాట్లాడుతూ కార్పొరేషన్ బ్యాంకు ద్వారా ఉపాధి చెల్లింపుల విషయమై సమస్య ఉందని, దీనిని పరిష్కరించాలని కోరారు. జిల్లాకు రూ.22 కోట్ల ఉపాధి నిధులు అందాల్సి ఉందని, వచ్చిన వెంటనే గ్రామసభల్లో చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తామని పీడీ రాజగోపాల్ వివరించారు. చంద్రన్న బీమాలో రూ.10.19 కోట్ల ఉపకార వేతనాల మొత్తాలను 84,900 మంది పాఠశాల విద్యార్థులకు అందించనున్నట్లు డీఆర్‌డీఏ పథక సంచాలకులు సుబ్బారావు చెప్పారు. వెలుగు సంస్థ ద్వారా రూ.436 కోట్ల విలువైన పలు ప్రభుత్వ పథకాలను ఈ జన్మభూమిలో వివిధ వర్గాల వారికి అందించనున్నట్లు వివరించారు. పంచాయతీల్లో వీధిదీపాల పరిస్థితిపై నివేదికలు తెప్పించాలని శాసనసభ్యులు కె.ఎ.నాయుడు కోరారు. కొత్తగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాల్లో ఎల్ఈడీ దీపాలు అమర్చాలని అధికారులకు మంత్రి సూచించారు. గ్రామాల్లో రేషన్ పంపిణీకి సంబంధించి బయోమెట్రిక్ నమోదులో సమస్యలు ఏర్పడిన సందర్భాల్లో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, పింఛన్ల పంపిణీ అధికారులకు ఆధీకృతం చేసే అధికారాలు ఇవ్వనున్నట్లు కలెక్టర్ వివేక్‌యాదవ్ చెప్పారు. సమావేశంలో జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, శాసనసభ్యులు పతివాడ నారాయణస్వామినాయుడు, అదనపు సంయుక్త కలెక్టర్ కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



అవకాశం ఇచ్చారు.. అవగాహన మరిచారు

జిల్లాలోని ఐదు చోట్ల ఇదే తీరు

- పురపాలికల్లో పేరుకుపోతున్న ఆస్తి పన్ను బకాయిలు
- వడ్డీపై ప్రజలకు సమాచారం ఇవ్వని సిబ్బంది
- నేటితో రెండో అర్ధ సంవత్సర పన్ను వడ్డీ లేకుండా చెల్లించే సదుపాయం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పురపాలక సంఘాల్లో ఆస్తి పన్ను బకాయిలు ఏటేటా పేరుకుపోతున్నాయి. నాలుగు పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో ఏడాది చివర్లో తప్పిస్తే మధ్యలో వసూళ్లను పట్టించుకోవడం లేదు. రెవెన్యూ విభాగాలు పన్నులు వేయడంపై చూపిస్తున్న శ్రద్ధ వసూళ్లపై పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి ప్రధాన ఆదాయ వనరు ఆస్తి పన్నే. బకాయిల కారణంగా ఆ ప్రభావం అభివృద్ధిపై కూడా పడుతోంది. అసెస్‌మెంట్ దారులకు డిమాండ్ నోటీసులు కూడా సక్రమంగా పంపిణీ చేస్తున్న దాఖలాలు లేవు. సాధారణంగా బిల్లు కలెక్టర్ల ద్వారా డిమాండ్ నోటీసుల పంపిణీ జరిగాలి. వాటిని అసెస్‌మెంట్ దారులకు ఇచ్చిన తర్వాత దాని రశీదు రెండో ప్రతి బిల్లు కలెక్టర్ల వద్ద ఉంచుకోవాలి. సదరు అసెస్‌మెంట్‌దారుడు ఆస్తి పన్ను సక్రమంగా చెల్లించకుంటే కోర్టులో వేసేందుకు వీలుగా ఉంటుంది. ఏటా ఆస్తి పన్నును ఆరు నెలలకు ఒక పర్యాయం చొప్పున రెండు దఫాలుగా వసూలు చేస్తున్నారు. ఇదివరకు అర్ధ సంవత్సర డిమాండ్ నోటీసులు బిల్లు కలెక్టర్లు పంపినీ చేశారు. రెండేళ్ల నుంచి దీన్ని ఏడాదికి ఒక పర్యాయం నాలుగు పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు ఒకే సారి జారీ చేస్తున్నారు. వీటి సక్రమంగా జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల విశాఖలో రాష్ట్ర ఆస్తిపన్ను బోర్డు సభ్యురాలు పి.ఆశాజ్యోతి ఉత్తరాంధ్ర జిల్లాల పురపాలక సంఘాలకు సమీక్ష చేసినప్పుడు డిసెంబరు నెలాఖరు వరకు ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాలను విధించారు. జిల్లా కేంద్రం విజయనగరం పురపాలక సంఘానికి రూ.16 కోట్లు ఇచ్చారు. ఈ లక్ష్యాలను చేరుకునే పరిస్థితి కనిపించడం లేదు.

వివరాలు ఇలా...

పురపాలిక పేరు	డిమాండ్	వసూలు	బకాయి (రూ.కోట్లలో)	అసెస్‌మెంట్లు
విజయనగరం	61.35	11.39	49.97	52,415
బొబ్బిలి	3.82	1.11	2.72	11,203
పార్వతీపురం	5.43	1.68	3.75	12,404
సాలూరు	2.67	0.94	1.73	12,122
నెల్లిమర్ల నగర పంచాయతీ	2.81	0.42	2.40	5,703

ఇలాగైతే వడ్డీ పడుతోంది..

ఏటా ఆస్తిపన్ను తొలి అర్ధ సంవత్సరానికి సంబంధించినది ఏప్రిల్‌లో నుంచి జూన్ వరకు అంటే 90 రోజుల గడువు వరకు వడ్డీ లేకుండా చెల్లించొచ్చు. జులై నెల వస్తే నూటికి రూ.2 చొప్పున వడ్డీ పడుతోంది. రెండో అర్ధ సంవత్సరానికి సంబంధించి అక్టోబరు నుంచి డిసెంబరు నెలాఖరు వరకు వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. జనవరి ఒకటి నుంచి ఆ అర్ధ సంవత్సరానికి సంబంధించి అసలు వడ్డీతో కలుపుకొని చెల్లించాల్సి ఉంటుంది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎటువంటి ప్రచారం కనిపించడం లేదు. దీంతో పురపాలక సంఘానికి సకాలంలో పన్నులు వసూలు కాక.. అసెస్‌మెంట్‌దారులకు తెలియక ఇద్దరు నష్టపోతున్నారు. మొండి బకాయిదారుల జోలికి అధికారులు వెళ్లడం లేదు. వీరి విషయంలో అధికారుల నిర్లక్ష్యం, అటు రాజకీయ ఒత్తిళ్ల వల్ల పన్నులు చెల్లించకుండానే కాలం గడిపేస్తున్నారు. కోర్టు వివాదాలు, డబుల్ అసెస్‌మెంట్లు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి పన్నులు సకాలంలో పురపాలక సంఘాలకు వసూలు కావడం లేదు.

నేడే ఆఖరు...

జిల్లాలోని పురపాలక సంఘాల్లో 2017-18 ఆర్థిక ఏడాది ఆస్తి పన్ను రెండో అర్ధ సంవత్సరానికి సంబంధించి వడ్డీ లేకుండా డిసెంబరు 31వరకు చెల్లించవచ్చు. విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, నెల్లిమర్ల నగర పంచాయితీల్లో ఆస్తిపన్ను వసూళ్లకు చర్యలు తీసుకున్నాం. సిబ్బందికి లక్ష్యాలు విధించాం.

- రమేష్, పురపాలక ప్రాంతీయ సంచాలకులు

సమాజానికి మేలు చేసే శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి తెలిపారు. శనివారం విజయనగరంలోని సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అబ్దుల్ కలాం, ఎడిసన్, గ్రహంబెల్ వంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటి మూడు స్థానాల్లో నిలబెట్టాలన్నారు. అంకితభావంతో పనిచేసే మంచి ఉపాధ్యాయులున్న జిల్లాలో వారంతా తలుచుకుంటే పెద్ద కష్టంకాదన్నారు.



విద్యార్థులతో కలిసి జ్యోతి వెలిగిస్తున్న జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి, ఎమ్మెల్సీ గాదె, ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు తదితరులు

రాబోయే తరాలకు ఆదర్శం కావాలి

రాబోయే తరాలకు బాల శాస్త్రవేత్తలు ఆదర్శం కావాలని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు కోరారు. బాలల ఆలోచనలు సామాజిక దృక్పథం కలిగిఉండాలన్నారు. ఇష్టపడే రంగంలో ఉన్నతమైన వ్యక్తులుగా ఎదిగి దేశాన్ని ముందుకు నడిపించాలన్నారు. గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బట్టీ చదువులకు స్వస్తి చెప్పాలని తెలిపారు. సమావేశం అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి జి.నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అదనపు సంయుక్త కలెక్టర్ కె.వెంకటరావు, సర్వశిక్ష అభియాన్ పీఓ ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు, పురపాలక అధ్యక్షులు ప్రసాదుల రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యులు కొరుపోలు రమేష్‌కుమార్, బండారు బాలాజీ పాల్గొన్నారు. ప్రదర్శనలకు 165 పాఠశాలల నుంచి 230 విద్యార్థులు పాల్గొన్నారు.

18 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలు జనవరి 3,4,5 తేదీల్లో నెల్లూరులో జరగనున్నాయి. జిల్లా స్థాయి ప్రదర్శన ద్వారా 12 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరితో పాటు ఇంకో ఆరు మంది ఉపాధ్యాయుల ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికచేసినట్లు అధికారులు వెల్లడించారు

శాశ్వతంగా అల్లుకున్న అపకీర్తి

- పెద్ద తలకాయలు తప్పుకున్నాయి.. • పాపం వెంటాడిన ఫలితమే..

పార్వతీపురం, న్యూస్‌టుడే : పార్వతీపురం ఐటీడీఏలో శాశ్వత కూరగాయల పందిర్లుకు శాశ్వతంగా అపకీర్తి అల్లుకుంది. ఈపందిర్లు ఏర్పాటులో అవకతవకలు చోటుచేసుకున్నాయని, లక్షలాది రూపాయలు కైంకర్యం చేశారని పత్రికలో గొంతు చించుకున్నా అధికారయంత్రాంగం గతంలో మిన్నకుండిపోయింది. పాపిష్టిచేతలు ఇప్పుడిప్పుడు ఫలితాన్ని చూపుతున్నాయి. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో అనిశా దాడుల్లో ఉపకార్యనిర్వహక ఇంజనీరు కృష్ణకుమార్ చిక్కడానికి పార్వతీపురంలో అవినీతితో అంటకాగిన ఫలితంగానే ఇబ్బందుల్లో చిక్కుకున్నారని చెప్పక తప్పదు. గతంలో ఒక ఇంజనీరింగు అధికారి పార్వతీపురంలో పనిచేసిన కాలంలో డివిజను కార్యాలయంలో పూర్తిగా అప్రతిష్టపాలయ్యింది. పార్వతీపురం కేంద్రంలో పనిచేస్తున్న ఉపకార్యనిర్వహక ఇంజనీరుకు పాలనప్రాంతం నిడివి చాలదని చెప్పి పి.కోనవలస సబ్‌డివిజనులోని సాలూరు, మక్కువ మండలాలు తీసుకువచ్చి పార్వతీపురం డీఈఈగా అప్పట్లో పనిచేసిన కృష్ణకుమార్‌కు అప్పగించారు. సాలూరు ప్రాంతంలో గ్రామీణ నీటిసరఫరా విభాగం నుంచి డిప్యూటేషనుపై వచ్చిన ఒక సహాయ ఇంజనీరును చెప్పుచేతల్లో పెట్టుకొని ఈప్రాంతంలో ఆడింది ఆటగా, పాడింది పాటగా చేసుకున్నారు. తమకు సంబంధంలేని పనుల్లో కూడా ఇంజనీరింగు విభాగం తలదూర్చి, నాలుగురాళ్లు వెనుకేసుకొనేలా మంత్రాంగం రచించిన ఉన్నతాధికారి ఉచ్చులో కింది స్థాయి ఉద్యోగులు చిక్కుకున్నారు. శాశ్వతపందిర్లులో జరిగిన అవకతవకలపై విజిలెన్సు అధికారులు ఒకటికి రెండు సార్లు తనిఖీకి వచ్చినా, అప్పటికి చర్యలులేవీ తీసుకోకుండా జాగ్రత్త పడడంతో వీరంతా సఫలీకృతులయ్యారు. అయితే.. పాపం ఎప్పటికైనా పండక తప్పదన్నట్లుగా ముందు వంతు కృష్ణకుమార్‌కు వచ్చింది. విజిలెన్సు దర్యాప్తును సజావుగా సాగనిచ్చినట్లయితే.. పెద్దతలకాయలు కూడా తెరమీదకు వచ్చే వీలుంది. అప్పట్లో పథకనిర్వహణాధికారులు పట్టీపట్టనట్లు అవినీతి ఆరోపణలపై మిన్నకుండిపోవడం కూడా ఇంజనీరింగు అధికారులకు అప్పట్లో వరంగా మారింది. శాశ్వతపందిర్లు, పచ్చుఅరటితోటలు పెంపకం, స్వీట్‌కార్న్ వంటి పథకాలు అమలుచేసి ఉద్యానవన, వ్యవసాయశాఖ అధికారులు గిరిజనాభివృద్ధికి కేటాయించిన కోట్లాది రూపాయలు అక్రమంగా వెనుకేసుకు పోయారు. తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకొనేందుకు వెనుకాడడంతో అవినీతి ఊడలు పెరిగిపోయాయి. ఇప్పుడు అవే.. అనిశా కాళ్లకు తగిలి.. కాకపుట్టిస్తున్నాయి. అనిశా దాడులలో భారీ ఆస్తులతో చిక్కిన కృష్ణకుమార్‌తో పాటుగా విజిలెన్సు అభియోగాలు ఎదుర్కొన్న ఇంజనీరింగు అధికారులు ఇప్పుడు ఏస్థాయిలో ఉన్నా వారిపై దర్యాప్తు తిరగదోడితే.. అవినీతి పుట్టక పట్టుతెలిసిన వారు పట్టుపడే అవకాశం ఉంటుంది.



పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఏర్పాటుచేసిన శాశ్వతపందిర్లు

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ఆరుగురికి చోటు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 5 వరకు హైదరబాద్‌లో జరగనున్న జాతీయ స్థాయి సీనియర్ మహిళా, పురుషుల కబడ్డీ పోటీలకు విజయనగరం నుంచి ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. పురుషుల విభాగంలో ఇద్దరు, స్త్రీల విభాగంలో నలుగురికి రాష్ట్ర జట్టులో అవకాశం దక్కింది. ఎంపికైన శాంతికుమారి, వెంకటలక్ష్మి, రామలక్ష్మి, మంగమ్మ, చైతన్య, శశికుమార్‌లను జిల్లా కబడ్డీ సంఘం ఛైర్మన్ రంగారావు దొర, అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రసాద్, పోస్టల్ శ్రీనివాసరావు అభినందించారు.





జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ క్రికెట్టు జట్టు ఎంపిక

దెందులూరు, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశ అంతర విశ్వ విద్యాలయాల పోటీలకు డాక్టరు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం పురుషుల క్రికెట్టు జట్టు ఎంపిక ఏలూరులోని ఆశ్రం వైద్య విద్య కళాశాలలో శనివారం నిర్వహించారు. రెండు రోజులు పాటు జరిగిన ఎంపికలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన పలు వైద్య విద్య కళాశాలలు, దంత వైద్య కళాశాలలు నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కమిటీ పర్యవేక్షణలో జట్టు ఎంపికను పూర్తి చేశారు. ❖ ఆర్.గౌతమ్, ఎస్‌వీఎస్ సందిప్, జి.హర్ష (ఎన్ఆర్ఐ వైద్య విద్య కళాశాల, గుంటూరు), కె.వెంకట సాయిరామ్, కె.ఆకాష్ (సిద్ధార్థ వైద్య విద్య కళాశాల, విజయవాడ), ఆర్. హరిచరణ్, కె.గోపీనాధ్ (కాటూరి వైద్య విద్య కళాశాల, కాటూరు), ఎం.మహేష్, సీహెచ్. పాండురంగారెడ్డి (ఆశ్రం వైద్య విద్య కళాశాల, ఏలూరు), ఎల్.గోకుల్ సాయి బాలాజీ, కె. అశ్విత్ (జీఎస్ఎల్ వైద్య విద్య కళాశాల, రాజమహేంద్రవరం), పి.రోహిత్ (రంగరాయ వైద్య విద్య కళాశాల, కాకినాడ), జెఐ ప్రిజెన్ (కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల, అనంతపురం), జి.సంతోష్‌కుమార్ (కోనసీమ వైద్య విద్య కళాశాల, అమలాపురం), ఎస్‌వీఎస్ షణ్ముఖ (ఆంధ్ర విశ్వ విద్యాలయం వైద్య విద్య కళాశాల, విశాఖపట్టణం), జీఎస్‌వీఎన్ సోమిక్ చౌదరి (మహరాజ వైద్య విద్య కళాశాల, విజయనగరం)లు ఎంపికయ్యారు.

స్టాండ్‌బైగా: జి.అమర్‌నాధ్ (నారాయణ, దంతవైద్య విద్య కళాశాల, నెల్లూరు), సాయి ప్రకాష్ (సిబార్ దంతవైద్య విద్య కళాశాల, గుంటూరు), పి.సచిన్ (జీఎస్ఎల్ వైద్య విద్య కళాశాల, రాజమహేంద్రవరం), ఎన్‌వీఎస్ అఖిల్ తేజ (ఆశ్రం వైద్య విద్య కళాశాల, ఏలూరు), ఎన్.కిషోర్ (రంగరాయ వైద్య విద్య కళాశాల కాకినాడ)లు ఎంపికయ్యారు.

బొబ్బిలి

కూరగాయల ధరలు

బొబ్బిలి కూరగాయల మార్కెట్‌లో శనివారం సాయంత్రానికి ధరలిలా ఉన్నాయి. (కిలో రూ.లలో) వంగ(తెల్లవి): 30, వంగ(నల్లవి): 35, బెండ: 40, బీర: 40, చిక్కుడు(పొడవు): 40, దొండ: 40, ఉల్లి(పెద్దవి): 45, బీట్‌రూట్: 80, క్యారెట్: 80, క్యాబేజీ: 30, టమాటా: 15.

- బొబ్బిలి, న్యూస్‌టుడే

ఉత్సాహం మితిమీరితే చర్యలు: ఎస్.ఐ.

తెర్లాం, న్యూస్‌టుడే: పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే కార్యక్రమంలో ఉత్సాహం మితిమీరకుండా యువకులు, విద్యార్థులు చూసుకోవాలని, ఉత్సాహం మితి మీరితే చర్యలు తప్పవని ఎస్ఐ పి.చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ విషయంలో గ్రామ, మండల పెద్దలు సహకరించాలని కోరారు. శనివారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. 31వ తేదీ ఉదయం నుంచి జనవరి 1వ తేదీ ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడపడం, ఆరుబయట మద్యం సేవించడం తగదని చెప్పారు. వాహనాల తనిఖీ, పోలీసుల గస్తీ ఉంటుందని నిబంధనలు పాటించాలని తెలిపారు.

ముద్ర రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

తెర్లాం, న్యూస్‌టుడే: వ్యాపారులను ప్రోత్సహించేందుకు ముద్ర రుణాలను మంజూరు చేస్తున్నామని వీటిని సద్విని యోగం చేసుకోవాలని స్థానిక స్టేట్‌బ్యాంకు బ్రాంచి ప్రబంధకులు సోమశేఖర్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కళ్యాణ మండపంలోవ్యాపారులతోసమావేశం నిర్వహించారు. ముద్ర రుణాలు తీసుకున్న వ్యాపారులు, లబ్ధిదారులు సకాలంలో సజావుగా చెల్లింపులు చేయాలన్నారు. అలా చేయడం వల్ల కొత్తవారికి రుణాలిస్తూ అటు వ్యాపారాభివృద్ధికి, బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు క్షేత్రస్థాయి అధికారులు శశాంకశేఖర్, సుధీర్, ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసరావు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

ఆటో చోదకుడి అరెస్ట్

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురంలో ఆర్టీసీ, ఆటో చోదకుల మధ్య జరిగిన గొడవలో ఆటో చోదకుడు త్రినాథ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ డీడీ నాయుడు తెలిపారు. రామభద్రపురం వద్ద శుక్రవారం జరిగిన గొడవలో విశాఖపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన చోదకుడు ముసినాయుడు తనను ఆటో చోదకుడు కొట్టాడని ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి త్రినాథ్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

పనుల్లో జాప్యాన్ని నివారించండి

● సముదాయాల్లో బినామీలను తొలగించేందుకు నిర్ణయం ● పురపాలక సాధారణ సమావేశం



సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న అచ్యుతవల్లి



పనుల అలసత్వంపై అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పలు అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు ఆమోదం తెలుపుతున్నా సకాలంలో జరగడంలేదు. చేసిన పనులకు నిర్దేశిత సమయంలో బిల్లులు ఇవ్వడం లేదని గుత్తేదార్లు నిందలు వేస్తున్నారు. నిధులుండీ ఎందుకు బిల్లులు చెల్లించడం లేదో చెప్పాలని పలువురు కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించారు. పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి అధ్యక్షతన పురపాలక కౌన్సిల్ సమావేశం శనివారం కార్యాలయంలో జరిగింది. పలువురు కౌన్సిలర్లు చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీనివల్ల అనుకున్న పనులు పూర్తికాక కొత్త రకమైన చిక్కులు వచ్చి పడుతున్నాయని సభ్యులు రాంబార్కి శరత్, చెలికాని మురళీకృష్ణ అన్నారు. బిల్లులు సకాలంలో ఖజానా శాఖకు పంపుతున్నా ఆంక్షలు ఉండడంతో బిల్లులు చెల్లించడం లేదని, ఇది పురపాలక అధికారుల తప్పిదం కాదని కమిషనర్ శంకరరావు, డీఈ మహేష్‌లు అన్నారు. ఇటీవల తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, ప్రధాన రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున కుళాయిల నుంచి తాగునీరు రావడం లేదని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. పనులు జరుగుతున్నందున సబ్‌లైన్లు పాడయ్యాయని, ఈ పనులు వేగవంతం చేసి నీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని డీఈ బదులిచ్చారు. శివారు ప్రాంతాలకు కూడా నీరు రావడం లేదని కొంతమంది కౌన్సిలర్లు ప్రస్తావించడంతో ఆయా సమస్యలను కూడా పరిష్కరించాలని అచ్యుతవల్లి సూచించారు. కొన్ని పనులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గొల్లపల్లి ఎస్సీకాలనీకి అంబేడ్కర్ కాలనీగా నామకరణం చేసేందుకు కౌన్సిలర్లు తీర్మానం చేశారు. పురపాలికలో పనుల నాణ్యత పరిశీలనకు థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ఆమోదం, భోజరాజపురం హెడ్ వాటర్‌వర్క్సు వద్ద 90, 100 హెచ్‌పీ మోటార్లు కొనుగోలుకు, స్వామివారివీధిలో పనులకు ఆటంకం లేకుండా జేసీబీతో మట్టి తవ్వేందుకు అయ్యే నిధులు ఖర్చు చేసేందుకు, కొన్నివీధుల్లో సీసీ రహదారులు, డ్రైన్లు ఏర్పాటుకు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. బైపాస్ రహదారిలో పాడైన లైట్లను బాగు చేసేందుకు, పాఠశాలల్లో మరమ్మతులకు గురైన మరుగుదొడ్లను బాగు చేసేందుకు, ముగ్గురు వాహన చోదకులను గుత్త పద్ధతిన తీసుకునేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కొంతమంది వర్కర్లకు పెంచిన జీతాలు చెల్లింపుకు ఆమోదం తెలిపారు. మిగిలిన వారికి కూడా అలానే పెంచాలని కౌన్సిలర్లు సూచన చేశారు. పురపాలక సంఘంలోని చెరువుల కౌలు మొత్తాల పెంపునకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. పురపాలక వాణిజ్య సముదాయాల్లో బినామీ వ్యాపారులు ఉండడంతో విజిలెన్సు అధికారులు తప్పుపడుతున్నారని, అలాంటి వాటిని రద్దు చేసేందుకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. వాణిజ్య సముదాయాల అద్దెలు పెంచాలని అజెండాలో ప్రవేశపెట్టగా కొన్నింటికే కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. సభ్యులతో కమిటీ వేశాక ఇది చేస్తే బాగుండేదని కొంతమంది సూచించారు. కొంతమంది వ్యాపారులు అద్దెలు చెల్లించక పోవడంతో వారినుంచి వసూలు చేసేందుకు ఆమోదం తెలిపారు.


పక్కాగృహాలు మంజూరు చేయాలి

రామభద్రపురం, న్యూస్‌టుడే: బొబ్బిలి నియోజకవర్గంలో అర్హులందరికీ పక్కా గృహాలను మంజూరు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు రెడ్డి వేణు డిమాండ్ చేశారు. రామభద్రపురంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను పేదలకు పంపిణీ జరిగిందని, బొబ్బిలిలో ఇంతవరకు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. సీపీఎం నాయకులు బలస శ్రీను, రవ్వా ధర్మారావు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

శ్రీవాసవి: ప్రాజెక్టు సాయిగణపతి: 2 కంట్రీస్
వెంకటకృష్ణ: ఎంసీఏ, వెంకటేష్(రామా): లచ్చి
శ్రీలక్ష్మి: ఒక్క క్షణం, టీఆర్ సినిమాస్ స్క్రీన్1: హలో!

- బొబ్బిలి పోర్టు, న్యూస్‌టుడే



శ్రద్ధాంజలి

మమతాను రాగాలకు మారుపేరుగా నిరంతరం మా శ్రేయస్సుకోసం కృషిచేసిన మీరు భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ మంతిని సత్యంనాయుడు
మరణం : 19-12-2017
భార్య: అన్నపూర్ణమ్మ

కుమారుడు/కోడలు: సింహాచలం - దుర్గేశ్వరి (చంటి)
అడ్వకేట్, బొబ్బిలి సెల్: 9440963385
మనుమరాలు: రేష్మ MBBS (CL) మనుమడు: వేదకౌశిక్‌రామ్
కుమార్తె/అల్లుడు: తెట్టికోట నాగమణి - నాగభూషణం Rtd టీచర్
మనుమడు: సురేష్‌కుమార్ Software Engineer - స్వరూపసత్య
మనుమరాండ్రు
పిన్నింటి హేమలత Asst. Proffessor - శ్రీనివాస్ Excise CI, తెర్లాం
రౌతు సుధారాణి - శ్రావన్‌కుమార్
Software Engineer Software Engineer
పోరాని సంధ్యారాణి - దామునాయుడు
Software Engineer Software Engineer
పెద్దకర్మ: 31-12-2017 పదమాయవలసలో మా స్వగృహమందు జరుపబడును.

బొబ్బిలి

పాడిరైతులకు నగదు పంపిణీ

కొట్టక్కి(రామభద్రపురం): రామభద్రపురం మండలంలోని కొట్టక్కి గ్రామంలో శనివారం పాడి రైతులకు ప్రోత్సాహక నిధులు ఆ డెయిరీ ప్రబంధకుడు రెడ్డి వరప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పాల సొసైటీల్లో ఏడాది పొడవునా పాలు పోసిన 68 మందికి నగదు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రీ పర్యవేక్షకులు రవి, దేవుడు, గణేష్, నారాయణ, కొట్టక్కి పాలకవర్గ సభ్యులు గంగునాయుడు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలి

తెర్లాం, న్యూస్ టుడే: గ్రామాల్లో ఉన్న భూ సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ వి. రామస్వామి ఆదేశించారు. శనివారం తన కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 2 నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారని, గ్రామాల వారీగా గతంలో వచ్చిన సమస్యలు, పరిష్కరించిన వివరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఆర్ఐ సంతోషికుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు.

చీపురుపల్లి

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

గుర్ల, న్యూస్‌టుడే: మండలంలోని జమ్ముపేటలో మద్యం అమ్ముతున్న మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవి తెలిపారు. నిందితురాలి నుంచి 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

స్పందనకు వందనం..

ఈనాడు కథనానికి స్పందన

న్యూస్‌టుడే, గరివిడి

చీపురుపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను 'ఈనాడు' వెలుగులోకి తీసుకురావడంతో సంబంధిత శాఖల అధికారులు స్పందించి పరిష్కార మార్గాలు చూపారు. ఏళ్లతరబడి అవస్థలు పడుతున్న వారంతా తమ వెతలు తీరినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2017 సంవత్సరంలో నియోజకవర్గం పరిధిలో 'ఈనాడు' పరిష్కారం చూపిన పలు సమస్యలు.. స్పందనల వివరాలిలా ఉన్నాయి.

చెర వీడిన చెరువు...

మెరకముడిదాం మండలం గర్భాం మేజరు పంచాయతీని ఆనుకుని 26.3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎర్రచెరువు గర్భాన్ని పూర్తిగా ఆక్రమించేశారు. పంట పొలాలుగా, దుకాణాలుగా మార్చేసిన వైనంపై 2017 మార్చి 28న 'ఈనాడు'లో కథనం వచ్చింది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు సర్వే చేయించారు. చెరువు గర్భం 23 ఎకరాల మేర ఆక్రమణకు గురైనట్టు గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. చెరువు భూములను ఆధీనంలోకి తీసుకున్నారు.

నిధుల స్వాహాపై నిఘా.. గుర్ల మండలం చోడవరం గ్రామంలో మరుగుదొడ్ల నిధులను గుత్తేదారు స్వాహా చేసిన వైనంపై 2017 సెప్టెంబరులో 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ కథనంపై స్పందించిన అధికారులు విచారణ జరిపి గుత్తేదారు నుంచి రూ.1.2 లక్షలు రికవరీకి చర్యలు చేపట్టారు.

రోగాలకు ముకుతాడు.. గుర్ల మండలం పల్లిగండ్రేడులో తాగునీటి గొట్టాలు దెబ్బతిని లీకులు ఏర్పడ్డాయి. రక్షితనీరు కలుషితం కావడంతో గ్రామస్థులు రోగాల బారిన పడేవారు. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కొత్తగా పైపులైను నిర్మాణానికి రూ.5లక్షల వ్యయంతో ప్రతిపాదనలు పంపారు.

కష్టాలు తీరాయి..

గరివిడి మండలం వెంకుపాత్రుని రేగ వద్ద చంపావతి గెడ్డవాగుపై ఉన్న వంతెన మీద రహదారి మొత్తం దెబ్బతిని వర్షపు నీరు నిల్వ ఉండేది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పేవి కావు. ఈ సమస్యను ప్రతిబింబించే చిత్రాలతో 'ఈనాడు'లో వచ్చిన కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. 2017 ఫిబ్రవరిలో వంతెనపై నూతన రహదారిని నిర్మించడంతో ప్రజల అవస్థలు తీరాయి.



వంతెన మీదుగా రహదారి నిర్మాణంతో మెరుగైన పరిస్థితి

దారి బాగుపడింది..

గరివిడి రైల్వే వంతెన ప్రవేశమార్గంలో రహదారి మొత్తం పట్టుకోల్పోయి గోతులమయంగా తయారయింది. వర్షం పడితే గోతుల్లో నీరు చేరి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన వార్తలకు ర.భ.శా అధికారులు స్పందించారు. 2017 ఆగస్టులో రూ.15 లక్షలతో సీసీ రహదారిని నిర్మాణం చేయడంతో సమస్య పరిష్కారమైంది.



రైల్వే వంతెన ప్రవేశమార్గంలో నిర్మించిన సీసీ రహదారి

కాయాకల్ప చికిత్స..

గరివిడి నుంచి గర్భాం వెళ్లే రహదారి పట్టణంలో సూర్యసదనం నుంచి ఇంజినీరింగ్ కళాశాల కూడలి వరకు పూర్తిగా దెబ్బతిని అధ్వానంగా తయారయింది. ఈ రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ ఏడాది మార్చిలో రూ.50 లక్షలతో రహదారి పునర్నిర్మాణంతో పరిస్థితి మెరుగుపడింది.



సూర్యసదనం వద్ద మెరుగుపడిన రహదారి

యాతన తప్పింది...

చీపురుపల్లి పట్టణంలోని బజారువీధిలో సరైన రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఇక్కడే మార్కెట్ ఉండడంతో వినియోగదారుల రాకపోకలకు నరకయాతనగా ఉండేది. ఈ సమస్య గురించి 'ఈనాడు'లో కథనం రావడంతో అధికారులు స్పందించారు. నాలుగు నెలల క్రితం రూ.15 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించారు.



బజారు వీధిలో బాగుపడిన రహదారి

పూర్వ విద్యార్థుల సాయంతోనే పాఠశాలల అభివృద్ధి

పేరిపి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్య పడుతుందని పేరిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీసాల అప్పలనాయుడు అన్నారు. పూర్వ విద్యార్థి, శ్రీకాకుళం జిల్లా డోలపేట ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కోరాడ కోటేశ్వరరావు శపివానం పాఠశాలలో విద్యార్థినులకు రెండు జతల రిబ్బన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా..

గుర్ల, న్యూస్‌టుడే : గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. శనివారం జరిగిన వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఉర్రూతలూగించాయి. కుర్రకారు నృత్యాలు, ఆటపాటలు అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా వృత్తివిద్యాధికారి గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. కళాశాల వయస్సులో అల్లరి చేయాలి.. కాని జీవితం అల్లరిపాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినుల నృత్యప్రదర్శన

పచ్చదనంతో పర్యావరణం

గుర్ల, న్యూస్‌టుడే : స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బాగంగా శనివారం గుర్ల ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ కంపెనీ ప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఐవోసీఎల్ ప్రతినిధులు ఆర్.అనిల్, డి.రాజాలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి తరగతి వారీగా బహుమతులు అందజేశారు. పాఠశాలకు రూ.10వేలు విలువైన చెత్తనిల్వ బుట్టలు, సబ్బులు, మరుగుదొడ్ల పరిశుభ్రత సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సీతారాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఐవోసీఎల్ ప్రతినిధులు, స్థానిక నాయకులు

యువజన ఉత్సవాల్లో చీపురుపల్లి విద్యార్థుల ప్రతిభ



జడ్పీ ఛైర్మన్ స్వాతిరాణి చేతుల మీదుగా బహుమతిని అందుకుంటున్న కళాశాల విద్యార్థిని

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో చీపురుపల్లికి చెందిన శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు బహుమతుల పంట పండించారు. చిత్రలేఖనంలో ఈ కె.అఖిల ప్రథమ, ఎ.నరేష్ ద్వితీయ, ఎస్.లావణ్య తృతీయస్థానాలు పొందారు. వక్తృత్వంలో కలిశెట్టి సుమతి రెండోస్థానం దక్కించుకుంది. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఆనంద గజపతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ స్వాతిరాణి, నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు, ఎంఎల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, పోలీసు శిక్షణా కేంద్రం ప్రధానాచార్యుడు రాజాశిఖామణి, సెట్విజీ సీఈవ సమక్షంలో విజేతలకు బహుమతులు అందజేశారు. యువజన పోటీల్లో విజేతలుగా నిలిచిన కళాశాల విద్యార్థులను ప్రధానాచార్యులు ప్రసాద్, ఉప ప్రధానాచార్యులు మూర్తి, అధ్యాపకులు అభినందించారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పట్టణంలోని యువశ్రీ గ్రంథాలయానికి పుస్తకాలను చీపురుపల్లికి చెందిన ఉపాధ్యాయుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు వితరణ చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఆయన నిరుద్యోగ యువతకు ఏపీ టెట్ పోటీపరీక్షకు సంబంధించిన పలు పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. గ్రంథాలయ వ్యవస్థాపకులు సతీష్ రత్నగిరి మాట్లాడుతూ 'గిఫ్ట్ బుక్స్ లైఫ్ యూత్' నినాదానికి దాతలు స్పందించి పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందిస్తున్నారని చెప్పారు.



గ్రంథాలయానికి పుస్తకాలను అందజేస్తున్న రవీంద్రనాయుడు

మండలానికో రెండు గ్రామీణ మాల్స్

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి మండల కేంద్రంలో రెండు నిత్యావసర దుకాణాలను గ్రామీణ మాల్స్‌గా మార్పు చేస్తున్నట్లు ఆర్డీవో వెంకటమురళీ తెలిపారు. శనివారం మండల అధికారులతో దూరశ్రవణ సదస్సు నిర్వహించారు. దుకాణ విస్తీర్ణం 100 చదరపు అడుగులతో పాటు 30 అడుగుల రోడ్డుకు 100 మీటర్ల దూరంలో ఉన్న వాటిని ఎంపిక చేసే బాధ్యతను మండల తహసీల్దార్లు తీసుకోవాలని, వెంటనే వివరాలు పంపించాలని సూచించారు. సీఎస్‌డీటీలు సైతం ఎల్‌పీజీ, రైసు మిల్లులు, పెట్రోలు బంకులను ఆకస్మిక తనిఖీలు చేసి ప్రతి నెల ఐదో తేదీలోగా నివేదిక పంపించాలంటూ ఆయన ఆదేశించారు.

దస్త్రాలు చూసే తీరికే లేదా?

సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఏపీడీ ఆగ్రహం



సామాజిక తనిఖీపై ప్రజావేదిక నిర్వహిస్తున్న ఏపీడీ రామచంద్రరావు తదితరులు

గుర్ల, న్యూస్‌టుడే : దస్త్రాలు చూసే తీరిక లేకపోతే ఉద్యోగాలు ఏం చేస్తున్నట్లు అని ఉపాధి హామీ పథకం అదనపు పీడీ రామచంద్రరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధిహామీ నిధులతో గ్రామాల్లో చేపట్టిన పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీపై శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. కొండగండ్రేడులో వేతనదారులకు చేసిన పనికి బిల్లులు ఇవ్వకపోవడంపై ఏపీడీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బిల్లులు ఇవ్వలేదంటే అక్కడ ఏదో జరిగి ఉండాలి, లేదా విధులైనా సక్రమంగా నిర్వర్తించకపోవాలన్నారు. దీనిపై శ్రీకాకుళం ఎన్‌ఫోర్సుమెంటుకి నివేదిస్తామని పేర్కొన్నారు. పకీరుకిత్తలి గ్రామంలో ఒకరికి బదులు ఇంకొకరు పనిచేయించడంపై క్షేత్రసహాయకునికి తాఖీదు జారీ చేయాలని ఆదేశించారు. .పోలాయవలసలో కొలతలకు, ఎం.బుక్‌లో నమోదుకు తేడా ఉండడంతో వేతనదారులకు అన్యాయం జరిగిందని సామాజిక తనిఖీ సభ్యులు గుర్తించారు. చెక్‌మెజర్‌మెంటు చేయాల్సిన బాధ్యత ఈసీదేనని ఏపీడీ స్పష్టం చేశారు. పని ప్రదేశంలో బోర్డులు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా వారిదేన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వి.సన్యాసినాయుడు, మండల విప్ సంచాన సన్యాసినాయుడు, తెదేపా నేత చనమల మహేశ్వరరావు, గరివిడి క్లస్టర్ ఏపీడీ కె.మురళీబాబు, విజిలెన్స్ అధికారి గౌరిశంకర్, నాణ్యతా అధికారి ఎం.లక్ష్మి, ఎస్ఆర్పీ దేవానంద్, ఎంపీడీవో రవిచంద్ర, ఏపీవో కనకరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజావేదికకు హాజరైన వారికి తగిన ఏర్పాట్లు చేయలేదు. దీంతో చెట్ల కింద, సైకిల్‌షెడ్డులో కొంత మంది వేచిచూడడం కనిపించింది.

చీపురుపల్లి

11న చీపురుపల్లిలో రుణమేళా

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో వచ్చే నెల 11న రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.రామకృష్ణ తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు, లబ్ధిదారులు మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలని సూచించారు.

దశలవారీ అభివృద్ధే ఆర్‌ఈసీఎస్ ధ్యేయం

పాత కండక్టర్ల మార్పునకు నిర్ణయం


పాలకవర్గ సమావేశంలో అధ్యక్షుడు రామచంద్రుడు, పాలకవర్గ సభ్యులు అధికారులు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్‌ఈసీఎస్ పరిధిలో దశలవారీగా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆ సంస్థ అధ్యక్షుడు దన్నాన రామచంద్రుడు అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సాధారణ సమావేశం జరిగింది. పాలకవర్గ సభ్యులతో పాటు అధికారులు సంయుక్తంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలను సంస్థ అధ్యక్షుడు దన్నాన రామచంద్రుడు ఎండీ పి.రమేష్‌తో కలిసి విలేకరులకు తెలియజేశారు. ఇటీవల వరకు గ్రామస్థాయిలో మీటరు రీడింగ్ సీజేఎల్‌ఎం తీసేవారని, గ్రామ సహాయకులు లేని గ్రామాల్లో ఈ బాధ్యతలు గుత్తేదారు సంస్థకు అప్పగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో వినియోగదారులకు మేలు కలిగేలా ఆర్‌ఈసీఎస్ సామాజిక సేవలు అందిస్తుందన్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో 30 ఏళ్ల క్రితం వేసిన పాత కండక్టర్లను మార్పునకు సర్వే పూర్తి చేశామన్నారు. ఈ మేరకు ఎల్‌టీ, 11 కేవీ లైన్లు పరిధిలో 616 కిలోమీటర్లు పొడవునా విద్యుత్తు తీగల మార్పు పనుల నిర్వహణకు రూ.1.50 కోట్లు వ్యయం అవుతున్నట్లు అంచనా వేసినట్లు చెప్పారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్తు కనెక్షన్లు సహా ట్రాన్స్‌ఫార్మర్లు అమరికకు రూ.24 కోట్లు కేటాయించినట్లు వివరించారు. వచ్చే సెప్టెంబరు నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆర్‌ఈసీఎస్ ఉపాధ్యక్షుడు సురేషబాబు, పాలకవర్గ సభ్యులు, ఏవో ఎం.త్రినాథ, ప్రబంధకుడు సుధాకర్, ఏడీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

మెరకముడిదాంలో అగ్నిప్రమాదం

మూడిళ్లు గద్ధం... రూ.2 లక్షలు ఆస్తినష్టం


కాలిపోయిన పూరిళ్లను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

మెరకముడిదాం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన మెరకముడిదాంలో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం 10 గంటలకు తాడేల వీధిలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మూడిళ్లు దగ్ధమయ్యాయి. మండల సంగమ్మ, జమ్ము హేమలత, వాండ్రాసి లక్ష్మీలకు చెందిన పూరిళ్లు కాలిపోయాయి. సర్వకోల్పోయి కట్టుబట్టలతో బాధితులు వీధిన పడ్డారు. జమ్ము హేమలత ఇంట్లో ఉన్న రూ.4వేల నగదు సహా అన్ని వస్తువలు కాలిపోయాయి. ఇళ్లల్లో ఉన్న తిండిగింజలు, వంట సామగ్రి, బట్టలు, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర పత్రాలన్నీ మంటల్లో చిక్కి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.2లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. కాలిపోయిన ఇళ్లను తహసీల్దార్ ఎం.వి.రమణమూర్తి పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. అగ్ని బాధితులకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం త్వరగా అందేలా ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

నేతల పరామర్శ: అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఏఎంసీ ఛైర్మన్ పేరిచర్ల సీతారామరాజు, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షుడు కెవసఆర్‌కె ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పేరిచర్ల విజయభాస్కరరాజు, గ్రామ సర్పంచి భర్త లెంక భాస్కరరావు, తెదేపా నాయకులు జ్ఞ కృష్ణమూర్తిరాజు, కృష్ణంరాజు, శివరామరాజు, లక్ష్మునాయుడు ఎస్ఎంసీ ఛైర్మన్ చంద్రరాజు తదితులు పరామర్శించారు. ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం వేగంగా వచ్చేలా కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు.

నేటి రాత్రి డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: డిసెంబరు 31న (ఆదివారం) రాత్రి 8 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు ఎస్ఐ కె.కాంతికుమార్ తెలిపారు. మొత్తం పది పోలీసు సంచార బృందాలు చీపురుపల్లి పట్టణంలో కలియ తిరుగుతాయన్నారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి చోదకులు నడిపే వాహనాలను స్వాధీనం చేసుకుంటామని, పట్టుబడినవారి ఆధార్ సంఖ్య సహా పూర్తి సమాచారాన్ని తీసుకోని అంతర్జాలంలో నిక్షిప్తం చేస్తామని చెప్పారు.

నూతన సంవత్సరంలో మంచి జరగాలి

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే వారికి పట్టణంలోని నటరాజ్ రెసిడెన్సీలో తాను అందుబాటులో ఉంటానని చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. వచ్చే ఏడాది పార్టీ కార్యకర్తలు, అభిమానులకు మరింత మంచి జరగాలంటూ కోరుతున్నట్లు చెప్పారు.

క్యాంపు కార్యాలయంలో బొత్స..

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జనవరి ఒకటో తేదీన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, పార్టీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు తదితరులు గరివిడి క్యాంపు కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచిఅందుబాటులో ఉంటారని వైకాపా నాయకుడు ఇప్పిలి అనంతం, మండల పార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తెలిపారు. ఈ విషయాన్ని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గమనించాలని వారు కోరారు.

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ స్థాయిలో ఆదివారం రాత్రి లోకేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీల్లో విజేతలకు బహుమతులను స్పాన్సర్ చేయడానికి వరహాలనాయుడు యువసేనతో పాటు పంచాయతీ వార్డు సభ్యుడు గవిడి సురేష్ ముందుకు వచ్చినట్లు వారు చెప్పారు.

జన్మభూమి-మా ఊరు విజయవంతం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సుబ్బారావు

మండల పరిషత్తు కార్యాలయం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అంతా కలిసి విజయవంతం చేద్దామని డీఆర్‌డీఏ పీడీ, మండల ప్రత్యేకాధికారి పి.సుబ్బారావు అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 2 నుంచి 11 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం సూచించిన అంశాల వారీగా గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. కొత్త రేషనుకార్డులు, పింఛన్లతో పాటు గత నాలుగు విడతల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, జన్మభూమి-మా ఊరులో సాధించిన ప్రగతి వివరాలతో అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు ఆర్.కామునాయుడు, జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, ఎంపీడీవో పి.రామకృష్ణ, తహసీల్దారు ముక్తేశ్వరరావు, అన్ని శాఖలకు అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సన్నద్ధం కావాలి

మెరకముడిదాం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి మండల స్థాయి అధికారులంతా సన్నద్ధం కావాలని ఎంపీడీవో ఆరవెల్లి త్రినాధరావు కోరారు. వచ్చే నెల 2 నుంచి 11 వరకు గ్రామస్థాయిలో నిర్వహించే కార్యక్రమాల గురించి అధికారులకు ఆయన వివరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ గోపాలకృష్ణ, పీఆర్ఏఈ రామకృష్ణ, అన్ని శాకల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రమణ మహర్షి జయంతి


ఆశ్రమంలో రమణ మహర్షి జయంతి వేడుకల్లో భక్తులు

కర్లాం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కర్లాం ఆశ్రమంలో రమణ మహర్షి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మూడు జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆశ్రమ పూజారి నేతేటి బాలసుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆలయ ట్రస్టీ సభ్యుడు లెంక బావాజీరావు, సర్పంచి బి.రామకృష్ణంనాయుడు, ఉప సర్పంచి బి.రాము, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

స్వచ్ఛాంధ్ర పోటీల్లో విజేతలు వీరే..


స్వచ్ఛాంధ్ర పోటీల్లో విద్యార్థులతో ఎంఈవో, ఉపాధ్యాయులు

మండల విద్యావనరుల కేంద్రం (చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలస్థాయిలో స్వచ్ఛ గ్రామం- మన స్వచ్ఛత అంశంపై జరిగిన పోటీల్లో విజేతలైన విద్యార్థులంతా అభినందనీయులేనని మండల విద్యాశాఖాధికారి జె.మహలక్ష్మంనాయుడు అన్నారు. శనివారం ఇక్కడ జరిగిన పోటీల్లో ప్రాథమిక, ప్రాథకోన్నత, ఉన్నత స్థాయిలో గెలుపొందిన విద్యార్థుల వివరాలను ఆయన ప్రకటించారు. ప్రాథమికస్థాయిలో వక్తృత్వంలో పైలపేట విద్యార్థులు జి.నవ్య, బి.అనురాధ, రిక్షా కాలనీ పాఠశాల విద్యార్థి పి.జగదీష్ వరుసగా మొదటి తొలి మూడుస్థానాల్లో నిలిచారు. ప్రాథమికోన్నత స్థాయిలో పర్ల పాఠశాల విద్యార్థి పి.గణేష్ ప్రథమ, బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎం.భాను ద్వితీయ, బాలురోన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.జాహ్నవి తృతీయస్థానాలు పొందారు. చిత్రలేఖనం పోటీల్లో ప్రాథమికస్థాయిలో ఆంజనేయపురం పాఠశాల విద్యార్థిని జి.రాజేశ్వరి, పైలపేట విద్యార్థి బి.సాయిబాబు, రావివలస విద్యార్థి సీహెచ్ సాయి తొలి మూడుస్థానాలను దక్కించుకున్నారు. ప్రాథమికోన్నత స్థాయిలో బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు ఆర్.హనిత, జి.మల్లిక ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలవగా, బాలురోన్నత పాఠశాల విద్యార్థిని ఆర్.హేమలత రెండోస్థానం పొందింది. వ్యాస రచన విభాగంలో ప్రాథమిక స్థాయిలో బి.అనురాధ, జి.నవ్యలు తొలి రెండు స్థానాల్లో నిలవగా, రిక్షాకాలనీ పాఠశాల విద్యార్థిని ఎన్.గాయత్రి మూడోస్థానం పొందింది. ప్రాథమికోన్నత స్థాయిలో బాలురోన్నత పాఠశాలకు చెందిన పి.ధనలక్ష్మి ప్రథమ, కర్లాం పాఠశాలకు చెందిన నాల్లో నిలిచారు.

లారీలతో దుమ్ము ధూళిపై స్థానికుల నిరసన

జి.అగ్రహారంలో ట్రాఫిక్‌కు అంతరాయం


జి.అగ్రహారంలో స్థానికులు అడ్డగింపుతో నిలిచిన లారీలు

జి.అగ్రహారం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రాత్రి పగలు తేడా లేకుండా లారీల రాకపోకలతో రేగుతున్న దుమ్ము ధూళి, శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామంటూ కంకర లారీలను స్థానికులు అడ్డుకున్నారు. ఈ సంఘటన జి.అగ్రహారం ప్రధాన రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. జి.అగ్రహారం ప్రధాన ఆర్చి నుంచి యాడిక రోడ్డులో తిరుగుతున్న లారీలతో రాత్రిపూట నిద్రకు దూరమవుతున్నామంటూ స్థానికులు తెలిపారు. దీనికితోడు శబ్దకాలుష్యంతో ఇంట్లో మాట్లాడలేని పరిస్థితి నెలకొందన్నారు. లారీల రాకపోకలతో ధూళి రేగుతూ ఇళ్లల్లోకి వస్తోందని వాపోయారు. దీనిపై శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కంకర లోడుకు వెళ్తున్న లారీలను స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అదే సమయంలో పాఠశాలల నుంచి ఇళ్లకు వెళుతున్న విద్యార్థులు కాసేపు వేచి ఉండాల్సి వచ్చింది. చివరకు స్థానికులు బెట్టు వీడడంతో లారీలు కదిలాయి.

గర్భిణులకు బాధ్యతాయుతంగా సేవలందించాలి


మాట్లాడుతున్న కమిటీ అధ్యక్షుడు లక్ష్మణరావు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులకు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా సేవలందించాలని చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వై.లక్ష్మణరావు అన్నారు. శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా కమిటీ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, కమిటీ కార్యవర్గ సభ్యులు, ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి బంగారు దొర, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నైతికతతోనే వివాదాలు దూరం


శిబిరంలో మాట్లాడుతున్న న్యాయవాది నాగేశ్వరరావు

పుర్రేయవలస (చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: సమాజంలో నైతికత అలవరచుకుంటే వివాదాలకు దూరంగా ఉండొచ్చని చీపురుపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది కె.నాగేశ్వరరావు అన్నారు. సత్యరామ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చీపురుపల్లి మండలం పుర్రేయవలసలో నిర్వహిస్తున ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం న్యాయ వ్యవస్థ-చట్టాలు-నైతికత అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టాలను మంచి కోసం వినియోగించుకునేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హక్కుల కోసం ఎంతగా శ్రమిస్తామో విధులు, బాధ్యతల పట్ల అంతే శ్రద్ధ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు జీవీ జగదీష్, ఎన్‌ఎస్‌ఎస్ పీవో టి.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం

పాడిరైతులకు నగదు పంపిణీ

జిన్నాం(గజపతినగరం), న్యూస్‌టుడే: విశాఖ డెయిరీకి పాలు పోస్తున్న పాడి రైతులకు సంస్థ పండగ నగదు పంపిణీ చేస్తున్నట్లు పర్యవేక్షకులు నాయుడుబాబు, మధు తెలిపారు. శనివారం జిన్నాం గ్రామంలో 89 మంది రైతులకు రూ.1.66 లక్షలు నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల సహకార సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఇజ్జిరోతు వెంకటప్పలనాయుడు, నాగనరేంద్ర పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై యువత దృష్టి

మరుపల్లి(గజపతినగరం), న్యూస్‌టుడే: మరుపల్లి గ్రామంలో రహదారులను శుభ్రం చేస్తున్న యువత దృష్టి ఈసారి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపై పడింది. ఇప్పటికే వీరంతా గ్రామంలో ఉన్న రహదారులపై బహిరంగ మలవిసర్జన చేయకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీంతో అవన్నీ శుభ్రమయ్యాయి. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిసరాల్లో తుప్పలు ఉండడంతో శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శనివారం జేసీబీ ఏర్పాటు చేసి తుప్పలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.

పండుటాకుల సేవలో..

వృద్ధమిత్రలుగా పోలీసులు



తండ్రిని పట్టించుకోని ముగ్గురు కూతుళ్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ నారాయణరావు

గంట్యాడ, న్యూస్‌టుడే

విద్యాబుద్ధులు నేర్పి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను పిల్లలు ముసలితనంలో అదనపు లగేజీగా భావిస్తున్నారు. ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉంటే వారు చూడలేదని వీరు, మొత్తంగా ఎవరూ చూడడంలేదు. సంఘానికి, సమాజానికి భయపడుతున్న కొందరు పిల్లలు నెలకు ఒకరింటికి చొప్పున పంచుకునే పరిస్థితి ఏర్పడింది. దీంతో కొంతమంది తల్లిదండ్రులు యాచకులుగా, అనాథలుగా మిగిలిపోతున్నారు. మరికొందరైతే పిల్లలను వీధిన పెట్టలేక, ఆత్మాభిమానం చంపుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందార్భాలు కోకొల్లలు. వృద్ధులు మన వారసత్వ సంపదని, వారి ఆస్తిని అనుభవించి వారిని వదిలేయడం తప్పని ఎస్పీ పాలరాజు ఈ వ్యవస్థను కొంతైనా మార్చాలని వృద్ధమిత్ర విధానానికి శ్రీకారం చుట్టారు. దీని ప్రభావంతో పోలీసు అధికారులు, సిబ్బందిలో కూడా వృద్ధులను చూసే కోణంలో మంచి మార్పు కనిపించింది. పండుటాకుల సమస్యలు తెలుసుకొని వారికి తమవంతు న్యాయం చేస్తున్నారు. గంట్యాడ మండలంలో వృద్ధమిత్ర కార్యక్రమం మంచి ఫలితాన్ని ఇస్తోందని, వృద్ధుల కష్టాలు తెలుసుకొని న్యాయం చేయడం సంతృప్తిగా ఉందని ఎస్ఐ నారాయణరావు చెబుతున్నారు. బ్యాంకుల్లో, ఏటీఎం కేంద్రాల వద్ద వృద్ధులు మోసాలకు గురవుతున్నారని, అలాంటి వారికి న్యాయం చేసేందుకు వృద్ధమిత్ర వ్యవస్థ బాగా ఉపయోగపడుతుందన్నారు.

- లక్కిడాం గ్రామానికి చెందిన లొడగల సన్యాసికి ముగ్గురూ కూతుళ్లే. భార్యలేని అతనిని కుమార్తెలు పట్టించుకోలేదు. దీంతో ఆయన తన కష్టాన్ని పోలీసులకు తెలుపుకున్నాడు. దీంతో జోక్యం చేసుకున్న ఎస్ఐ ముగ్గురు కుమార్తెలతో తండ్రి విలువను వివరించారు. కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా వారిలో మార్పు కలిగించారు. ఫలితంగా ముగ్గురు కుమార్తెలు తండ్రి పేరిట రూ.3 లక్షలు జమచేశారు. చిన్న కుమార్తెకు తండ్రిని చూసుకునే బాధ్యత అప్పగించారు.
- కిర్తిబర్తి గ్రామానికి చెందిన ఆర్.సత్యనారాయణదీ ఇదే పరిస్థితి. కుటుంబ సభ్యులు పట్టించుకోకపోవడంతో పోలీసులను ఆశ్రయించి న్యాయం పొందాడు.
- చంద్రంపేటలో ఒక్కగానొక్క కొడుకు తండ్రిని పట్టించుకోకపోవడంతో పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారం అయ్యింది.
- దిగువకొండపర్తిలో పిల్లలు లేని వృద్ధులకు పోలీసులే వైద్యం అందించి అండగా ఉన్నారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడంతో వృద్ధులకు పోలీసులంటే నమ్మకం, భద్రత, భరోసా కలగడం విశేషం. నైతిక విలువలు అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు తమ అమూల్యమైన ఆస్తి అని ఎస్పీ పాలరాజు కౌన్సెలింగ్ ద్వారానే ఈ మార్పు కలిగిందని పోలీసులు చెబుతున్నారు. పోలీసులంటే కాఠిన్యమే కాదని, కారుణ్యం కూడా దాగి ఉందని నిరూపించుకుంటున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.



బ్యాంకులో వృద్ధులకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్న పోలీసులు

అవస్థలు తొలగిపోయాయి



లక్కిడాం ఉన్నత పాఠశాలలో నిర్మించిన సైకిల్‌షెడ్

లక్కిడాం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: సైకిల్‌షెడ్ల నిర్మాణాలతో కష్టాలు తొలగాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు సాగిస్తున్న విద్యార్థులు పాఠశాలలకు సైకిళ్లపై వస్తున్నారు. గతంలో వాటికి నీడ కల్పించేందుకు ఎటువంటి సదుపాయం లేక ఎండకు టైర్లలో గాలి వదిలిపోయేది. దీంతో సాయంత్రం ఇంటికి వెళ్లే సమయాల్లో నానా ఇక్కట్లు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించిన వరల్డ్‌విజన్ సంస్థ మండలంలోని లక్కిడాం, గంట్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సుమారు రూ.3 లక్షలతో షెడ్లు నిర్మించింది.. నాటినుంచి ఎటువంటి ఇబ్బందులు లేవని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మొరాయిస్తున్న పరికరాలు



బయోమెట్రిక్ హాజరు వేస్తున్న ఉపాధ్యాయులు

మరుపల్లి(గజపతినగరం), న్యూస్‌టుడే: బయోమెట్రిక్ పరికరాలు మొరాయిస్తున్నాయి. మరుపల్లి కస్తూర్బా పాఠశాలకు మూడు పరికరాలు ఇవ్వగా ఒకటీ సరిగా పనిచేయడం లేదని ప్రత్యేకాధికారి గౌస్యాబేగం తెలిపారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు, సిబ్బందికి, ఉపాధ్యాయులకు హాజరు తీసుకునేందుకు పరికరాలు మొరాయిస్తున్నాయని, కొన్నిసార్లు పనిచేస్తున్నాయని, మరికొన్నిసార్లు పనిచేయడం లేదన్నారు. వీటిని మార్పిడి చేయాలని అధికారులను కోరామని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వంగర(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతిచెందిన మండల తెదేపా కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయుడు కొల్లి అప్పలస్వామి కుటుంబాన్ని స్థానిక శాసన సభ్యులు డా.కొండపల్లి అప్పలనాయుడు శనివారం పరామర్శించారు. అప్పలస్వామి మాస్టారు అకస్మాత్తుగా చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పలస్వామి నిబద్ధతతో పార్టీకి సేవలు అందించారన్నారు. ఎంపీపీ రాజేశ్వరి, ఉప ఎంపీపీ మోహన్, తెదేపా మండల కన్వీనర్ బోడసింగి సత్తిబాబు, పీహెచ్‌సీ కమిటీ ఛైర్మన్ కేశవరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి జరగనున్న గ్రామసభలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.



అప్పలస్వామి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు

తెదేపా బలోపేతానికి కృషి

మధుపాడ, వేమలి(గజపతినగరం), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామాల్లో కార్యకర్తలు, నేతలు చేస్తున్న కృషి అభినందనీయమని, పార్టీలో ప్రారంభం నుంచి ఉన్న వారంతా ఆ దిశగా పని చేస్తున్నారని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. శనివారం మధుపాడ, వేమలి గ్రామాల్లో పలు కుటుంబాల వారిని వైకాపా నుంచి తెదేపాకు ఆహ్వానించారు. మధుపాడ గ్రామంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు లెంక బంగారునాయుడు ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన నిమ్మాది అప్పలస్వామి, బూడి వీరాస్వామి, బూడి అప్పలనాయుడు, పొడుగువలస రాములప్పుడు మరో 20 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వారు ఎంపీపీ శ్రీదేవి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రావి శ్రీధర్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షుడు గండ్రేటి అప్పలనాయుడు, ఆత్మ కమిటీ ఛైర్మన్ అట్టాడ లక్ష్మునాయుడు, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ మిత్తిరెడ్డి వెంకటరమణ, సీనియర్ తెదేపా నాయకులు రాంజీరాజు సమక్షంలో పార్టీలో చేరారు. వేమలి గ్రామంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోరాడ జానకీరాం ఆధ్వర్యంలో వైకాపా నుంచి 15 కుటుంబాల వారు తెదేపాలో చేరారు. గ్రామానికి చెందిన పాలసేకరణ కేంద్రం అధ్యక్షుడు సుంకరి రామునాయుడు, కోరాడ కన్నంనాయుడు, కొప్పల రామునాయుడు మరికొంత మంది పార్టీలో చేరారు. ప్రతి గ్రామంలో చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, వారందరినీ పార్టీకి చేరువ చేస్తామని రావి శ్రీధర్ అన్నారు.



తెదేపాలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

విద్యాప్రగతికి ఆనందలహరి దోహదం

కనిమెరక(బొండపల్లి), న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాప్రగతికి ఆనంద లహరి అనే కార్యక్రమం దోహదపడుతుందని ఎంపీపీ పిరిడి ఎల్లమ్మ అన్నారు. ఆమె శనివారం కనిమెరక గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ని అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అంబేడ్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు బగ్గ ఎర్రయ్య, ఉపాధ్యాయులు అల్లు శ్రీనివాసనాయుడులు కలిసి 48 మంది విద్యార్థులకు టై, బెల్టులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ప్రగతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎమ్పీడీవో ప్రకాశరావు, విద్యాశాఖాధికారి కె.సింహాచలం, ఉపాధ్యాయులు సి.హెచ్.ఈశ్వర్రావు, ప్రధానోపాధ్యాయుటు టి.పద్మ, సర్పంచి అల్లు అరుణ, ఎమ్పీటీసీ సభ్యురాలు జి.సత్యవతి, పాఠశాల కమిటీ ఛైర్మన్ టి.ఈశ్వరమ్మ, సముదాయ ఛైర్మన్ జి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ట్యాబ్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పౌరహక్కులపై అవగాహన పొందాలి

గొల్లుపాలెం(బొండపల్లి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రతి పౌరుడు తమ హక్కుల గురించి అవగాహన పొందాల్సిన అవసరం ఉందని జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ అన్నారు. ఆయన గొల్లుపాలెం ఎస్సీకాలనీలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం, చట్టాలు, హక్కులు తెలుసుకోవాలంటే తప్పకుండా వాటి గురించి అవగాహన చెందాల్సిన అవసరం ఉందన్నారు. తహసీల్దార్ డి.బాపిరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని అది సరికాదన్నారు. ఎంపీపీ ఎల్లమ్మ, ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు, గ్రామ సర్పంచి పల్లి రామునాయుడు, గ్రామ తెదేపా అధ్యక్షులు జి.మహేశ్వరరావు, గ్రామపెద్దలు జి.పైడిరాజు, పి.కన్నంనాయుడు, ఎమ్పీటీసీ సభ్యురాలు పి.రమణమ్మ పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

శ్రీవెంకటేశ్వర- **ఎంసీఏ** గంగరాజ్- **మెంటల్ మదిలో** సూర్యా- **హలో!**

- గజపతినగరం, న్యూస్‌టుడే

గ్రామాల్లో ప్రజలకు అవగాహన

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఏర్పడటమే లక్ష్యమని గంట్యాడ వరల్డ్‌విజన్ సంస్థ చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆ సంస్థ సభ్యులు గ్రామాల్లో నిరంతరం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ప్రధానంగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను దూరంగా తరలించేందుకు చెత్త తరలింపు బళ్లను అన్ని గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. దీంతో చెత్త చెదరాలు లేకుండా పల్లెలు దర్శనమిస్తున్నాయి. బహిరంగ మలవిసర్జన చేయడంతో వ్యాధులు విస్తరిస్తున్నాయని గుర్తించిన ఆ సంస్థ ప్రభుత్వం అందించిన రూ.15 వేలకు బదులుగా మరో రూ.10 వేలు ఉచితంగా అందజేస్తూ ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టారు. అంతటితో ఆగకుండా ప్రతి పాఠశాలలో మరుగుదొడ్డి ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టేలా చైతన్యపరిచారు.



పరిసరాల శుభ్రతపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న సంస్థ సభ్యులు

గజపతినగరం

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులే

బొండపల్లి, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపితే కేసులు తప్పవని ఎస్.ఐ. ఎస్.సుదర్శన్ హెచ్చరించారు. శనివారం మండలంలోని బొండపల్లి జాతీయ రహదారి కూడలి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ట్రాక్టరు కిందపడి గాయాలు

మధుపాడ(గజపతినగరం), న్యూస్‌టుడే: వరినూర్పు పనులకు కూలికి వచ్చిన యువకుడు ట్రాక్టరు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మధుపాడ గ్రామంలో వరినూర్పు పనులకు వచ్చిన ఎం.గుమడాం గ్రామానికి చెందిన తలారి సత్యనారాయణ పనులు చేస్తుండగా ట్రాక్టరు అదుపు తప్పి అతని కాళ్లపైనుంచి వెళ్లగా గాయాలయ్యాయి. గజపతినగరం ఆసుపత్రికి అక్కడినుంచి విజయనగరం ఆసుపత్రికి తరలించారు.

స్వచ్ఛత సాధనే లక్ష్యంగా..


విజేత విద్యార్థులను అభినందిస్తున్న విమలమ్మ, ఉపాధ్యాయులు

గజపతినగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛతపై విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలను శనివారం మండల విద్యాశాఖాధికారి ఎస్.విమలమ్మ అభినందించారు. పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు స్వచ్ఛతపై వ్యాసరచన, చిత్రలేఖనం, రంగోళి, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. వ్యాసరచనలో ఎస్.మహాలక్ష్మి, టి.మానస(ఎస్‌కే విద్యాపీఠ్) ప్రథమ, తృతీయ బహుమతులు, ఎస్.సత్యనారాయణ(మరుపల్లి జడ్పీహెచ్‌ఎస్)కు ద్వితీయ బహుమతి లభించాయి. చిత్రలేఖనంలో గౌరీశంకరప్రసాద్, ఎస్.సీతంనాయుడు(మరుపల్లి జడ్పీహెచ్‌ఎస్)కు ప్రథమ, ద్వితీయ బహుమతులు రాగా గజపతినగరం ఎస్సీకాలనీ ప్రాథమిక స్థాయి విద్యార్థిని జి.యోగితకు తృతీయ స్థానం లభించాయి. రంగోలి పోటీల్లో తలారి కృష్ణవేణి(జడ్పీహెచ్ఎస్), జి.దివ్య(ఎస్‌కే విద్యాపీఠ్), ఆర్.వీరసత్యవేణి(పురిటిపెంట న్యూకాలనీ పాఠశాల) విద్యార్థులకు లభించాయి. వక్తృత్వంలో పి.సంతోష్‌కుమారి, స్నేహాంకిత(ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల)కు ప్రథమ, తృతీయ బహుమతులు లభించగా ద్వితీయ బహుమతి మరుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.మణికంఠకు లభించింది. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సాధనకు అంతా పాటుపడాలని మండల విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో స్వచ్ఛ సాధనపై విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగు పరచడమే కాకుండా స్వచ్ఛతపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ మేరకు మండలంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొండపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేయాలనే ఉద్దేశంతో కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్ని గ్రామ పంచాయతీల్లో విద్యార్థుల ద్వారా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో వివిధ పోటీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో 'మన స్వచ్ఛఊరు-మన స్వచ్ఛత' అనే కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామాల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు పోటీలు నిర్వహించి అక్కడ విజేతలైన వారిని మండల కేంద్రానికి పంపించారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాసం, రంగోళీ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు త్వరలో అందిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి కె.సింహాచలం వెల్లడించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


ముగ్గులు వేస్తున్న బాలికలు

ప్రతిఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి

నరవ(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: వచ్చే సంవత్సరం ప్రారంభానికి ఇంటింటికీ మరుగుదొడ్డి ఉండాలని గంట్యాడ ఎంపీడీవో రమణమూర్తి గ్రామస్థాయి అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని నరవ గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి పల్లె వ్యాధులు లేని గ్రామంగా ఉండాలంటే ఇంటింటికీ మరుగుదొడ్డి ఉండాలన్నారు. ఆరుబయట మలవిసర్జన చేయడంతో ఈగలు, దోమలు మనం తినే ఆహార పదార్థాలపై చేరడంతో రోగాల బారిన పడుతున్నారని, వాటిని నిర్మూలించేందుకు మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు.

పంపిణీకి సిద్ధంగా ఏకరూప దుస్తులు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏకరూప దుస్తులతో విద్యార్థుల్లో సమభావం ఏర్పడుతుందని మండల విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు. శనివారం మండల కార్యాలయానికి చేరిన దుస్తులను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకరూప దుస్తులతో పేద, ధనిక అనే తారతమ్యాలు ఉండబోవన్నారు. 1 నుంచి 8 తరగతి విద్యార్థులకు 3,618 జతల దుస్తులు వచ్చాయన్నారు. వీటిని ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున అందజేస్తామన్నారు.

అక్రమార్కులపై చర్యలు చేపడతాం

నరవ(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నరవ గ్రామంలో ప్రభుత్వ స్థలం ఆక్రమించి లేఅవుట్ వేసిన అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు చేపడతామని తహసీల్దారు నీలకంఠరావు తెలిపారు. శనివారం మండలంలోని నరవ గ్రామంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా వేస్తున్న లేఅవుట్ పనులను ఆయన అడ్డుకున్నారు. ఈ మేరకు ఆర్.ఐ. కల్యాణ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పెద్దచెరువు గర్భంలో 70-6 సర్వేనెంబరలో సుమారు 40 సెంట్ల స్థలం అదే గ్రామానికి చెందిన సారాది తిరుపతిరావు ఆక్రమించి పంటలు సాగు చేసుకునేవారన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎనిమిది సెంట్ల భూమిని రియల్‌ఎస్టేట్ దారునికి అమ్మకం చేపట్టి రహదారి నిర్మించడంతో చట్టరీత్యా నేరమన్నారు. ఈ మేరకు పనులను తక్షణమే నిలిపేయాలని సూచించామన్నారు. ప్రభుత్వ స్థలం అమ్మకం చేపట్టిన తిరుపతిరావుపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు.


పనులను అడ్డుకుంటున్న రెవెన్యూ అధికారులు


రైతులకు యాప్ గురించి వివరిస్తున్న తిరుమలరావు

సంప్రదాయాలను పాటించాలి

బొండపల్లి, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతిని చాటిచెప్పేలా ప్రతివ్యక్తి సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సాయికృష్ణ పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెంట్ సీహెచ్ మహందాతనాయుడు అన్నారు. శనివారం పాలిటెక్నిక్, డైట్ విద్యార్థులు సంయుక్తంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సంప్రదాయాలను పాటించాలన్నారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాళ్లు బి.జగదీశ్వరావు, సీహెచ్ సత్యవతి, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

గజపతినగరం మార్కెట్లో శనివారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ: 40, బెండ: 50, దొండ: 40, కాకర: 40, బీర: 40, టమాటా: 30, ఆగాకర: 100, ఉల్లి: 50, బంగాళాదుంప: 20, చిక్కుడు: 40, బీట్‌రూట్: 40, క్యారెట్: 60, ఆనప: 12, మునగ: 3, అరటి: 3. **- గజపతినగరం, న్యూస్‌టుడే**

రైతు సమస్యలకు పరిష్కారం

పిడిశీల(గజపతినగరం), న్యూస్‌టుడే: రైతులకు పంటలపై ఉండే సమస్యలను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసిన జియోచాట్ యాప్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని ఆ సంస్థ జిల్లా ప్రబంధకుడు జి.తిరుమలరావు అన్నారు. శనివారం పిడిశీల గ్రామంలో రైతులకు ఈ యాప్‌పై అవగాహన కల్పించారు. పంటల్లో ఉండే సమస్యలను యాప్ ద్వారా పంపిస్తే వాటిని పరిశీలించి శాస్త్రవేత్తలు సమాధానాలు రైతుల చరవాణికి తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్య

మరుపల్లి(గజపతినగరం), న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 8, 9 తరగతుల విద్యార్థినులకు ఆర్.ఎం.ఎస్.ఎ. ఆత్మరక్షణ విద్యపై శిక్షణ అందిస్తుందని పాఠశాల ప్రధానాచార్యులు వై.అప్పారావు అన్నారు. శనివారం పాఠశాలలో కౌమార దశలో ఉన్న విద్యార్థినులకు ఈ శిక్షణను బండి మార్షల్ ఆర్ట్సు సంస్థ ప్రతినిధి ఎస్.మహేష్ అందించారు. అనంతరం ఆత్మరక్షణ విద్యపై అవగాహనకు పుస్తకాలను పంపిణీ చేశారు.


పుస్తకాలు అందిస్తున్న అప్పారావు

'జన్మభూమి'ని విజయవంతం చేద్దాం


అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో, తహసీల్దారు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 2వ తేదీ నుంచి జరగనున్న జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తమతో పాటు తహసీల్దారు కల్పవల్లి ఒక బృందంతో గ్రామసభలను నిర్వహిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే వాటిని సానుకూలంగా పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. పంచాయతీ అధికారి రాంబాబు, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గజపతినగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అయిదో విడత జన్మభూమి-మా ఊరుని నిర్వహిస్తున్నందున ప్రతిరోజూ గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో బి.ఈశ్వరరావు అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర అంశాలకు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేశారు. ప్రత్యేక కార్యక్రమం రోజున మండల స్థాయి కార్యక్రమాల అమలుపై వారు పూర్తి బాధ్యత వహించాలన్నారు. వీఆర్వోలు ఉండి జన్మభూమి కార్యక్రమంపై దండోరా వేయించి ప్రచారం నిర్వహించాలని, గ్రామాల్లో భూమిమిత్రలను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ బి.శేషగిరిరావు అన్నారు. మండల స్థాయి అధికారులంతా పాల్గొన్నారు.

గంట్యాడ, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని, అధికారులంతా అందుకు సంసిద్ధులుగా ఉండాలని ఎంపీడీవో పీవీ రమణమూర్తి సూచించారు. శనివారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ బి.నీలకంఠంతో కలిసి ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. గత జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమయపాలన తప్పనిసరని స్పష్టం చేశారు. గ్రామసభలు నిర్వహించే తీరుపై చర్చించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించారు. వైద్యశిబిరాల నిర్వహణ, పశువైద్య శిబిరాల కోసం రైతులకు అవగాహన కల్పించడం, రెవెన్యూ సమస్యలపై తీసుకోవలసిన చర్యలు, కార్డులు, పింఛన్ల పంపిణీపై చర్చించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంట్యాడ, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 11 వరకు జరగనున్న జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో 12287 మంది వేతనదారులకు జాబ్‌కార్డులు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో పీవీ రమణమూర్తి తెలిపారు. శనివారం ఆయన గంట్యాడలో ఉపాధి హామీ ఏపీఓ ఎస్.ఆదిలక్ష్మితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మండలంలో 35 పంచాయతీలకు చెందిన 12287 మంది వేతనదారులను జాబ్‌కార్డులకు అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకం పనులు చేపట్టినప్పుడు క్షేత్రస్థాయిలో ఎండనుంచి రక్షణ పొందేందుకు 1102 జట్లకు గుడారాలు పంపిణీ చేయనున్నామని ఆయన తెలిపారు.

కురుపాం

పాఠశాలలో ముగ్గుల పోటీలు

కొమరాడ, న్యూస్‌టుడే: సివిని సన్‌రే పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వేసిన ముగ్గులను సివిని సర్పంచి పొట్నూరు కుమారి న్యాయనిర్ణేతగా వ్యవహరించి విజేతలకు బహుమతులు అందించారు.

సమస్యలు పరిష్కరించాలి

కొమరాడ, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సీపీఎం మండల కన్వీనరు కొల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో కొమరాడ ఆసుపత్రి వద్ద శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు చెల్లించాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్యాధికారికి వినతిపత్రం అందించారు.

2017 అవలోకనం

కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం

● ఏడాది ముగిసిందిలా..

● కొత్త సంవత్సరంపైనే కోటి ఆశలు

రోజులు గడుస్తున్నాయి.. కాలంతో పోటీపడి ప్రజలు ఉరుకులు పరుగుల జీవనం సాగిస్తున్నారు... అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నప్పటికీ..ప్రకృతి వైపరీత్యాలు రైతన్నను వెంటాడుతున్నాయి. కురుపాం నియోజకవర్గంలోని గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, గరుగుబిల్లి మండలాల్లో 2017 సంవత్సరం కొంచెం సంతోషం.. కొంచెం బాధగా ముగిసింది. మారుతున్న కాలానుగుణంగా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతుండడంతో నేరాల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రకృతి ప్రకోపంతో వలన రైతన్నకు నిరాశ తప్పలేదు. ఫలితాలు, క్రీడల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ప్రధానంగా ఈ ఏడాది కూనేరు ఘటన ప్రతిఒక్కరికీ కన్నీటిని తెప్పించింది. నియోజకవర్గంలో ఈ ఏడాది చోటుచేసుకున్న సంఘటనలు, అభివృద్ధి పనులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం



క్రీడా పోటీల్లో విద్యార్థులు

క్రీడలకు ప్రోత్సాహం..

నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచారు. ప్రధానంగా ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాల పంట పండించారు. ఏజెన్సీ ప్రాంతానికే గుర్తింపు తీసుకొచ్చారు. అన్ని విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని సత్తాచాటారు.

మాయని మచ్చలా..

ఈ ఏడాది ప్రారంభంలోనే కురుపాం నియోజకవర్గంలో పెను విషాదం చోటుచేసుకుంది. కొమరాడ మండలం కూనేరు వద్ద జనవరి 21 తెల్లవారుజామున జరిగిన హిరాఖండ్ రైలు ప్రమాదంలో 40 మంది మృత్యువాత పడ్డారు. మృతి చెందినవారిలో నియోజకవర్గానికి చెందిన ఐదుగురు ఉన్నారు. ఈ ఘటన నేటికీ ఓ మాయని మచ్చలా కనిపిస్తూనే ఉంది. ఏడాది పూర్తయినా నేటికీ ఆ చేదు జ్ఞాపకాలను మరిచిపోలేకపోతున్నారు.



కూనేరు వద్ద హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

ఆశ్రమ పాఠశాలల్లో ఆధునిక హంగులు



ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంటు

మునుపెన్నడు లేనివిధంగా ఈ ఏడాది గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాల మెరుగుకు ఐటీడీఏ పీవో లక్ష్మీశ ప్రత్యేక దృష్టిసారించారు. కార్పొరేట్‌కు దీటుగా ఆశ్రమ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంతో విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు బూట్లు, గుర్తింపు కార్డులు అందజేశారు. సాంకేతిక విద్యను అందించేందుకు డిజిటల్ తరగతులు, తాగునీటి సౌకర్యార్థం ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించి మంచాలు ఏర్పాటు, దోమతెరలను అందజేశారు. చలి నుంచి రక్షణకు చలి బనియన్లు సైతం అందజేయడం చెప్పుకోదగ్గ విషయం.



కొండలపైకి యంత్రాల సహాయంతో నిర్మిస్తున్న రహదారి

రహదారులకు మోక్షం

నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాల్లో ఏళ్ల తరబడి వేధిస్తున్న రహదారి సమస్యకు ఈ ఏడాది చివరిలో మోక్షం కలిగింది. కొండలపై గ్రామాలకు రహదారి నిర్మించేందుకు పీవో, కలెక్టరు ప్రత్యేక దృష్టిసారించి యంత్రాల వినియోగానికి అనుమతి తీసుకురావడంతో సుమారు రూ.20 కోట్లతో 205 రహదారులు మంజూరయ్యాయి. ఇప్పటికే వంద రహదారుల వరకు పనులు ప్రారంభించడంతో ఇకమీదుట ఇబ్బందులు తీరనున్నాయని గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛతవైపు అడుగులు

మునుపెన్నడూ లేనివిధంగా స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడాది అధికారులు పటిష్ఠచర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే మరుగుదొడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటికే 15 పంచాయతీల్లో వందశాతం మరుగుదొడ్లు నిర్మించగా మిగిలిన గ్రామాల్లో 41,739 మరుగుదొడ్లు నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.



గ్రామాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్లు

తగ్గిన నేరాలు



పోలీసులు ప్రజలతో మమేకమై సామాజిక కార్యక్రమాలపై దృష్టిసారిస్తుండడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టినప్పటికీ రహదారి ప్రమాదాల సంఖ్య మాత్రం పెరిగింది. నియోజవర్గంలోని ఏడు పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ ఏడాది మొత్తం 78 రహదారి ప్రమాదాలు జరుగ్గా 25 మంది మృతి చెందారు. 50 మంది వరకు గాయాలపాలయ్యారు. ఒక హత్య కేసు నమోదుకాగా ఆరుచోట్ల రూ.1.76 లక్షలు చోరీకి గురైంది. ఇందులో ఇప్పటికే రూ.1.13 లక్షలు రికవరి చేశారు. ప్రమాదాల నివారణకు ప్రధాన రహదారుల్లోని మలుపుల వద్ద పోలీసులు సూచిక బోర్డులు, వేగ నియంత్రణలు ఏర్పాటు చేసి, ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

ప్రకృతి కన్నెర్ర




ఈ ఏడాది తొలకరి చినుకులు ముందుగానే పలుకరించడంతో ఖరీఫ్ సాగుకు కర్షకుడు సిద్ధమయ్యాడు. ఈ ఏడాది నియోజకవర్గంలో వరి 21,250 హెక్టార్లు, పత్తి 2,395 హెక్టార్లు, 1722 హెక్టార్లలో రాగి పంటలను సాగుచేశారు. అయితే పంటలు ఆశాజనకంగా ఉండడంతో దిగుబడులు వస్తాయని రైతన్న సంతోషపడినా పంట చేతికొచ్చే సమయానికి వర్షాలు ముంచెత్తడంతో పంటలు తడిసిముద్దయ్యాయి. దీంతో ధాన్యం, పత్తి రంగుమారడంతో నష్టాలు తప్పలేదని రైతులు వాపోతున్నారు. కౌలు రైతులకు సైతం రుణాలు అందించకపోవడంతో పెట్టుబడులకు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

ఫలితాల్లో భేష్..



నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రభుత్వ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పరీక్షల్లో చక్కటి ప్రతిభ కనబరిచారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 90 శాతం పైగా ఉత్తీర్ణత సాధించి ఆయా పాఠశాలలు, కళాశాలలకు పేరుతెచ్చారు. పదో తరగతి ఫలితాల్లో గుమ్మలక్ష్మీపురం మండలం 95 శాతం, కొమరాడ 96, కురుపాం 97, జియ్యమ్మవలస 93, గరుగుబిల్లి 98 శాతం, ప్రభుత్వ, గురుకుల కళాశాలల్లో 90 శాతం ఫలితాలొచ్చాయి. విద్యాభివృద్ధికి పెద్దపీట పడిందనే చెప్పాలి.

సాగునీటి పథకాలపై చిన్నచూపు



నియోజకవర్గంలోని వేలఎకరాలకు సాగునీరందించే చిన్ననీటి పథకాలపైన చిన్నచూపు చూడడంతో రైతన్నకు సాగునీటి కష్టాలు తప్పటంలేదు. ప్రధానంగా రేగిడి గెడ్డ అనుసంధానం, వట్టిగెడ్డ, జంఝావతి ఆధునికీకరణ, గుమ్మిడి గెడ్డ, సీమలగూడ మినీ జలాశయం, నాగావళి కాలువల అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించకపోవడంతో వరుణుడిపైనే ఆధారపడి పంటలు సాగుచేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

మెరుగుపడిన వైద్యసేవలు



గతేడాదితో పోల్చితే ఈ ఏడాది వైద్యసేవలు మెరుగుపడ్డాయి. ఇందుకు ప్రధానంగా ఏజెన్సీ మండలాల్లో మలేరియా నివారణకు ఐటీడీఏ పీవో ప్రత్యేక చర్యలు చేపట్టారు. దోమల నివారణకు రెండుసార్లు పిచికారి చేపట్టడం, దోమతెరలను అందజేయడంతో మరణాల సంఖ్య కూడా గతేడాదితో పోల్చితే తగ్గుముఖం పట్టిందని చెప్పక తప్పదు. అలాగే ఆసుపత్రుల్లో కూడా వైద్యుల కొరతను కొంతవరకు తీర్చగలిగారు. ప్రధానంగా గిరిజనులకు మెరుగైన వైద్యం అందించే ఉద్దేశంతో కదిలే ఆసుపత్రిని అందుబాటులో తీసుకొచ్చి వారపుసంతలకు తీసుకెళ్లి వందలాది పరీక్షలను గంటల వ్యవధిలోనే చేయించి, అవసరమైన మందులను అందజేస్తున్నారు.

పేదలకు దుప్పట్లు వితరణ


కొమరాడ, న్యూస్‌టుడే: ఏకాదశి, ద్వాదశి సందర్భంగా విక్రాంపురంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం పురపాలక అధ్యక్షురాలు ద్వారపురెడ్డి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకాదశి పూజలు నిర్వహించిన మరుసటి రోజు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం 200 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న పార్వతీపురం పుర అధ్యక్షురాలు శ్రీదేవి

హద్దు మీరితే చర్యలు తప్పవు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా యువత సరదాలకు పోయి హద్దు మీరితే చర్యలు తీసుకుంటామని ఎల్విన్‌పేట సీఐ రాము తెలిపారు. శనివారం ఎల్విన్‌పేట పోలీసుస్టేషన్లో విలేకర్లతో మాట్లాడారు. ఆదివారం సాయంత్రం నుంచే పోలీసు సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. రాత్రి సమయాల్లో సైతం గస్తీ నిర్వహించనున్నామన్నారు. వేడుకలు ఆనందదాయకం కావాలే తప్ప, విషాదం కారాదన్న విషయాన్ని యువత గుర్తించాలన్నారు.



సీఐ రాము

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలకు పోలీసు అనుమతులు తప్పనిసరని చినమేరంగి ఎస్ఐ వి.పాపారావు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 31వ తేదీ నుంచి కొత్త సంవత్సరాల సంబరాలకు గ్రామాల్లో డీజేలు ఏర్పాటు చేసినా, మద్యం తాగి రహదారులపై తిరిగినా చర్యలు తప్పవన్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉదయం నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

తోటపల్లి దేవస్థానంలో నేటి పూజలు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రధాన ఆలయంలో ఉదయం 4.30 గంటలకు కవాట ఉద్ఘాటన, ఆరాధన, 6 గంటలకు శాత్తుమోరై, మంగళాశాసనం, బాలభోగం, 6.15 గంటలకు సర్వదర్శనం, నిత్యపూజలు, నిత్యకల్యాణం, మధ్యాహ్నం 12 గంటలకు మహారాజభోగం, 12.30 గంటలకు తలుపులు మూయుట, 3 గంటలకు తలుపులు తీయుట, సర్వదర్శనం, 6 గంటలకు ఆరాధన, 7.30 గంటలకు కవాట బంధనం నిర్వహిస్తారు.

రక్షణ గోడ నిర్మించాలి

నీలకంఠాపురం(కురుపాం), న్యూస్‌టుడే: నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రక్షణగోడ నిర్మించాలని సర్పంచి అడ్డాకుల మన్మథరావు కోరారు. ఐదేళ్ల కిందట నిర్మించిన ఆసుపత్రి భవనానికి ప్రహరి లేకపోవడంతో గ్రామంలోని పశువులు, మేకలు ప్రవేశించి పాడుచేస్తున్నాయి. అధికారులు దృష్టిసారించి రక్షణ గోడ నిర్మాణానికి అవసమైన నిధులు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

జన్మభూమి ప్రణాళిక ఖరారు

కురుపాం, న్యూస్‌టుడే: వచ్చే నెల 2 నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమానికి షెడ్యూల్ ఖరారు చేసినట్లు ఎంపీడీవో పైడితల్లి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో, తహసీల్దారు రెండు బృందాలుగా ఏర్పడి గ్రామసభలను నిర్వహిస్తామన్నారు. 2న తిత్తిరి, జరడ, 3న ఒబ్బంగి, ఊసకొండ, 4న నీలకంఠాపురం, వలసబల్లేరు, 5న పెదగొత్తిలి, మరిపల్లి, 6న జి.శివడ, గుజ్జువాయి, ఉదయపురం, మొండెంఖల్లు, 8న ఉరిడి, పి.లేవిడి, గుమ్మ, ఏగులవాడ, 9న రస్తాకుంటుబాయి, గుమ్మిడిగూడ, పొడి, కిచ్చాడ, 10న బియ్యాలవలస, గొటివాడ, 11న కురుపాంలో సభలను నిర్వహిస్తామన్నారు.

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 11 వరకు జరిగే ఐదో విడత జన్మభూమి వివరాలు ఇలా ఉన్నాయి. 2న చింతలబెలగాం, పరజపాడు, పెదమేరంగి, కన్నపుదొరవలస, 3న కుదమ, తురకనాయుడువలస, చినమేరంగి, తాళ్లడుమ్మ, 4న కుందరతిరువాడ, ఇటిక, గెడ్డతిరువాడ, అంకవరం, 5న గవరమ్మపేట, పిప్పలభద్ర, టీకేజమ్ము, 6న పీటిమండ, కొండచిలకాం, గడసింగుపురం, డంగభద్ర, 8న తుంబలి, జోగులుడుమ్మ, బీజేపురం, బొమ్మిక, 9న శిఖబడి, అర్నాడ, బాసంగి, బిత్రపాడు, 10న ఎం.అల్లువాడ, పెదబుడ్డిడి, 11న జియ్యమ్మవలస, అలమండలో జరగనున్నాయని ఎంపీడీవో ఎస్.డి.శ్యామ్‌సుందర్ తెలిపారు.

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ఆదివారం గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరి తెలిపారు. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కృష్ణారావు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: హెచ్ఐవీ వ్యాధిపై అవగాహన పెంపొందించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని భద్రగిరి ఏపీఆర్ బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఆర్ ఎస్‌వీజీ కృష్ణారావు అన్నారు. ఏపీ ఎస్ఏసీఈఎస్ ఆదేశాల మేరకు సీఎల్‌డబ్ల్యూ సమన్వయకర్త వెంకట గీతారాణి ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి సోకే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరీక్షలు నిర్వహించే కేంద్రాలపైన అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైడీవో సంస్థ సమన్వయకర్త పైడితల్లి పాల్గొన్నారు.

జారుతున్న మట్టి

బిత్రపాడు(జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: మండలంలో బిత్రపాడు సమీపంలో గుమ్మిడిగెడ్డపై వంతెన నిర్మాణ పనులు ఫిబ్రవరిలో పూర్తిచేసి ప్రస్తుతం ఉపయోగిస్తున్నారు. ఈ నిర్మాణాన్ని ర.భ శాఖ రూ.4 కోట్ల నిధులతో నిర్మించారు. వంతెనకు బీటీ రహదారి నిర్మించి, ఇరువైపులా బెర్మలు వేశారు. ఈ బెర్మల రక్షణకు వేసిన మట్టి సరిగ్గా వేయలేదు. దీంతో వంతెన ఎత్తులో ఉండటంతో ఇటీవల కురిసిన వానలకు మట్టి కిందకు జారిపోయింది. కొమరాడ, జియ్యమ్మవలస మండలాలకు రాకపోకలకు ఉపయుక్తమైన వంతెన నిర్మించి కొన్ని నెలలు గడుస్తున్నా బెర్మల పనుల్లో నాణ్యత లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు అంటున్నారు.



బిత్రపాడు వంతెన వద్ద జారిన మట్టి

సేవలతోనే గుర్తింపు



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

కొమరాడ, న్యూస్‌టుడే: విద్యార్థులకు దశ, దిశా నిర్దేశించే సామర్థ్యం ఉపాధ్యాయులకే ఉంటుందని డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు కళింగ మల్లీశ్వరరావు, తెదేపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దేవుకోటి వెంకటనాయుడు అన్నారు. శనివారం విక్రాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడగమ్మ వేణుగోపాలరావు పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి మన్ననలు పొంది పదవీ విరమణ చెందడం బాధకలిగించినా ఉద్యోగంలో ఇవి తప్పవన్నారు.

సేవలు మరువలేనివి

చినమేరంగి(జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: కళాశాలకు ల్యాబ్ అసిస్టెంటుగా గుంపస్వామి మంచి సేవలు అందించారని చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గురువులు అన్నారు. శనివారం కళాశాలలో గత 24 ఏళ్లుగా ఫిషరీస్ ల్యాబ్ సహాయకులుగా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన అల్లు గుంపస్వామికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపస్వామి కళాశాలకు చేసిన సేవలు మరువరానివని కొనియాడారు. అనంతరం గుంపస్వామి దంపతులను ఘనంగా కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా సత్కారం

భద్రగిరి(గుమ్మలక్ష్మీపురం), న్యూస్‌టుడే: ఉద్యోగంలో అందించిన సేవలతోనే గుర్తింపు వస్తుందని భద్రగిరి ఏపీఆర్ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌జేఎస్ కుమార్ అన్నారు. పాఠశాలలో ఎంపీడబ్ల్యూగా పనిచేస్తున్న పాలక తోపయ్య పదవీ విరమణ చేపట్టడంతో శనివారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉద్యోగంలో బదిలీ, పదవీ విరమణ అనేది సాధారణమని, తోపయ్య అందరితో కలసిమెలసి పనిచేసేవాడని గుర్తుచేశారు. అనంతరం తోపయ్య దంపతులకు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమూర్తి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



తోపయ్య దంపతులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

పేదరికం నుంచి బయటపడాలి

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: వెలుగు సంఘాల నుంచి అందుకున్న ఆర్థికసాయంతో మహిళలు పేదరికం నుంచి బయటపడాలని వెలుగు ఏపీఎం కె.భారతి అన్నారు. ఈనెల 27 నుంచి ప్రారంభమైన సాధికార మిత్రల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారన్నారు. రుణాలను సక్రమంగా వినియోగించుకొని పిల్లలకు మంచి చదువులు చదివించాలన్నారు. ముగింపు సందర్భంగా పలువురు మహిళలు సామాజిక చైతన్యం కలిగించే పాటలు ఆలపించి నృత్యాలు చేశారు. కార్యక్రమంలో సీసీలు వై.అప్పలనాయుడు, సీహెచ్.తిరుపతిరావు, పి.ప్రసాదు, టి.గణేష్ పాల్గొన్నారు.

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేసి సంక్షేమ పథకాలు అందేలా పనిచేయాలని సాధికార మిత్రలు స్వాతి, హేమ, పద్మావతి తెలిపారు. శనివారం వెలుగు కార్యాలయం స్త్రీశక్తి భవనంలో మహిళా సంఘాల సభ్యుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరువయ్యేలా మహిళా సంఘాలు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, సీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం భారతి

స్పందించారు..సరిచేశారు





గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడాది కిందట నిలిచినపోయిన అదనపు భవనం పనులు పూర్తిచేయాలని ఓ పాఠకుడు అక్టోబరు 7న పంపిన వాట్సప్ చిత్ర కథనానికి అధికారుల నుంచి స్పందన లభించింది. పక్కా భవనాలు పూర్తికాక విద్యార్థులు వరండాల్లో విద్యనభ్యసించాల్సి వస్తుంది. రాజీవ్‌విద్యామిషన్ రూ.2 లక్షల ప్రతిపాదిత నిధులతో పాఠశాల భవన శ్లాబు స్థాయి నుంచి గోడలకు సిమెంటు పనులు, తరగతి గదుల్లో గచ్చులు వేసి తుది మెరుగులకు సిద్ధమైంది. ఎట్టకేలకు విద్యార్థులకు వసతి సదుపాయం కలగనుండడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి హర్షం వ్యక్తమైంది.

- న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

క్రీడలతో మానసిక వికాసం



క్రీడామైదానంలో పిల్లలను ఆడిస్తూ ఎస్పీ పాలరాజు, పక్కనే ఏఎస్పీ అమిత్‌బర్దర్

పార్వతీపురం, న్యూస్‌టుడే : క్రీడలతోనే పిల్లల్లో మానసిక పరిణతి, నాయకత్వ లక్షణాలు వికసిస్తాయని జిల్లా ఎస్పీ జి.పాలరాజు అన్నారు. శనివారం పార్వతీపురంలో పోలీసు పార్కును ఆయన పునఃప్రారంభించారు. గతంలో పిల్లలు మైదానాల్లోను, ఆరుబయట పదిమందితో ఆడుకునేవారని ఆయన అన్నారు. ప్రస్తుత తరానికి ఆ అవకాశం లేకుండా పోయిందన్నారు. మైదానాల్లో అందరితో ఆటాడుతుంటే గెలుపు ఓటములను ఒకేలా స్వీకరించే నడవడి అలవడుతుందన్నారు. అలాగే అపజయం నుంచి గెలుపు పాఠాలు నేర్చుకోవడం క్రీడామైదానంలోనే సాధ్యపడుతుందన్నారు. ఇప్పుడు ఏపాఠశాలలోను క్రీడామైదానాలు లేవన్నారు. పిల్లలు కూడా కంప్యూటర్లలో ఆడడానికే ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని, తమకు తాముగా ఒంటరిగా ఆడుకోవడం వల్ల వారిలో మానసిక పరిణతి లోపిస్తుందన్నారు. అందుకే జిల్లాలో పోలీసుశాఖ ద్వారా 43 పాఠశాలల్లో 430 మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారిలో నైపుణ్యాభివృద్ధి, క్రీడాసక్తి, ఉన్నత విలువలు పెంపుదలకు కృషిచేస్తున్నామన్నారు. శుక్రవారం మొత్తం ఈ పాఠశాలలకు చెందిన పిల్లలు తన నివాసగృహంలోనే గడిపారని, ఇది వారిలో కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు బయట ఆడుకొనేందుకు ఉన్న ప్రతి అవకాశాన్ని వారికి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పోలీసు శాఖ ప్రయత్నిస్తుందన్నారు. తాను గతంలో వచ్చేసరికి పార్వతీపురంలో పోలీసు పార్కు పరిస్థితి అధ్వానంగా కనిపించిందని,. తక్కువ సమయంలోనే ఉద్యానవనంలా మలచిన సిబ్బందికి ఆయన అభినందించారు. కార్యక్రమంలో తైక్వాండోలో రాణిస్తున్న గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల విద్యార్థులు, డోకిశీల విద్యార్థులకు ఎస్పీ పాలరాజు నిఘంటువులు, కలాలు ఇచ్చి ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఏఎస్పీ అమిత్‌బర్దర్, సర్కిల్ ఇనస్పెక్టరు జి.రాంబాబు, పట్టణ, గ్రామీణ పోలీసులు పాల్గొన్నారు. నోబుల్ వాకర్సుక్లబ్బు సభ్యులు సహకరించారు.

నెల్లిమర్ల

విద్యార్థుల చేతిలో

కళాత్మకంగా శుభాకాంక్షల కార్డులు


గ్రీటింగ్ కార్డులు తయారు చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు..

బమ్మిడిపేట(భోగాపురం), న్యూస్‌టుడే: మండలంలోని భైరెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలకు ప్రణాళికతో సిద్ధం అవుతున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో వారు తయారు చేసిన గ్రీటింగ్ కార్డుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రతీ విద్యార్థి ఊహాలకు రూపమిస్తూ కళాత్మకంగా రెండు, మూడు గ్రీటింగు కార్డులను తయారు చేశారు. కలర్ పెయింటింగ్స్, స్కెచ్ పెన్నులు, వాటర్‌కలర్స్‌తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేలా వీటి తయారీకి ప్రధానోపాధ్యాయుడు బెహరాశ్రీనివాసరావు ప్రోత్సహించారు. వీటిని చూసిన వారు.. ఇవి నూతన సంవత్సర కానుకలుగా ఇచ్చేందుకు ఎంతో బాగున్నాయని అంటున్నారు. కళాత్మకంగా గ్రీటింగు కార్డులు రూపొందించిన విద్యార్థులను పాఠశాల సముదాయం ఛైర్మన్ గుడివాడ శ్రీదేవి అభినందించారు.

పాఠశాలలో ఘనంగా ముందస్తు వేడుకలు


కొవ్వాడఅగ్రహారం పాఠశాలలో వేడుకలను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

కొవ్వాడఅగ్రహారం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని కొవ్వాడఅగ్రహారంలో ఉన్న శ్రీనివాస స్మార్టుస్కూల్‌లో నూతన సంవత్సర ఆహ్వానపు వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. పాఠశాల డైరక్టరు రమణ కేక్‌ను కోసి విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అందరికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో నూతన సంవత్సరానికి సంబంధించి రంగవల్లులను విద్యార్థులు అందంగా తీర్చిదిద్దారు.

వరి కుప్పలు దగ్ధం

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ప్రాంతంలో శనివారం మూడు వరి కుప్పలు దగ్ధమయ్యాయి. సాయంత్రంపెద్దపాలెం వద్ద విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వల్ల నిప్పురవ్వలు వరి కుప్పలపై పడి ఒక్కసారి మంటలు చెలారేగాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో సుంకర సోంబాబుకు చెందిన మూడు వరి కుప్పలు, మద్దిల రాముకు చెందిన గడ్డివాము కాలిబూడిదయ్యాయి. రూ.లక్ష మేర ఆస్తినష్టం జరిగిందని చెబుతున్నారు. విజయనగరం నుంచి అగ్నిమాపక శకటంతో సిబ్బంది వచ్చి మంటలను ఆదుపు చేశారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం


చంద్రకళ దంపతులను సన్మానిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు సన్యాసిరావు తదితరులు

కొండవెలగాడ(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధనతో మంచి గుర్తింపు పొందాలని జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు అన్నారు. శనివారం కొండవెలగాడ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయురాలు ఆర్. చంద్రకళకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిద్దాలన్నారు. ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో తొమ్మిది ఏళ్లుగా చంద్రకళ బాధ్యతగా విధులు నిర్వహించడం అభినదనీయమన్నారు. అనంతరం చంద్రకళ, సుబ్రహ్మణ్యం దంపతులకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బట్టు పైడమ్మ, జన్మభూమి కమిటీ సభ్యుడు మొయిద సీతంనాయుడు, ప్రధానోపాధ్యాయులు విక్టోరియారాణి, పి త్రినాధ్, ఆనంద్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నెల్లిమర్ల- సాయిసుభద్ర: ఎంసీఎ... మిడిల్‌క్లాస్ అబ్బాయ్, శ్రీనివాస: 2 కంట్రీస్ **పూసపాటిరేగ-** సాయికృష్ణ: 2 కంట్రీస్ **భోగాపురం-** గోపాలకృష్ణ: 2కంట్రీస్

నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు

సంస్కృతీ, సంప్రదాయాలకు మేల్కొలుపు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలంలో జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ శనివారం సాయంత్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ హరికథ, బుర్రకథ, కోలాటం, ఏకపాత్రాభినయం తదిర కళారీతులతో విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ వేడుకల్లో కళాశాల వైస్‌ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, విభాగాధిపతులు తదితరులు కేకు కోసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ రామారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు, ఆశయాలతో విద్యార్థులు లక్ష్యాల సాధనకు పాటుపడాలని సూచించారు. ఆది నుంచి ఎన్.ఎస్.ఎస్ ద్వారా సమాజహితంగానే సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇటువంటి సంప్రదాయాలను కొనసాగిస్తున్న వలంటీర్లను ఆయన అభినందించారు. మహిళా సాధికారిత, పట్నం వద్దు... పల్లెలే ముద్దు, నవభారతంలో యువభారతం అనే అంశాలపై వలంటీర్లు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ టి.హరిబాబు,డాక్టర్ వై.నరేంద్రకుమార్, డాక్టర్ ఎం.రాజన్‌బాబు, డాక్టర్ శ్రీకిరణ్, ఎ,రామారావు, కె.వి.నర్సింహం, జి.ప్రకాష్ బాబు, వలంటీర్ల నాయకులు సూర్యనారాయణ, సూర్యప్రకాష్, జగదీష్, వంశీ, వల్లీ హర్షిణి తదితరులు పాల్గొన్నారు.


కేకు కోస్తున్న వైస్ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి


సాధికార మిత్రలకు కరదీపిక అందిస్తున్న ఎంపీపీ వనజాక్షి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. శనివారం మండల వెలుగు కార్యాలయంలో మహిళ సాధికార మిత్ర శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న డ్వాక్రా మహిళ సంఘాలకు సాధికార మిత్రల సహకారం అందేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించాలని సూచించారు. సంఘ సభ్యులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సాధికార మిత్రలకు కరదీపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్, మండల అధ్యక్షుడు గేదెల రాజారావు, పట్టణ కార్యదర్శి అవనాపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న కమిషనర్ జయరాం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను అందరికీ సాధికార మిత్రలు తెలియజేయాలని నగర పంచాయతీ కమిషనర్ టి. జయరాం అన్నారు. శనివారం నెల్లిమర్లలోని సెగిడివీధి రామాలయం వద్ద వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఉన్న అర్హత కల్గిన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ప్రభుత్వానికి డ్వాక్రా సంఘాలకు వారధిలా వ్యవహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ ఇన్‌ఛార్జి గేదెల రాము, సీవో కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులున్నా.. వేణుగోపాలునికి పస్తులే!


బర్నికాంలో నిరాదరణకు గురైన ఆలయం

బర్నికాం (పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని గోవిందపురంకు సమీపంలో చారిత్రక సాక్ష్యంగా నిలుస్తున్న వేణుగోపాల స్వామి ఆలయం నిరాదరణకు గురవుతోంది. రాజవంశీయులు ఈ ఆలయాన్ని 17వ శతాబ్ధంలో నిర్మించారు. అప్పట్లో భక్తులు కాశీ వెళ్లాలంటే ఇక్కడి నుంచి కాలి నడకన బయలుదేరే వారని, అలా వెళ్లినవారు తిరిగి క్షేమంగా వచ్చేవారని ప్రతీతి. వేణుగోపాలస్వామి, సుబద్ర, బలభద్రుడు కొలువున్న ఆలయం ఉన్న ప్రాంతాన్ని పూర్వం గోవిందరాజులపట్నంగా పిలిచేవారు. కాలక్రమేణా ఈ ప్రాంతం గోవిందపురంగా మారిపోయిందని చార్రితక గ్రంథాలు చెబుతున్నాయి. రామతీర్థానికి అనుభందంగా ఉన్న ఈ ఆలయం పరిధిలో చౌడువాడ, కృష్ణాపురం, కోనాయపాలెం, గోవిందపురం గ్రామాల్లో 2800 ఎకరాల వరకూ దేవుని మాన్యం ఉన్నప్పటికీ శిస్తు ఆదాయం రాక ఆలయంలో దీపదూపాల నిర్వహణ కరవయ్యాయి. ప్రతి ఏటా నిర్వహించే రథయాత్రకు స్వామివారు నోచుకోవడం లేదన్న భక్తులు ఆవేదన చెందుతున్నారు.

కూరగాయల ధరలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మార్కెట్‌లో శనివారం కూరగాయల ధరలిలా ఉన్నాయి. (కిలో రూ.ల్లో): వంగ 28, టమోట 27, పొడవు చిక్కుడు 25, పొట్టిచిక్కుడు 30, దొండ 27, బీర 32, ముల్లంగి 35, క్యాబేజి 15, కాకర 40, క్యారెట్ 65, ఉల్లి 38, బంగాళాదుంపలు 15, పచ్చిమిర్చి 70, బెండ 30, క్యాప్సికం 32.

తరుచూ విద్యుత్తు అంతరాయం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ పంచాయతీ శివారు గ్రామమైన గొల్లపేటకు తరుచు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం పగలంతా విద్యుత్తు సరఫరా నిలిచిపోగా, శనివారం కూడా తరుచుగా అంతరాయాలు కలిగింది. దీనివల్ల విద్యుత్తు పరికరాలు దెబ్బతింటున్నాయంటూ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు సరఫరాను మెరుగుపర్చేలా అధికారులు చొవర తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే డైరీ

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు ఆదివారం పూసపాటిరేగ మండలంలోని చల్లవానితోట గ్రామంలో స్వగృహం వద్ద ప్రజలకు అందుబాటులో ఉంటారు.

అన్నిటికంటే విద్యారంగానిదే విశిష్టత

ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు.

తూడెం(భోగాపురం), న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో కంటే విద్యారంగం ఎంతో విశిష్టమైనదని , భావిభారత పౌరుల్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. శనివారం మండలంలోని తూడెం ఉన్నత పాఠశాలలో పదవీవిరమణ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు చంద్రమౌళి వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్రమౌలి మాస్టారు ఉపాధ్యాయ వృత్తితో పాటు జిల్లా, రాష్ట్రస్థాయిలో కీలకమైన పదవులు చేపట్టి బాధ్యత గల ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఉద్యోగానికి పదవీవిరమణ తప్ప, బాధ్యతలకు ఎప్పుడూ విరమణ అంటూ ఉండదని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఎంపీపీ కర్రోతుబంగారాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడు చంద్రమౌళిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు

నెల్లిమర్ల

విద్యుత్తు బిల్లుల స్వీకరణ సమాచారం

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం, గుడివాడ, రావాడ, ముంజేరు ప్రాంతాల్లో ఉన్న మీసేవ కేంద్రాల్లో సోమవారం విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్తుశాఖ అధికారులు తెలిపారు.

రత్నకుమార్‌కు పీహెచ్‌డీ ప్రదానం

డెంకాడ, న్యూస్‌టుడే: మండలంలోని చింతలవలసలో ఉన్న ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆంగ్ల విభాగంలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న కె.వి.రత్నకుమార్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ లభించింది. 'ది ప్లేస్ ఆఫ్ జె.ఎం.సింగ్ ఎస్టడీ' అనే అంశంపై ఆచార్యులు డాక్టర్ ఎల్.మంజుల డేవిడ్‌సన్, డాక్టర్ వి.సి.సుధీర్‌ల సంయుక్త పర్యవేక్షణలో చేసిన అధ్యయానికి డాక్టరేటును ప్రదానం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.నాగేశ్వరరావు చేతుల మీదుగా డాక్టరేటు అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా రత్నకుమార్‌ను కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు, తోటి ఆచార్యులు అభినందించారు.

భావి ఇంజినీర్లు.. క్రీడా మెరికలు..

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న మిరాకిల్ విద్యార్థులు



క్రీడల్లో సత్తాచాటుతున్న ఇంజినీరింగు విద్యార్థినులు

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నదే వారి తపన. ఆటపాటల్లోను వారి నైపుణ్యం ఉన్నత స్థానానికి ఎదిగేలా చేసింది.. పట్టుదలతో సాధన చేస్తూ ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణిస్తున్నారు భావి ఇంజినీర్లు. భోగాపురం మండలంలో ముక్కాం సమీపాన ఉన్న మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణిస్తున్నారు.

–న్యూస్‌టుడే, భోగాపురం

ఖోఖోలో అదుర్స్..



ఇంజినీరింగు ఈఈఈ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతున్న శశికళ, ఈసీఈ విభాగంలో మూడో సంవత్సరం విద్యార్థిని జి.ప్రవల్లిక ఖోఖోలో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. అంతర్‌కళాశాలల పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. ఈ ఏడాది గుంటూరుజిల్లాలో జరిగిన జూఎన్‌టీయుకె సెంట్రల్‌జోనల్ మీట్‌లో మూడోస్థానంలో నిలిచి జట్టును ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు.

రాష్ట్రస్థాయిలో కబడ్డీ కూత..



రాష్ట్రస్థాయిలో కబడ్డీ కూతతో విద్యార్థినులు విజయం వైపు దూసుకెళుతున్నారు.. ఇటీవల గుంటూరు జిల్లాలో జాతీయస్థాయి అంతర్‌కళాశాలల మీట్‌లో సీఎస్ఈ విభాగానికి చెందిన సీహెచ్.మనీషా, పి.సుదేష్న ప్రతిభ చూపి రజత పతకాలు సాధించారు. ఈ ఏడాది అక్టోబరులో విజయవాడలో జరిగిన జేఎన్‌టీయూకే పోటీల్లో వీరు పాల్గొని సత్తాచాటారు. జట్టు ద్వితీయస్థానం పొందేలా మంచి ప్రదర్శన కనబరిచారు. వీరిద్దరూ ఖోఖో, కబడ్డి పోటీల్లో తనదైన ప్రతిభతో ముందుకెళ్తూ, చదువులోనూ రాణిస్తున్నారు.

బహిరంగ మలవిసర్జనతో అనర్థాలు



పాఠశాల ఆవరణలో ప్రత్యేక రథం ద్వారా ప్రచారం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మరుగుదొడ్ల ఆవశ్యకత, వాటి వినియోగం, నిర్వహణపై ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం పూసపాటిరేగ జడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రచార రథం ద్వారా మరుగుదొడ్ల ఉపయోగాలపై సీడీల రూపంలో ప్రచారం నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల అనర్థాల గురించితెలియజేశారు. ఈ విషయాలనుగ్రామాల్లో ప్రచారం చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

మూగజీవులకు సదుపాయాల కల్పనే లక్ష్యం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలోని కందివలస వారపు సంతకు వస్తున్న మూగజీవులకు అన్ని సదుపాయాలను కల్పించడమే లక్ష్యం కావాలని గోపరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ అన్నారు. శనివారం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు గిరిధర్ అధ్యక్షతన గోపరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ప్రతిశుక్రవారం నిర్వహించే సంతకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి అధికంగా వస్తున్న మూగజీవులకు ప్రత్యేక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని కమిటీ అభిప్రాయపడింది. వారపు సంతకు ఇంతవరకూ ఎటువంటి అనుమతులు లేవని, వాటిని ఆమోదించాలంటే సంతలో పశువులకు తాగునీరు నుంచి ర్యాంపులు, ప్రత్యేక దాణా సదుపాయాలతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొంది. జాతీయరహదారికి ఇరువైపులా సంత క్రయవిక్రయాలు జరుగుతుండడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని వారపు సంత నిర్వాహకులకు సూచించింది. జనవరి 20న సంత నిర్వహణను ప్రత్యేకంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలని కమిటీ తీర్మానించింది. ఈ సమావేశంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి రామారావు, పశుసంవర్ధక, పోలీసు శాఖల అధికార సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోపరిరక్షణ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు



డెంకాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబరు 31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని, వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్.కృష్ణవర్మ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కేసులు పెడతామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడిన వాహనచోదకుల సమాచారాన్ని ఆధార్ సంఖ్యతో జతపర్చుతామన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఉద్యోగం, వీసా, పాస్‌పోర్టు జారీ సమయంలో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో దాడులు నిర్వహిస్తున్నట్లు, ఈవిషయాన్ని ప్రజలు, వాహనచోదకులు గమనించలని ఆయన కోరారు.

'పథకాలు పక్కదారి పట్టించేలా చర్యలు తగవు'

భోగాపురం, న్యూస్‌టుడే: గృహనిర్మాణాలకు సంబంధించి నూతనంగా వచ్చిన నిబంధనలను అధికారులు, నాయకులు కలిసి పక్కదారి పట్టించేలా ఉన్నారని వైకాపా సీఈసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీనివాసరాజు అన్నారు. శనివారం ఇక్కడ ఆ పార్టీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 మే 1 తరువాత గృహాలు నిర్మించుకున్న వారి వివరాలు పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలకు అందించాల్సి ఉందన్నారు. ఇలా వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అధికారులు వాటి జాబితాను తయారు చేసుకుని గృహ నిర్మాణ గ్రాంట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇలా కాకుండా అధికార పార్టీ కార్యకర్తలు ఏది చెబితే అలా చేయడం, పార్టీలో ఉన్నవారికే మేలు చేయాలన్న ఆలోచన సమంజసం కాదన్నారు. కొన్ని సందర్భాల్లో గ్రామాల్లో ఏదైనా కార్యక్రమాలు నిర్వహిస్తే అధికార పార్టీకి చెందిన సర్పంచులను, ఎంపీటీసీ సభ్యులకు వివరాలు తెలియజేసి మిగిలిన ప్రజాప్రతినిధులను పట్టించుకోకపోవడం ఏమాత్రం బాగాలేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి రావాడబాబు, ఎంపీటీసీ సభ్యుడు బైరెడ్డిప్రభాకరరెడ్డి, మాజి సర్పంచి కొండపురమణ, మాజి ఎంపీటీసీ సభ్యుడు పిడుగురాంబాబు, దాట్ల శ్రీనివాసరాజు, మట్ట అయ్యప్ప కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యసేవ, ఆరోగ్యరక్షలపై అవగాహన

డెంకాడ, న్యూస్‌టుడే: మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్టీఆర్ వైద్యసేవ, ఆరోగ్యరక్ష సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవలపై విద్యార్థులకు జిల్లా ఉన్నతాధికారి డాక్టర్ సాయిరాంఅవగాహన కల్పించారు. ఇ.హెచ్.ఎస్‌లో భాగంగా పేదలకు, ఉద్యోగులకు, పింఛనుదారులకు తెల్లరేషన్‌కార్డు, ఎన్టీఆర్ ఆరోగ్యకార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈసేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సేవలకు సంబంధించి టోల్‌ఫ్రీ నంబరు 104ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడరు భానుప్రసాద్, వైద్యమిత్ర ఈశ్వరరావు ,కళాశాల యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని గాయిత్రి గ్యాస్ ఏజెన్సీలో ముందురోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్ ధర రూ.746, వాణిజ్యపరమైన సిలెండర్ ధర రూ.1316 మాత్రమే వినియోగదారులు చెల్లించాలని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

భోగాపురం, న్యూస్‌టుడే: విజయనగరంలోని హెచ్‌పీ, ఎన్‌సీఎస్ ఇండియన్ గ్యాస్ ఏజన్సీల ద్వారా భోగాపురం, రామచంద్రపేట ప్రాంతాలకు శనివారం సిలిండర్లు సరఫరా చేస్తారు.

డెంకాడ, న్యూస్‌టుడే: విజయనగరంలోని స్వామి గ్యాస్ ఏజేన్సీలో నమోదు చేసుకున్న ముంగినాపల్లి, గునుపూరుపేట, పెదతాడివాడ,పినతాడివాడ, డెంకాడ ,సింగవరం, నాతవలస గ్రామాల వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు ఏజెన్సీ ప్రతినిధి తెలిపారు.

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగలోని గాయత్రీ గ్యాస్ ఏజెన్సీకి ఆదివారం సెలవు కావడంతో ఆరోజున గ్యాస్ సిలెండర్ల సరఫరా ఉండదని ఏజెన్సీ ప్రతినిధి తెలిపారు.

జన్మభూమి-మా ఊరు విజయవంతం చేయాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలో వచ్చే నెల 2 నుంచి నిర్వహించే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని జన్మభూమి కమిటీ అధ్యక్షురాలు, ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన వినతులపై సరైన వివరణలతో అధికారులంతా హాజరుకావాలని కోరారు. ఆయా శాఖళ ప్రగతి నివేధహకలను గ్రామసభల్లో చదివి వినిపించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ కన్వీనర్, ఎంపీడీవో కె.రాజ్ కుమార్, ఉపతహసీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల జన్మభూమి కమిటీ సభ్యులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, బెల్లాన రాజినాయుడు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పక్కాగా కార్యక్రమాల నిర్వహణ

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్టాతకంగా నిర్వహించ తలపెట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు హాజరై రోజు వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతరత్రా ప్రభుత్వ కార్యక్రమాలపై పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. జన్మభూమి గ్రామసభల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నారాయణరావు, తహసీల్దారు గిరిధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డెంకాడ, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2నుంచి నిర్వహించబోయే 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ జయప్రదం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జన్మభూమి కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నిర్మలాదేవి అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి జెడ్పీటీసీ సభ్యుడు అప్పలనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని, అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోజుకో అంశంపై గ్రామసభలో చర్చించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు పి.రామకృష్ణ, ఏఎంసీ వైస్‌చైర్మన్ కాగితాల సత్యన్నారాయణరెడ్డి, అన్ని శాఖల అధికారులుసర్పంచులు, ఎమ్పీటీసీ సభ్యులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి గ్రామసభలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలో వచ్చే నెల 2 నుంచి జన్మభూమి.. మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎంఎల్ నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో సంక్షేమ పథకాలతో పాటు ప్రజల సమస్యలపై చర్చించనున్నట్లు చెప్పారు. తొలిరోజున కందివలస, కనిమెట్ట, కనిమెల్ల, అల్లాడపాలేల్లో, 3న పతివాడ, గుంపాం, వెంపడాం, పేరాపురాల్లో, 4న లంకలపల్లిపాలెం, గోవిందపురం, చింతపల్లి, చౌడువాడల్లో, 5న చోడమ్మఅగ్రహారం, కొవ్వాడఅగ్రహారాల్లో, 6న కొల్లాయవలస, పసుపాం, వెల్దూరు, తిప్పలవలసల్లో, 7న నడిపల్లి, చల్లవానితోటల్లో, 8న కోనాడ, ఎరుకొండల్లో, 9న కుమిలి, రెల్లివలసల్లో, 10న పూసపాటిపాలెం, కొప్పెర్లల్లో, 11న పూసపాటిరేగ పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

కొత్త జాబ్‌కార్డుల పంపిణీ

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని 11,182 మంది ఉపాధి పథక కూలీలకు ప్రభుత్వం కొత్త జాబ్‌కార్డులను మంజూరు చేసింది. వీటిని ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, ఎంపీడీవో కె.ఎస్తేరురాణి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వరమ్మ, ఉపాధి పథకం క్షేత్ర, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.



అడ్డాపుశీల సత్యనారాయణ కోవెలలో దర్శనానికి వేచిఉన్న భక్తులు

ద్వాదశి పూజలు

అడ్డాపుశీల,పెదబొండపల్లి(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అడ్డాపుశీల సత్యనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ద్వాదశి సందర్భంగా ముత్తైదువులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరు గిరిప్రదక్షిణ చేసి స్వామి సేవలో తరించారు. పెదబొండపలి, బంద లుప్లి రామాలయాల్లోనూ వైకుంఠ ద్వాదశి పూజలు, సమారాధనలు నిర్వహించారు. ఎమ్మార్‌నగరం క్రిష్ణ మందిరంలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

నగర సంకీర్తన

సీతానగరం, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రత దీక్షలో భాగంగా గోవింద మాలధారణ చేసిన భక్తులు శనివారం నగర సంకీర్తన చేశారు. రుత్వికుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ పురవీధుల్లో తిరిగారు. భక్తుల నుంచి కానుకలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గోవింద మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

లక్ష దీపారాధన

చిలకలపల్లి(బలిజిపేట), న్యూస్‌టుడే: ధనుర్మాస వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా బలిజిపేట సత్యసాయి సేవా సమితి మందిరంలోను, చిలకలపల్లి వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోను శుక్రవారం రాత్రి లక్ష దీపారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమితి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన ప్రమిదల్లో వేసిన నూనె దీపాలను భక్తులు వెలిగించారు. ఈ రెండుచోట్లా అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలపల్లి ఆలయ ధర్మకర్త కంచర్ల రాంబాబు, బలిజిపేటలో సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పార్వతీపురం

తెరపై ఈనాడు

సౌందర్య: హలో, పద్మశ్రీ: 2 కంట్రీస్, వేంకటేశ్వర కళామం దిర్: ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)

- న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

నేడు విద్యుత్తు బిల్లులు వసూలు చేసే గ్రామాలివే

బలిజిపేట: బలిజిపేట.
సీతానగరం: అప్పయ్యపేట సబ్‌స్టేషన్
పార్వతీపురం గ్రామీణం: ఎల్ఎన్‌పురం

- న్యూస్‌టుడే, బలిజిపేట

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో శనివారం సాయంత్రానికి కూరగాయల ధరలు(కిలో రూ.ల్లో) టమోటా-10, వంకాయలు-24, బెండకాయలు-38 దొండకాయలు-26, బీరకాయలు-25, చిక్కుడు కాయలు-30, అల్లం-36, పచ్చిమిర్చి-30, బంగాళదుంపలు-09, ఉల్లి-36, కాకర-25, వెల్లుల్లి-36, క్యారెట్-35, బీట్‌రూటు-34, అరటికాయ-5(ఒక్కటి), బుట్ట-22, ఆనపకాయ-12

- న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

గుట్కా పొట్లాల స్వాధీనం

జనార్ధనపురం(బలిజిపేట), న్యూస్‌టుడే: మండలంలోని జనార్ధనపురంలో 164 గుట్కా ప్యాకెట్లను బలిజిపేట పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై నల్ల రవిపై కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ వై.సింహాచలం తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

అంపావల్లి(బలిజిపేట), న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా అంపావల్లిని తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు రిట్టపల్లి చంద్రశేఖర్ అన్నారు. కలెక్టరు వివేక్‌యాదవ్, సర్వశిక్షా అభియాన్ పీవో ఆదేశాల మేరకు అంపావల్లి గ్రామాన్ని ఓడీఎఫ్‌పై తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన అంశాలపై శనివారం ఆ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించారు. రంగోలీ పోటీల్లో జి.యశోధ ప్రథమ, బి.యశోధ ద్వితీయ, వ్యాసరచన పోటీల్లో శెట్టి రవికుమార్ ప్రథమ, పి.శ్రావణి ద్వితీయ, ఎస్.కావేరి తృతీయ బహుమతులను పొందారు.

● నియోజకవర్గంలో పలుకరించిన అభివృద్ధి ఫలాలు ● కొత్త ఏడాదిపై మరిన్ని ఆశలు

కొంత చేదు.. ...కాస్త మేలు..

2017కి అందరూ వీడ్కోలు పలికి 2018 కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు సన్నద్ధమవుతున్నాం. అయితే ఒక్కో ఏడాది ఒక్కోలా గడిచిపోతుంది.. గతంలో లాగే 2017 కూడా కొంచెం చేదును, కొంచెం మంచిని పంచి వెళుతోంది. ఈ ఏడాది కాలంలో పార్వతీపురం నియోజకవర్గంలో అనేక ఘటనలు చోటుచేసుకున్నాయి.. అభివృద్ధి ఫలాలు అధికశాతం పలుకరించినా పక్కనే చేదు ఘటనలూ ఆందోళన కలిగించాయి... పలు రంగాల్లో ప్రగతి కనిపించింది.. ఏడాది కాలంలో జరిగిన అంశాలను ఓసారి అవలోకనం చేసుకుంటే...

- న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, సీతానగరం





అభివృద్ధి పరుగు..: పార్వతీపురం పురపాలికలో అభివృద్ధి గతంతో పోల్చుకుంటే మెరుగుపడిందనే చెప్పాలి. ప్రధాన రహదారిలో సెంటర్ లైటింగ్, సీసీ రహదారులు, పట్టణ సుందరీకరణ, పచ్చదనం, నిరుపేదలకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రగతి కనిపించింది. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలకు పరిష్కారం మార్గం దొరికింది. వరహాల గెడ్డ ముంపునకు ప్రధాన రహదారిలో శాశ్వత పరిష్కారం దక్కింది.

విద్యలో మరో అడుగు: నియోజకవర్గంలో చూస్తే గతంలో కంటే విద్యాభివృద్ధి చర్యలు తీసుకున్నారు. ఇక్కడి విద్యార్థులు పదో తరగతిలో 86 శాతం, ఇంటర్‌లో 64 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ బడుల్లో చేరేవారి సంఖ్య పెరిగింది. మధ్యాహ్నం భోజన తయారీకి గ్యాస్ పొయ్యిలు వచ్చినా కనెక్షన్ ఇంకా రాక కట్టెలతో వంటలు సాగుతున్నాయి. చాలా పాఠశాలలకు రక్షణ గోడలు లేవు. సక్సెస్ పాఠశాలలకు మాత్రం గదులు సమకూరడం లేదు. పురబడుల్లో అసౌకర్యాలు స్వాగతం పలుకుతున్నాయి. పాలిటెక్నిక్ కళాశాలకు కొత్త భవనాలు సమకూరాయి.



సౌకర్యాలున్నాయి వైద్యులే లేరు... : నియోజకవర్గంలో వైద్యసేవలు కొంతమేర మెరుగుపడ్డాయి. మూడు మండలాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేని పరిస్థితి. సీతానగరం పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులకు ఒక్కరే ఉన్నారు. అదీ రెగ్యులర్ కాదు. అలాగే బలిజిపేట మండలంలో వైద్యులు, సిబ్బంది కొరత ఉంది. ప్రాంతీయ ఆసుపత్రిలో పడకలు పెరిగాయి. ఆ స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేరు. పీజీ వైద్యులను ఆరుగురిని కోరితే ఒక్కరే వచ్చారు.



పేలిన తూటా...: నియోజకవర్గంలో క్రైమ్ రేటు తగ్గినప్పటికీ జులై 22న పార్వతీపురంలో పేలిన తూటా సంచలనం రేపింది. వ్యాపారి మురళీకృష్ణను దుండగులు కాల్చి చంపారు. పార్వతీపురం పట్టణంలో తుపాకీ సంస్కృతితో ప్రజలు భయపడ్డారు. నియోజకవర్గంలో చోటుచేసుకున్న రోడ్డుప్రమాదాల్లో పది మంది వరకు మృతిచెందారు. 140 మంది వరకు గాయపడ్డారు. రైలు ప్రమాదాల్లోనూ 12 మంది మృతిచెందారు. దొంగతనాలు మాత్రం ఆందోళన కలిగించాయి. ఇంట్లో ఉన్నప్పుడు చొరబడి మెడలోని గొలుసు తెంచేయడం, రోడ్డుపై వెళ్లేవారి మెడలో నగలు అపహరించడం, బస్టాండ్లలో పరిచయం చేసుకొని నగదు, నగలు కాజేయడం వంటి ఘటనలు పోలీసులకు సవాలుగా నిలిచాయి.



సీతానగరం మండలంలో రోడ్డుపక్కన మొక్కలు

పంట పండింది... : గతంతో పోల్చుకుంటే 2017లో నియోజకవర్గంలో సాగునీరు పరిస్థితి మెరుగుపడింది. సీతానగరం ఆనకట్ట అభివృద్ధికి రూ.1.26 కోట్ల వరకు నిధులు మంజూరు అయ్యాయి. చెరువుల అభివృద్ధి మెరుగుపడింది. నియోజకవర్గంలో సుమారు 1400 చెరువులు వరకు ఉండగా పెద్దచెరువు అభివృద్ధితో సాగునీటి కష్టాలు 70శాతం మేర గట్టెక్కాయి. ఫలితంగా ప్రధాన పంట అయిన వరి సాగులో ఈసారి దిగుబడులు పెరిగాయి.

తాగునీరు అంతంతే... : పార్వతీపురం పట్టణంతో పాటు మూడు మండలాల్లో తాగునీరు సరఫరా మెరుగైనా శుద్ధికి సంబంధించిన పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉంది. వర్షాలొస్తే పట్టణ వాసులకు బురదనీరే వస్తోంది. ఈ పరిస్థితి వల్ల మూడునెలల వరకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాల్లోని 48 పథకాల్లో 20 వరకు మరమ్మతులు కోరుతున్నాయి. పైపులైను వ్యవస్థ అభివృద్ధి పర్చాలి. వచ్చేఏడాదిలోనైనా తాగునీటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

పచ్చదనం పరవళ్లు: కాలుష్య నివారణకు ప్రభుత్వం కొన్నేళ్లుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతోంది. పెద్దగా ఫలితం కనిపించలేదు. 2017లో మాత్రం మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టడంతో 80 శాతం మేర దక్కాయి. అన్ని మండలాల్లోని 'వనం...మనం' కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన రహదారుల్లో పచ్చదనం దర్శనమిస్తోంది.

స్వచ్ఛ ఉద్యమం... : ఊరూరా స్వచ్ఛభారత్ వెలిగిపోతోంది. గ్రామగ్రామాన మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించి అక్కడ శతశాతం మరుగుదొడ్లు ఉండేలా చేశారు. అయితే నియోజకవర్గంలో వేలాది మరుగుదొడ్లు నిర్మించినా వినియోగంపై ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరముంది.

ఆటలు ఆరోగ్యదాయకంగా ఉండాలి: ఏఎస్పీ

గోచెక్క(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో నిర్వహించే పోటీలు ఆరోగ్యదాయకంగా సాగాలని పార్వతీపురం ఏఎస్పీ అమిత్ బర్దర్ కోరారు. శనివారం మండలంలోని గోచెక్కలో అంతర్ మండల వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల్లో యువత, విద్యార్థులు పోటీపడటం సహజమని, అయితే ఆ పోటీలు ఆటవరకే ఉండాలన్నారు. పోలీసులు ప్రజలతో మమేకం అయ్యేందుకే ఈ తరహా కార్యక్రమాలు ఏజెన్సీ ప్రాంతాల్లో చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశిబిరం నిర్వహించి, పేదలకు సీపీ రాంబాబు, సర్పంచి రాజులుతో రగ్గులు పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చినవారికి డోకిశీల, పెదబొండపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు తిరుమల ప్రసాదు, సాయిదీపక్ పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. కార్యక్రమాలు సజావుగా జరిగేలా గ్రామీణ ఎస్ఐ జ్ఞానప్రసాదు, సీఆర్పీ, పోలీసులు బందోబస్తు నిర్వహించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, క్రీడాకారులు, డీకేపట్నం సర్పంచి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యురాలు సీతమ్మ పాల్గొన్నారు.



గోచెక్కలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ బర్దర్

పార్వతీపురం

బాధిత కుటుంబానికి పరామర్శ

బక్కుపేట(సీతానగరం), న్యూస్‌టుడే: అసోంలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన సీఆర్‌పీఎఫ్ జవాను బక్కు గణపతి కుటుంబాన్ని ఎమ్మెల్యే చిరంజీవులు శనివారం పరామర్శించారు. బక్కుపేట గ్రామానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి రావాల్సిన పరిహారంపై అధికారులతో మాట్లాడి త్వరితగతిన వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తెదేపా నాయకులు వెంకటప్పలనాయుడు, వెంకటనాయుడు, శ్రీనివాసరావు, గ్రామసర్పంచి గొట్టాపు అప్పారావు, తేలు అప్పారావు, బక్కు సూర్యనారాయణ ఉన్నారు.



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

వేడుకలకు సన్నద్ధం..



కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు అన్నివర్గాల ప్రజలు సిద్ధమయ్యారు. ప్రజల ఆలోచనకు అనుగుణంగా వివిధ రకాల వ్యాపారులు మార్కెట్లో ఏర్పాట్లు చేస్తున్నారు. నోరూరించే కేకులు, మిఠాయిలు కోనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. దుకాణాల్లో గ్రీటింగ్ కార్డులు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ప్రేమను వ్యక్తం చేసే వాటిదే ప్రథమ స్థానంగా కనిపిస్తోంది. స్నేహం వ్యక్తం చేసే గ్రీటింగ్‌లతో పాటు చిన్నారులకు ఇష్టమైన సినీ హీరోల బొమ్మలు జోరుగా అమ్ముడవుతున్నాయి.

- న్యూస్‌టుడే, పార్వతీపురం

జన్మభూమికి అంతా సిద్ధం

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వచ్చేనెల రెండో తేదీ నుంచి 11 వరకు 'జన్మభూమి మా ఊరు' గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.ఎస్తేరురాణి తెలిపారు. వచ్చేనెల 2న తుమరాడ, బర్లి, మిర్తివలస, వెంగాపురం గ్రామాల్లోను, 3న చిలకలపల్లి, నారాయణపురం, బలిజిపేట, పలగర గ్రామాల్లోను, 4న అరసాడ, పణుకువలసలోను, 5న పదమాయవలస, సుభద్రలోను, 6న వంతరాం, నారన్నాయుడువలసలోను, 7న నూకలవాడ, గంగాలోను, 8న గళావల్లి, శివరాంపురంలోను, 9న పెదపెంకి, పెద్దింపేటలోను, 10న అజ్జాడ, అంపావల్లి, చాకరాపల్లి, వెంగళరాయపురంలో నిర్వహించనున్నామన్నారు. 11వ తేదీన బలిజిపేట ఉన్నత పాఠశాల మైదానంలో జన్మభూమి ముగింపు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు.

మొక్కుబడిగానే సమావేశం

● ఎవరికి వారే వెళ్లిపోయిన వైనం ● బలిజిపేట మండల సర్వసభ్య సమావేశ తీరు..



మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ పెంకి పార్వతి

బలిజిపేట, న్యూస్‌టుడే: మూడు నెలలకోసారి జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశానికి కొంతమంది ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావడం, వచ్చిన గంట వ్యవధిలోపే 90 శాతం మంది వెళ్లిపోవడంతో మొక్కుబడిగానే సమావేశం జరిగింది. ఎంపీపీ పెంకి పార్వతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కోరం సరిపోవడంతో ఎంపీడీవో ఎస్తేరురాణి సమావేశాన్ని ఆరంభించారు. 19 ప్రధాన శాఖలకుగాను మూడు శాఖల ప్రగతి, చర్చ పూర్తయిన వెంటనే సమావేశానికి హాజరైన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ఒకరికొకరు సమావేశ భవనం నుంచి కదిలిపోయారు. వీరితో పాటు ఆయా శాఖల అధికారులు కూడా సమావేశ భవనం నుంచి వెళ్లిపోవడంతో మందిరమంతా బోసిపోయింది. వెనుక వరుసలో ఉన్న కొంతమంది అధికారులు మాత్రమే సమావేశ భవనంలో ఉండిపోవడంతో సమావేశపు హాలు వెలవెలబోయింది. సమావేశంలో పాల్గొన్న వెంగళరాయపురం సర్పంచి గుంప సత్యనారాయణ, పెద్దింపేట సర్పంచి కురిటి పకీరునాయుడులు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలకు జమకావడంలేదని ఏవో పి.నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, ఎంపీడీవో ఎస్తేరు రాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి అభివృద్ధిని చూసి మాట్లాడాలి

● ప్రగతిని చూడలేకే విమర్శలు ● వైకాపా ఆరోపణలపై తెదేపా నాయకుల ధ్వజం

పార్వతీపురం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలోని తెదేపా ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేని కబోదుల్లా వైకాపా నాయకులు ఉన్నారని, మారుమూలన కూర్చుని మాట్లాడేవారు ప్రజల్లోకి వచ్చి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులు చూసి మాట్లాడడం అలవాటు చేసుకోవాలని తెదేపా నాయకులు హితవుపలికారు. శనివారం పురపాలక సంఘ అధ్యక్షురాలు ద్వారపురెడ్డి శ్రీదేవి, కౌన్సిలర్లు బార్నాల సీతారాం, మురళి, మంచిపల్లి సత్యనారాయణ, కందుకూరి ప్రభాకరరావు, చొక్కాపు వెంకటరమణ, తెదేపా నాయకులు కోలా వెంకటరావు, తాడ్డి శంకరరావు పురపాలిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో తాగునీరు సరఫరా జరుగుతున్న తీరును క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా వైకాపా నాయకులు మాట్లాడడం వారి కళ్లకు కార్యక్రమాలు కనిపించకపోవడమే కారణంగా అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. పట్టణంలో వర్షాకాలంలో మినహా, మిగిలిన అన్ని రోజుల్లో ప్రతిరోజు నీటిసరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. కొన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నపుడు ఎదురైన అవాంతరాలను ప్రజలు, ప్రజాజీవితంలో ఉన్నవారు సానుకూల దృక్పథంతో తీసుకోవాలన్నారు. రైల్వేవంతెన పనులు జరుగుతున్న నేపథ్యంలో పట్టణంలో ఒక ట్యాంకుకు సరఫరాచేసే పైపులైనుకు చిన్నపాటి ఇబ్బంది తలెత్తిందన్నారు. అందువల్ల ఆప్రాంతంలో కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయలేకపోయామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరం ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు. పట్టణంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి పని పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న పుర అధ్యక్షురాలు శ్రీదేవి, ఇతర కౌన్సిలర్లు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

గెడ్డలుప్పి కూడలి(సీతానగరం), న్యూస్‌టుడే: అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని బొబ్బిలి అగ్నిమాపక కేంద్రం అధికారి చంద్రమౌళి అన్నారు. శనివారం మండలంలోని గెడ్డలుప్పి కూడలిలోని కృషి విద్యానికేతన్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మంటలను అదుపు చేయడంపై ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాసరావు, అగ్నిమాపక సిబ్బంది, పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాలూరు

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

జయతి(మెంటాడ), న్యూస్‌టుడే: మండలంలోని జయతి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ భారత్‌పై ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన సుమారుగా 24 మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో పిల్ల అశ్విని, కె.పుష్పలు వేసిన వాటికి ప్రథమ, గేదెల సంధ్య, ఎస్. రమలు వేసిన రంగవల్లికి ద్వితీయ, పి.గౌతమి, ఎం.గౌరి, సీహెచ్ నందనలు సంయుక్తంగా వేసిన ముగ్గునకు తృతీయ బహుమతులు లభించాయి.

క్రైస్తవ మహాసభలో భంజ్‌దేవ్‌కు సత్కారం

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని మెంటాడ గ్రామంలోని బైబిల్‌రాక్ అసెంబ్లీ ఆవరణలో ఈ నెల 29 నుంచి వచ్చే నెల ఒకటి వరకూ జరుగుతున్న రక్షణ పండుగ సభల్లో తెదేపా సాలూరు నియోజక వర్గ ఇంఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్‌ను పండగ నిర్వాహకులైన తిమూర్తిరాజు, ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భంజ్‌దేవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో నడుచుకోవాలని సూచించారు.

చేపలవేటలో జీవనాన్ని మెరుగుపర్చుకోవాలి

- ఎమ్మెల్సీ సంధ్యారాణి



పెద్దగెడ్డ జలాశయంలో చేపలు విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి, భంజ్‌దేవ్

కోడికాళ్లవలస(పాచిపెంట), న్యూస్‌టుడే: జలాశయంలో చేపలవేటతో గిరిజన నిర్వాసిత యువకులు జీవనాన్ని మెరుగుపర్చుకోవాలని ఎమ్మెల్సీ జి.సంధ్యారాణి తెలిపారు. శనివారం పాచిపెంట పెద్దగెడ్డ జలాశయంలో మిషన్ ఫింగర్లింగ్ పథకంతో ఐటీడీఏ ద్వారా మంజూరైన రూ1.15 లక్షల విలువైన 92 వేల చేపపిల్లలను నియోవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్పీ.భంజ్‌దేవ్‌తో కలిసి చేపలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ వలసల నివారణ, గిరిజన మత్స్యకారులకు స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా రాయితీపై బోట్లు, వలలు తదితర సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. నియోజకవర్గానికి 2 వేలు సామాజిక భద్రత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వచ్చేనెల 2 నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో కొత్త పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు నియోజవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్పీ భంజ్‌దేవ్ మాట్లాడుతూ నిర్వాసిత మత్స్యకారులకు సమస్యలుంటే తెలియజేయాలని తెలిపారు. మధ్యవర్తులకు, దళారులకు చేపల విక్రయంతో నష్టపోవద్దని తెలిపారు. వలలు, బోట్లు అందచేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దగెడ్డ స్వదేశీ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎస్.కొండలరావు, పెద్దగెడ్డ ఆయకట్టు సంఘం అధ్యక్షుడు గాడి శ్రీరాములు, ఏఎంసీ అధ్యక్షుడు పి.ఈశ్వరరావు, తహసీల్దారు ఎంవీకెవెస్ రవి, ఎస్ఐ సన్యాసినాయుడు ఎఫ్‌డీవో డి.మురళి, తెదేపా మండల అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, నాయకులు ముఖి సూర్యనారాయణ, ఎం.బలరాము, మత్స్య కారులు పాల్గొన్నారు.

జలాశయంలోనికి చేపపిల్లలు

ఆంద్ర(మెంటాడ), న్యూస్‌టుడే: మండలంలోని ఆంద్ర జలాశయంలోనికి శాసనమండలి సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి, తెదేపా సాలూరు నియోజకవర్గ ఇంఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్‌లు చేప పిల్లల్ని శనివారం మధ్యాహ్నం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా జలాశయ ప్రాంతంలో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంద్ర జలాశయం పరిధిలోని నిర్వాసితులతో మత్స్యకార సొసైటీని ఏర్పాటు చేయాలని ఎన్నో పర్యాయాలు మత్స్యశాఖ అధికారులకు సూచించినా, కార్యరూపం దాల్చకపోవడంపై ఆమె మత్స్యశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మత్స్యకార సొసైటీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వాసిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

చదువుతో పాటు సేవాభావం ఉండాలి



నియామక పత్రాలు అందజేస్తున్న పాచిపెంట ఎస్.ఐ., సన్యాసిరావు

సాలూరు, పాచిపెంట, న్యూస్‌టుడే: ఎంత సంపాదించినా... ఎంత విద్య సముపార్జన చేసినా... ఇతరులకు సేవలందించనపుడు, సేవలు చేయకపోతే ఎంత సాధించినా ఫలితం శూన్యమేనని పాచిపెంట ఎస్సై సన్యాసీరావు అన్నారు. పాచిపెంట మండలం పణుకువలస చైతన్య పాలిటెక్నిక్ కళాశాల వద్ద సాలూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రోటరెక్ట్ సాలూరు చైతన్య క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎంపిక చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ., మాట్లాడారు. ప్రతి ఒక్కరు సేవానిరతిని అవలంబించు కోవాలన్నారు. రోటరాక్ట్ సభ్యులుగా ఎంపికైన వారు మంచి సేవలు చేసి ఖ్యాతి తీసుకురావాలన్నారు. రోటరాక్ట్ సాలూరు శ్రీచైతన్య క్లబ్ అధ్యక్షునిగా గంటా నవీన్, ఉపాధ్యక్షునిగా ఉపేంద్ర, కార్యదర్శిగా ఎస్.వంశీకృష్ణ, కోశాధికారిగా జయశంకర్ ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు కల్యాణ చక్రవర్తి, సభ్యులు రవ్వా శ్యామ్, గులిపల్లి తరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'



మాట్లాడుతున్న ఏరియా కార్యదర్శి రామచంద్రరావు

పాచిపెంట, న్యూస్‌టుడే: గిరిజన, కార్మిక సమస్యలు పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫమయ్యావని సీపీఐ ఏరియా కార్యదర్శి ఎస్.రామచంద్రరావు అన్నారు. శనివారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణలో పాంగి సుగుణ అధ్యక్షతన మండల సీపీఐ మహాసభ నిర్వహించారు. విభజన చట్టంలోని అంశాలు అమల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని తాకట్టుపెట్టిందని ఆరోపించారు. మండలంలోని కుడుమూరు, శివలింగాపురం, కొత్తవలస తదితర ప్రాంతాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీపీఐ కార్యదర్శి వొమ్మి రమణ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం 2015లో సీపీఐ పోరాడిందని, సాధనకు పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు డి. పైడిశెట్టి, ఊలం పెదరామయ్య, పలుగ్రామాల పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

మానవతప్పిదం వల్లే 90 శాతం ప్రమాదాలు



మాట్లాడుతున్న ఎంవీఐ గంగాధరరావు

సాలూరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు 90 శాతం మానవ తప్పిదాల వల్లే అవుతున్నాయని తేలిందని మోటారు వాహన తనిఖీ అధికారి గంగాధరరావు అన్నారు. స్థానిక వెలమపేట సీతారామ కల్యాణ మండపంలో శనివారం ఆటో నిర్వాహకులు, టాక్సీ, మినీ వ్యానులు డ్రైవర్లతో రహదారుల భద్రత సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన మాట్లాడారు. అతి వేగం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం వంటి కారణాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. వాస్తవానికి జాతీయ రహదారి, ఘాట్ రోడ్డులో ఆటోలు నడపడంపై నిషేధం ఉందన్నారు. మన ప్రాంతంలో జాతీయ రహదారికి ఆనుకుని గ్రామాలు ఉండటంతో ప్రభుత్వం ఇక్కడ ఆటోలు నడిపినా... ఏమనడం లేదన్నారు. ఘాట్‌రోడ్డులో ఆటోలు నడిపినపుడు వాటిని అదుపు చేయడం కష్టమని తెలిపారు. ఈదశలో ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాస్తవానికి ఆటోలకు ముగ్గురు ప్రయాణికులను మాత్రమే ఎక్కించాలన్నారు. కానీ ఎవరూ ఈ నిబంధనను అనుసరించరని, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రతి ఒక్కరు తమ డ్రైవింగ్ లైసెన్సు, బీమా, వాహనం సీబుక్, కాలుష్య ధ్రువపత్రాలను అసలు ఇంటి వద్ద ఉంచిన నకలు మాత్రం వాహనం వద్ద తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. సాలూరులో జాతీయ రహదారిపై డివైడర్లు ప్రమాదకరమన్నారు. తగిన వెడల్పు లేకపోవడంతో డివైడర్లు ఏర్పాటు వల్ల ప్రమాదమని, తొలగింపునకు జాతీయరహదారుల అధికారులకు లేఖ రాశానని తెలిపారు. పలు ప్రమాదాలకు సంబంధించి వీడియో చిత్రాలు చూపి అవగాహన పరిచారు. ప్రమాదాలు లేకుండా సుఖమయ ప్రయాణం ఎలాగో కార్మికుల నుంచి పలువురితో మాట్లాడించారు. అధిక సంఖ్యలో మోటారు కార్మికులు పాల్గొన్నారు.

జన్మభూమి విజయవంతానికి సహకరించండి: ఎంపీపీ



సమావేశ మందిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ సింహాచలం

మెంటాడ, న్యూస్‌టుడే: వచ్చే నెల రెండు నుంచి 11 వరకూ జరగనున్న అయిదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలాధ్యక్షులు సొంటేన సింహాచలం కోరారు. శనివారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో మండలంలోని అధికారులు, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలేవైనా ఉంటే జన్మభూమి గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదే సమావేశంలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి ఆర్.వి. నాగరాణి మాట్లాడుతూ మండలంలో తహసీల్దారు ఆధ్వర్యంలో ఒక బృందం, ఎంపీడీవో ఆధ్వర్యంలో మరో బృందంలు రెండుగా విడిపోయి జన్నభూమి గ్రామసభలు నిర్వహిస్తారని చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు, ప్రతినిధులు ఈ కార్యక్రమం విజయవంత మయ్యేందుకు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా జన్మభూమి గ్రామసభలు నిర్వహించే తీరుపై ఆయా అధికారులకు దిశనిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.వెంకటరావు, తహసీల్దారు ఆర్.ఎర్రినాయుడు, ఉప ఎంపీపీ చలుమూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు స్వీకరించే బిల్లు కలెక్టర్ ఆదివారం మండలంలోని బాగువలస గ్రామంలో విద్యుత్తు వినియోగదారులకు అందుబాటులో ఉంటారు.

ప్రభుత్వ సాయం అందజేతకు హామీ

కోడికాళ్లవలస(పాచిపెంట), న్యూస్‌టుడే: సాలూరు ఏఎంసీ ఛైర్మన్ పి.ఈశ్వరరావును మత్స్యకుల సంఘం ప్రతినిధులు, పెద్దగెడ్డ గిరిజన స్వదేశీ మత్స్య సహకార సంఘం ప్రతినిధులు, ఘనంగా సన్మానించారు. శనివారం మండలంలోని కోడికాళ్లవలస గ్రామ సమీపంలో చేపల విడుదల కర్యక్రమంలో భాగంగా సన్మానించారు. ఈసందర్భంగా సన్మాన గ్రహీత ఈశ్వరరావు మాట్లాడుతూ జలాశయంలో చేపలవేట సాగిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వపరంగా సాయం అందించేందుకు కృషిచేస్తానని తెలిపారు. పువ్వల సరిగోపి, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు సుంకిజన్ని కొండలరావు, ఎమ్మెల్సీ సంధ్యారాణి, నియోజవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్పీ భంజ్‌దేవ్, తెదేపా మండల అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, నాయకులు ఎం.బలరాము, ముఖిసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తీర్ణత సాధించడంలో ప్రతిభ కనబరచాలి

సాలూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చాలని పురపాలక సంఘ అధ్యక్షురాలు విజయకుమారి అన్నారు. స్థానిక గాడివీధి పురపాలకోన్నత పాఠశాలలో ఉచితంగా ఆంగ్ల పాఠ్యాంశ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పురపాలక సంఘ పాఠశాలల్లో కెరీర్ ఫౌండేషన్ కోర్సు, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని చక్కగా చదివి మెరుగైన మార్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. కమిషనర్ ఎం.ఎం.నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠ్యాంశాలు చదివిన సమయంలో కేవలం చదువుపైనే దృష్టిసారించాలని సూచించారు. పాఠ్యాంశాలు అర్థం చేసుకుని చదవడం వల్ల మరిచిపోకుండా ఉంటారని పరీక్షల్లో అధిక మార్కులు సాధించగలుగుతారని తెలిపారు. గాడివీధి పురపాలకోన్నత పాఠశాలలో ఆంగ్లపాఠ్యంశ ఉపాధ్యాయుడు మహంతి రాంబాబు విద్యార్థులు ఆంగ్లంలో మంచి మార్కులు సాధించేలా స్టడీ మెటీరియల్ రూపొందించి...సొంతఖర్చుతో పుస్తకాలుగా తయారు చేసి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శంకరరావు, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు గొర్లె మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశం స్టడీ మెటీరియల్ అందజేస్తున్న పురపాలక సంఘ అధ్యక్షురాలు విజయకుమారి, కమిషనర్లు

సాలూరు

క్వారీ ఆపాలంటూ ధర్నా

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు మండలంలోని కొత్తవలస వద్ద క్వారీని నిలిపివేయాలంటూ పలువురు గిరిజనులు గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. క్వారీ వల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని, వ్యవసాయ భూములు పాడయ్యాయని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు లక్ష్మణరావు, సీఐటీయు నాయకులు శ్రీనివాసరావు, ఎన్.వై.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ నిర్మిస్తున్నారు.. కాస్త ఆలోచించారా!

ప్రభుత్వం డబ్బులు మంజూరు చేసేందుకు చాలా సమయం పడుతుంది. మంజూరు చేసిన డబ్బుల ద్వారా నిర్మించినది ఏదైనా ప్రజలకు పదికాలాల పాటు ఉపయోగపడాలి. ఇక్కడ నిర్మిస్తున్న మరుగుదొడ్లు ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడతాయో వేచి చూడాల్సిందే. మక్కువ మండలం శంబర గ్రామంలోని గోముఖి నది ఒడ్డున సుమారు రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మరుగుదొడ్లు ఇవి. నది ఉధృతంగా ప్రవహిస్తే ట్యాంక్ లోపలికి వరద నీరు ప్రవహించే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. అదే ప్రాంతంలో గతంలో నిర్మించిన మరుగుదొడ్ల పరిస్థితి అంతే. ప్రతీ ఏటా మరమ్మతుల పేరుతో నిధులు వృథా చేయడం తప్పా ప్రజలకు మాత్ర ఉపయోగపడడం లేదు.

\- మక్కువ, న్యూస్‌టుడే



నది ఒడ్డున నిర్మిస్తున్న మరుగుదొడ్లు

నేటి తరంలోనూ..

మక్కువ, న్యూస్‌టుడే: నేటి కాలంలో కాలికి తొడిగే చెప్పులు నుంచి నిత్యావసర వస్తువుల వరకు అన్ని అద్దాల మేడలు, పెద్ద పెద్ద భవనాల్లో దొరుకుతాయి. రోడ్లపై వ్యాపారం చేస్తూ వస్తుమార్పిడి ద్వారా జరిగిన లావాదేవీలు పట్టణ ప్రాంతాల్లో నాటి జ్ఞాపకాలు గుర్తి చేసుకునేందుకు కూడా ఆనవాళ్లుగా కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకునేందుకు అక్కడక్కడా కనిపిస్తున్నాయి. మక్కువ ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగిన వారపు సంతల్లో మాత్రం ఈ ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఇప్పటికీ రైతు పండించిన పంటను మార్చుకుని వ్యాపారుల వద్ద కావలసిన వస్తువులు తీసుకోవడం, రోడ్లపై వస్తువులను వంతులుగా వేసి అమ్మడం కనిపిస్తున్నాయి.



మీదైతే ఇలాగే చేస్తారా..!

కోడికాళ్లవలస(పాచిపెంట), న్యూస్‌టుడే: పెద్దగెడ్డ జలాశయం వద్ద ఏర్పాటు చేసిన డ్రైమిషన్ వృథాగా పడి ఉంది. చేపలవేటతో వచ్చిన చేపలు శుద్ధిచేసి...వ్యర్థాలను వేరు చేసి గిట్టుబాటుధర వచ్చేంత వరకు నిల్వ చేసుకునేందుకు వీలుగా మూడేళ్ల కిందట రూ.3లక్షలతో మత్స్యశాఖ కొనుగోలు చేసింది. వేటసాగిస్తున్న మత్స్యకారులకు అందచేసిన సోలార్ యూనిట్ (డ్రైమిషన్) వృథాగా పడిఉంది. సోలారు ప్లేట్లు, విద్యుత్తు సమస్య అధిగమించేదిశగా జనరేటర్ అందించారు. మా కెందుకులే అంటూ మత్స్యకారులు, అందచేశాం కాదా అంటూ మత్స్యశాఖ అధికారులు ఎవరికివారే పట్టించుకోలేదు. ఫలితంగా రూ.లక్షలు విలువైన డ్రైమిషన్ పాడవుతోంది. ప్రజాధనం వృథాగా పోకండా భద్రపరచాలని స్థానికులు కోరారు.



కాలువలు శుభ్రం చేసిన విద్యార్థులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కూర్మరాజుపేట గ్రామంలో జి.సుందరరెడ్డి డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం గ్రామంలోని కాలువల్లో పూడికలను తీసి శుభ్రం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ గ్రామంలోని కాలువలను శుభ్రం చేసి పరిశుభ్రతను మెరుగుపర్చారు. విద్యార్థుల సేవా కార్యక్రమాల పట్ల గ్రామస్థులు కూడా సంతోషం వ్యక్తం చేశారు

పరిష్కారమైన వివాదం

శంబర(మక్కువ), న్యూస్‌టుడే: శ్రీ శంబర పోలమాంబ జాతర అందరూ బాధ్యతతో జరిపించాలని ఆర్డీవో దొర అన్నారు. శనివారం జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. జాతర సమయంలో ఘటాల ఊరేగింపు ఘటాల మోత, పూజారి మోత వంటి పనుల కోసంఈ కుటుంబంలో కలహాలు గత కొంత కాలంగా సాగుతున్నాయి. ఈ మధ్య కాలంలో కూడా సిరిమాను అధిరోహణ కోసం కొట్లాట, కుటుంబ సభ్యుల్లో కలహాలు అందరికీ తెలిసిందే. సమావేశం అనంతరం పూజారి కుటుంబీకులు ఆర్డీవో ముందు సమస్య చెప్పుకొన్నారు. కొన్నేళ్లుగా ఘటాల ఊరేగింపు నిర్వహించేవారమని, రాజకీయ కక్షలతో తొలగించారని కొంతమంది చెప్పుకొచ్చారు. ఈవిషయం పెద్దలు, ఆలయ కమిటీతో ఆర్డీవో చర్చించారు. పూర్వకాలపు ఆచారం ప్రకారం ఎవరైతే అమ్మవారి సేవలు చేస్తున్నారో వారికే ఆ పనులు అప్పగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు ఛైర్మన్ వసంతల భాస్కరరావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ఎస్.ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై ఏకగ్రీవ ఆమోదం

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట పీహెచ్‌సీకి ఈఏడాది విడుదలైన అభివృద్ధినిధులు వినియోగంపై సలహా కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. శనివారం స్థానిక పీహెచ్‌సీలో సలహా కమిటీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఆసుపత్రికి ఆన్‌టైడ్ నిధులు రూ.1.75వేలు, గత ఏడాది మిగులు రూ.28వేలు వెరసి రూ.2.03 లక్షలు సిద్ధంగా ఉన్నట్లు ఆసుపత్రి జూనియర్ సహాయకులు టి.భగవాన్ కమిటీకి నివేదించారు. సభ్యుల సూచన మేరకు ఆసుపత్రిలో విద్యుద్దీకరణ, కొత్త కంప్యూటర్ కొనుగోలు, ఇంటర్‌నెట్ సదుపాయం, అత్యవసర మందులు కొనుగోలు, ఆసుపత్రిలో కొద్దిపాటి మరమ్మతులు, పైపులు అమరిక, ప్రసూతి వార్డు నిర్వహణ తదితర పనులకు నిధులు కేటాయించారు. తాత్కాలిక బదిలీపై వెళ్లిన పి.కోనవలస ఏఎన్ఎంను తిరిగి వెనుకకు పంపించాలని ఐటీడీఏకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు. పీహెచ్‌సీ పరిధిలోని 53 గ్రామాలకు కొత్తగా నియమించిన సీహెచ్‌డబ్ల్యూలను వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి విధుల్లో చేరాలని కమిటీ తీర్మానించారు. ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి(డ్రాయింగ్ అధికారి) డాక్టర్ ఎస్.ఎస్.చంద్రదేవ్, పీహెచ్‌సీ వైద్యులు పీవీ.లక్ష్మి, కమిటీ సభ్యులు ఆర్.తిరుపతిరావు, ఎల్.అప్పలస్వామి ఈవో రమణ హాజరయ్యారు.



మాట్లాడుతున్న సలహాకమిటీ ఛైర్మన్ ప్రసాద్‌బాబు

అయిదులోగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

మెంటాడ, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంతో సంబంధం లేకుండా వచ్చే నెల అయిదులోగా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేయాలని మండలాభివృద్ధి అధికారి జి.వెంకటరావు సూచించారు. శనివారం పింఛన్లు పంపిణీ చేయనున్న పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు, సాక్షరభారత్ సమన్వయకర్తలతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

జన్మభూమిలో ప్రజల సమస్యలు తీర్చాలి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు విన్నవించే సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు అధికారులు సమాయత్తం కావాలని మండల ప్రత్యేకాధికారి ఎన్.లక్ష్మనాయుడు అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో ఆయన మండల స్థాయి అధికారులందరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి రెండో తేది నుంచి ప్రారంభం కానున్న జన్మభూమిలో ప్రజలు విన్నవించే సమస్యల పరిష్కారానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో వచ్చిన విన్నపాలు, సమస్యలపై అర్జీలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారన్న విషయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. కొత్తగా వచ్చే విన్నపాలు, దరఖాస్తులపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై విభాగాల వారీగా ఆయన ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏఏ రోజుల్లో ఏఏ కార్యక్రమాలు నిర్వహించాలి.. ఏఏ గ్రామాలలో ఏఏ రోజులు నిర్వహించాలనే విషయంపై కూలంకుషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామప్ప, ఈఓపీఆర్డీ సాల్మన్‌రాజు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి లక్ష్మనాయుడు

ఆస్తిపన్ను వసూలుకు కౌంటరు

సాలూరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం పూర్తయిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్ను బకాయిలు వడ్డీ లేకుండా చెల్లించేందుకు డిసెంబరు 31వరకు గడువుందని పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఎం.నాయుడు తెలిపారు. ఈమేరకు ఆదివారం సాలూరు పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేస్తున్నటు తెలిపారు. ఆస్తి పన్ను బకాయిదారులు నేరుగా పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి పన్ను చెల్లించవచ్చని తెలిపారు. బకాయిలు చెల్లించని వారికి జనవరి నుంచి వడ్డీతో వసూలు చేస్తారని తెలిపారు. వడ్డీ లేకుండా చెల్లించేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థుల శ్రమదానం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని బంగారమ్మపేట, పి.ఎన్‌బొడ్డవలసలలో జాతీయ సేవాపథకం సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల రోడ్లను శుభ్రంచేశారు. సులభ్ కాంప్లెక్స్ పరిసరాలు శ్రమదానంతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయ కర్తలు మోహనరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



బొడ్డవలసలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆదర్శపాఠశాల విద్యార్థినులు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయనగరంలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని బహుమతులు సాధించుకున్నారు. పాఠశాలకు చెందిన వక్తృత్వ పోటీలలో వి.ధనశ్రీ ప్రథమ బహుమతిని, వ్యాసరచన పోటీలలో టి.తులసి ప్రథమ బహుమతిని, కె.జ్యోత్స్న తృతీయ బహుమతిని దక్కించుకున్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగా, ధనశ్రీ రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానాన్ని దక్కించుకుంది. ఐదువేల రూపాయల నగదు బహుమతిని అందుకుంది. విద్యార్థినులను శనివారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.చిన్నారావుతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

యువతను ప్రోత్సహించేందుకే పోటీలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలలో యువతను మరింత ప్రోత్సహించేందుకే దివంగత ఒంటి సింహాచలం జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్టు మజ్జి పరమేశు అన్నారు. శనివారం మండలంలోని దత్తివలస గ్రామంలో వాలీబాల్ పోటీలను స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తమ స్నేహితులు సింహాచలం జ్ఞాపకార్థం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆది, సోమవారాల్లో కూడా ఈ పోటీలు కొనసాగిస్తామన్నారు. చివరి రోజు సోమవారం బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ నాయకులు బొమ్మిశివయ్య, ఒంటి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శనివారం పోటీల్లో సుమారు 30 టీమ్‌ల పాల్గొన్నాయి.



వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న జట్టుయువకులు

వేడుకగా కల్యాణ వెంకటేశ్వరుని తిరువీధి ఉత్సవం



తిరువీధి నిర్వహిస్తున్న మెంటాడలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని మెంటాడ గ్రామంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వరుని తిరువీధి ఉత్సవం శుక్రవారం రాత్రి వేడుకగా నిర్వహించారు. ముప్పిడి వీధిలోని దేవాలయం నుంచి బయలు దేరిన ఈ తిరువీధి ఉత్సవం సంతతోట, అరసాడ వీధి, తాడ్డివీధి, గద్దెచిన్నచెట్టు, ఎగువవీధిల మీదుగా సాగింది. ఆలయ అర్చకులు పీసపాటి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. తిరువీధి సందర్భంగా మెంటాడ బాలికలు ప్రదర్శించిన కోలాట నృత్యం పలువుర్ని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ఊంజల్‌సేవ

మెంటాడ, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని మెంటాడ శ్రీ కల్యాణ వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పీసపాటి కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఆయన కోరారు.

విజయనగరం

తెరపై ఈనాడు.

● ఎన్సీఎస్: ప్రోజెక్ట్ జెడ్, ● శ్రీకృష్ణ: జుమంజి వెల్కమ్ టు ద జంగిల్, ● లీలామహల్: మిడిల్ క్లాస్ అబ్బాయి, ● హిమగిరి: ఒక్క క్షణం, ● సప్తగిరి: 2 కౌంట్రీస్ ● న్యూపూర్ణ: హలో!, ● ఆదిత్య: జవాన్.

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్

2న యాదవుల సంఘ సమావేశం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 2న విజయనగరం కొత్తపేట రాధాకృష్ణ కల్యాణ మండపంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు కొయ్యాన సన్యాసిరావు, శీర చిన్నారావులు తెలిపారు.

చట్టపరమైన హక్కులు అమలు చేయాలి



స్టేషన్ మేనేజర్ ఓంకారమూర్తితో చర్చిస్తున్న సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శంకరరావు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: రైల్వే పారిశుధ్య కార్మికులకు చట్టపరమైన హక్కులు అమలు చేయాలని సీఐటీయూ విజయనగరం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్మికులు స్టేషన్ ముందు ధర్నా చేశారు. అనంతరం స్టేషన్ మేనేజర్ ఓంకారమూర్తికి వినతిపత్రం అందించారు. కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ అందించాలని, పని భారం పెంచే చర్యలు గుత్తేదారు మానుకోవాలని తెలిపారు. ఓ పర్యవేక్షకుడు కులం పేరుతో దూషిస్తున్నాడని, అతడ్ని పని నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బూర్లి రమణ, రైల్వే పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు బాబ్జీ, గౌరి, ఈశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలికలో 2 నుంచి 8వరకు కార్యక్రమాలు నిర్వహించడానికి షెడ్యూల్ ఖరారు చేశారు. దీనికి జిల్లా యంత్రాంగం నుంచి ఆమోదం తీసుకోవాల్సి ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. కొత్తగా మంజూరైన వారికి పథకాలను అందజేయడంతో పాటు అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలను చర్చిస్తామన్నారు. అమృత్ పథకం కింద మంజూరు చేస్తున్న కుళాయిలు ఈ కార్యక్రమం ముగిసే నాటికి కనీసం వేయికి పైగా వేయాలని తెలిపారు. వైస్ ఛైర్మన్ కనకల మురళీమోహన్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిపొందుతున్న వారి జాబితాలను బుక్‌లెట్ రూపంగా ముద్రిస్తే వార్డుల వారీగా ప్రభుత్వ పథకాలు పొందిన వారి వివరాలు తెలుస్తాయన్నారు. కమిషనరు వి.రవీంద్ర, కౌన్సిలర్లు, సహాయక కమిషనరు కె.కనకమహాలక్ష్మి, రెవెన్యూ, గృహ నిర్మాణం, పౌరసరఫరాలు, ఏపీటిడ్కో, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ తదితర విభాగాల నుంచి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పురపాలక సంఘ అధ్యక్షుడు ప్రసాదుల రామకృష్ణ

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్తు సమన్వయకర్త జె.శ్యామసుందరం తెలిపారు. శనివారం విజయనగరంలోని తితిదే హెచ్‌డీపీపీ కార్యాలయంలో జనవరి నెలలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. జనవరి 1 నుంచి 30 వరకు జామి, వేపాడ, ఎస్.కోట, సాలూరు, మక్కువ, పార్వతీపురం మండలాల్లో పండితులు కె.ఎన్.గంగాధరరావు పురాణ ప్రవచనాలు ఉంటాయన్నారు.

పైడితల్లి దర్శనం

● ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ.● 5.45 గంటలకు శాశ్వత నిత్య పూజలు.● ఉదయం 6 గంటలకు విశిష్ట కుంకుమార్చన పూజలు. ● 7 గంటల నుంచి అంతరాలయ దర్శనం, గోత్రనామార్చన సేవలు. ● ఉదయం 8 గంటల నుంచి శ్రీచక్రపూజలు. ● ఉదయం నుంచి రాత్రి వరకు(వనంగుడిలో) అద్దాల మండపం దర్శనం. ● ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు పంచ హారతులు. **- న్యూస్‌టుడే, కంటోన్మెంట్.**

రైతుబజారు ధరలు

శనివారం కూరగాయల వివరాలు (కిలో రూ.లలో): ● వంకాయలు: (రవివంగ): 30 ● వంకాయలు: (తెల్లవి): 26 ● టమోటా: (దేశవాళి): 12 ● బెండ: 35 ● కాకర: 26 ● బీర: 34, ● క్యాబేజీ: 20 ● పొడవుచిక్కుడు: 32 ● క్యారెట్: 43 ● దొండ: 26 ● బీట్‌రూట్: 32 ● ఉల్లి: 37 ● బంగాళదుంపలు: 8 ● అల్లం: 35 ● పచ్చిమిర్చి: 35 ● వెల్లుల్లి: 38 ● గోరుచిక్కుడు: 23 ● క్యాప్సికమ్: 39 ● పొటల్సు: 50..

- న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

గ్యాస్ సమాచారం

● సాయిగ్యాస్, ఎన్.వి.ఆర్ గ్యాస్, ఎన్.సి.ఎస్ గ్యాస్, సీతారాం గ్యాస్, శ్రీరామ మారుతీ గ్యాస్ ఏజెన్సీల్లో 30వ తేదీలో బుకింగ్ చేసిన వారికి సోమవారం సరఫరా చేస్తారు. ● బిల్లుపై ఉన్న ధరకు అధికంగా చెల్లించరాదని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు వినియోగదారులకు సూచిస్తున్నారు. ● ఇంటికి వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర రూ.746, కమర్షియల్ సిలిండర్ ధర రూ.1316లు.

- న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వ్యక్తిగత అజెండాతో కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పని చేయాలని పార్టీ ఉత్తరాంధ్ర శిక్షణా శిబిరం కన్వీనర్ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శనివారం విజయనగరం మండలం దుప్పాడలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. కష్టపడే తత్వం ఉన్న వారికే పదవులిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం కార్యకర్తలకు గొడుగులు, ప్రశంసా పత్రాలు అందించారు.



కార్యకర్తకు గొడుగు అందిస్తున్న అప్పలనాయుడు

కార్యకర్త నిజాయితీ: శిక్షణా శిబిరంలో వైద్య పరీక్షలు జరుగుతున్న సమయంలో పార్టీ కార్యకర్త కె.శివప్రసాద్‌రాజుకు చెందిన సుమారు రూ.లక్ష విలువైన బంగారు గొలుసు పోయింది. అది జి.లక్ష్మీనారాయణ అనే కార్యకర్తకు దొరకడంతో వేదికపైకి తీసుకెళ్లి ఎవరిదో అడిగి మరీ అప్పగించారు. ఈ సందర్భంగా అతడ్ని మిగతా వారు అభినందించారు.

జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: విజయనగరం మండలంలో జనవరి 2 నుంచి జరుగుతున్న జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలని తహసీల్దార్ తాడ్డి గోవింద చెప్పారు. శనివారం విజయనగరం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామసభలో వివరించాలని సూచించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిన అధికారులపై ఉందని తెలిపారు. గ్రామసభలపై పంచాయతీ కార్యదర్శులు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలన్నారు. జన్మభూమి గ్రామసభల వివరాలను శ్రీరామ్మూర్తి వివరించారు. ఉప ఎంపీపీ వేసలపు శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ గోవింద, పక్కన శ్రీరామ్మూర్తి

కొండకరకం నుంచి ప్రారంభం

జన్మభూమి గ్రామసభలు 2న కొండకరకం, మధ్యాహ్నం 2 గంటలకు నారాయణపురం, 3న రాకోడు, పినవేమలి, 4న ద్వారపూడి, గుంకలాం, 5న కోరుకొండ, కోరుకొండపాలెం, 6న మలిచర్ల, బియ్యాలపేట, 7న చెల్లూరు, 8న సారిక, గొల్లలపేట, 9న జొన్నవలస, దుప్పాడలో నిర్వహించనున్నారు.

పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: ప్రభుత్వం 10వ పీఆర్‌సీ బకాయిలను చెల్లించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వాలేటి తవిటనాయుడు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో సంఘ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పదో పీఆర్‌సీ బకాయిలు చెల్లించి, 11వ పీఆర్‌సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. 8, 9 తగరతులు విద్యార్థులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ప్రశ్న పత్రాలు ఇవ్వడం వలన వారికి నష్టమని తెలిపారు. సంక్రాంతి సెలవులు మార్పు చేయకుండా పాత తేదీలలోనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు అమరపు సూర్యనారాయణ , బంకపల్లి శివ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు రుణాలివ్వాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: నాయీ బ్రాహ్మణ సహకార సంఘాలకు ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్నూరు భాస్కరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అలజంగి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అందిస్తున్న రుణాలను అర్హులైన కులస్తులకు అందేలా సంఘం సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ప్రధానకార్యదర్శి గండ్రేటి సత్యనారాయణ, కార్యనిర్వహక అధ్యక్షుడు సోంబాబు, పట్నాల అప్పన్న సభ్యులు పాల్గొన్నారు.



సమావేశమైన నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు

విజయనగరం

రేపు రక్తదాన శిబిరం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 1న కేంద్ర ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సెట్విజ్ సీఈవో ఎం.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రక్తదాన శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, సెట్విజ్ ప్రబంధకులు నాగేశ్వరరావు, జాతీయ ఉత్తమ యువజన అవార్డు గ్రహీతలు రెడ్డి రమణ, డి.రాజశేఖర్, యువజన సంఘం సభ్యులు మన్మధరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు స్పందన

విజయనగరం మయూరి కూడలి: జీవితంలో త్వరగా స్థిరపడేలా ప్రభుత్వం నిరుద్యోగులకు బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వీజెడ్ఎం డీపీ ఎస్.సురేష్ తెలిపారు. డీఆర్డీఏ, వీజెడ్ఎం కేరీర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్ సంస్థలో ఉద్యోగాలకు శనివారం ఉద్యోగ మేళాను టీటీడీసీ మహిళా కార్యాలయంలో నిర్వహించారు. డిప్లమో మెకానికల్, ఇనిస్ట్రుమెంటేషన్ విభాగంలో 80 మంది అభ్యర్థులు హాజరవ్వగా వీరిలో 36 మంది ఎంపికైనట్లు సంస్థ హెచ్ఆర్ ప్రబంధకులు పి.వి.ఎస్.రాజు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బలరామ్, బాలకృష్ణ, డీఆర్డీఏ సిబ్బంది తిరుమలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త సంవత్సర సందడి





అమ్మకానికి సిద్ధం చేసిన దైనందినులు

ముగ్గులు వేయడానికి రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

విజయనగరం మయూరికూడలి న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి కానుకలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. గ్రీటింగ్‌కార్డులు, దైనందినిలు, ఫొటోలు ఇలా రకరకల వస్తువులు అందుబాటులో ఉంచారు. ఇళ్ల ముందు ముగ్గులు వేయడానికి యువతులు శనివారం రంగులు కొనుగోలు చేస్తూ కనిపించారు. బహుమతుల దుకాణాల్లో రద్దీ నెలకొంది.

- న్యూస్‌టుడే, విజయనగరం మయూరి కూడలి

గోడపత్రికల విడుదల

విజయనగరం కోట, న్యూస్‌టుడే: సీపీఐ జిల్లా 12వ మహాసభల గోడపత్రికలను శనివారం విజయనగరం అమర్‌భవనంలో నియోజకవర్గ కార్యదర్శి బుగత సూరిబాబు విడుదల చేశారు. జనవరి 27 నుంచి రెండు రోజులు పాటు జరిగే మహాసభల్లో ప్రజాసమస్యలపై రాష్ట్ర నాయకులు మాట్లాడుతారని చెప్పారు

'జన్మభూమికి ఇది సమయం కాదు'



మాట్లాడుతున్న బాబ్జీ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన 5వ జన్మభూమి కార్యక్రమం నిర్వహణకు ఇది సరైన సమయం కాదని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో ఉన్నారని, పండగలకు ఇతర ప్రాంతాలకు వెళ్తారని తెలిపారు. సమావేశాల పేరుతో అధికారులు గ్రామాల్లో పర్యటిస్తే పించన్లు కావల్సిన వృద్ధులు, రేషన్‌కార్డులు, ఇల్లు, ఇతర పనుల కోసం సభలకు వస్తారని తెలిపారు. జన్మభూమి పేరుతో ప్రచారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు ఖర్చు చేయడంతో పాటు అధికారుల విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. ప్రముఖ విద్యావేత్త, వినియోగదారుల ఫోరం న్యాయమూర్తి బీఎల్ నర్సింగరావు మృతికి లోక్‌సత్తా నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు రాజారావు, శిమ్మ శ్రీను , టి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో పూజలు

రామతీర్థం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ఉదయం 5.00 గంటలకు సుప్రభాతసేవ, 6.30 నుంచి 7.00 బాలభోగం, 7.00 నుంచి 11.30 సుందరకాండ హవనం, సర్వదర్శనాలు, నిత్యకల్యాణం, 11.30 నుంచి 12.15 మహానివేదన, రాజభోగం, మధ్యాహ్నం 12.15 నుంచి రాత్రి 7.00 గంటల వరకు సర్వదర్శనాలు, రాత్రి 7.00 గంటల నుంచి 8.00 గంటల వరకు బాలభోగం, 8.00 తర్వాత స్వామివారికి పవళింపుసేవ.

ఇలా అయితే ప్రమాదాలు జరగవా..?



ఈ చిత్రం చూడండి.. గడ్డిని ఏ వాహనంలో తీసుకెళ్తున్నారో కూడా తెలియని పరిస్థితి. విజయనగరం మండలం సారిక రహదారిలో ట్రాక్టరుపై నిండగా గడ్డిని వేసుకొని వెళ్తున్నారు. ఎదురుగా వచ్చే, వెనుక ఉన్న వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ట్రాక్టరు రహదారి మొత్తం ఆక్రమించడంతో దాన్ని దాటుకొని వెళ్లడానికి నానాపాట్లు పడ్డారు. **- న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం**